UNIVERSAL
LIBRARY
OU_204800
UNIVERSAL
LIBRARY

O... -23—4-4-69—5,000.

ANI... UNIVERSITY LIB...

# నరకాసురవిజయము

అను

# వ్యాయోగము

శ్రీబిల్వేశ్వరీయాద్యనేకగ్రంథనిబంధనబంధురు లగు

మహామహోపాధ్యాయ

శ్రీకొక్కొండ వేంకటరత్నముపంతులుగారిచే

గీర్వాణభాషనుండి ఆంధ్రీకృతము.

చెన్నపురి పచ్చయప్పకాలేజిఆంధ్రోపాధ్యాయులు

శ్రీ కొండుభొట్ల సుబ్రహ్మణ్యశాస్త్రులుగారిచే

రచితమైనటిప్పణముతోఁ గూడినది.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము

1950

All Rights Reserved

Rs. 1—0—0

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE VAVILLA PRESS
Madras.—1950

## నరకాసుర విజయ వ్యాయోగమున వచ్చుపాత్రములు తత్సంకేతములు (Abbreviations) ను.

| పాత్రములు. | సంకేతములు. | సంబంధములు. |
| --- | --- | --- |
| సూత్రధారుఁడు ... | సూ. | ... కథ నడుపువాఁడు |
| నటి ... | న. | ... కథాప్రారంభమున వచ్చుస్త్రీపాత్రము. |
| కృష్ణుఁడు ... | కృ. | ... కథానాయకుఁడు. |
| దారుకుఁడు ... | దా. | ... కృష్ణుని సారథి. |
| సత్యభామ ... | స. | ... కృష్ణునిభార్య. |
| నారదుఁడు ... | నా. | ... ఒక దేవముని. |
| జయంతుఁడు ... | జ. | ... ఇంద్రునికొడుకు. |
| ప్రతీహారి ... | ప్ర. | ... ఇంద్రునిద్వారపాలకుఁడు |
| ఇంద్రుఁడు. ... | ఇం. | ... దేవతలకు రాజు. |
| శచి ... | శ. | ... ఇంద్రునిభార్య. |
| నరకాసురుఁడు ... | న. | ... వరాహస్వామి వలన భూదేవికిఁ బుట్టిన కొడుకు. |
| జీమూతుఁడు ... | జీ. | ... నరకునిసారథి. |

# టిప్పణము

| సంకేతము. | విషయము. |
|---|---|
| వ్యు. | వ్యుత్పత్తి. |
| తా. | తాత్పర్యము. |
| నానా. | నానార్థము. |
| ప్ర. | ప్రకృతి. |
| వి. | వికృతి. |
| రూ. | రూపాంతరము. |
| విశే. | విశేషవిషయము. |
| అలం. | అలంకారము. |
| ఛం. | ఛందస్సు. |
| వ్యా. | వ్యాకరణము. |

శ్రీ ర స్తు

# నరకాసుర విజయ వ్యాయోగము

## నాం ది *

చ. వెలయఁగఁ జేయు మమ్మతఁడు - విశ్రుతుఁ డెవ్వఁడు స్వాశ్రితు న్నిజో
జ్జ్వలమహనీయశక్తిఁ దన - సాటిగఁ జేయుటఁ దెల్పు జోటిచే
బలవదరాతులం బ్రబల - భండనభగ్నులఁగా నొనర్చి తా
నరకవిభేది నంచు భువ - నంబుల నన్నిట సన్నుతుం డగున్.

క. ఆనరకభేదిఁ గానఁగఁ
బూనిన నానందతీ - ర్థమునిఁ గొల్తును నే
నానరకభేది గాదే
జానుగ నానందతీర్థ - సంసేవనమే.

## ప్ర స్తా వ న

### భాషాంతరీకరణము

చ. మృగమదదిగ్ధముగ్ధతర - శ్రీకుచబుద్ధిని నీలశైలశృం
గగతుఁడునై వెలింగెడును - గాచును మమ్మతఁ డేనిఁ బూని కొ
ల్వఁగఁ జనుదెంచినట్టిసుర - వర్యులు శంకరముఖ్యులున్ స్ఫుటం
బుగను దదీయభూషలను - బొల్తురు తెల్పఁగఁ దత్ప్రభావమున్. ౧

[నాంద్యంతమందు] సూత్రధారుఁడు: [సకౌతుకుఁ డగుచుఁ గనుకనిఁ గనుఁ
గొని] ఔరా! నాయెద నీప్రాభాతికభువనలక్ష్మి యలరించుచున్నది.

---

* ఈపైరెండుపద్యములు ఆంధ్రకవిస్వరచితములు.

ఉ. యామవతీసుధాకరుల - యంచితతల్పముభంగి నింగి లా
తామ్రదునీటికారసము - చందముగా నరుణాభ్రసంఘముల్
శ్రీమహనీయహారసుమ - రీతిని దారకవార మారఁ జా
ర్ణామలచందనంబువలె - నన్నువవెన్నెల చాలఁ గ్రాలెడున్. ౨

మఱియును,

శా. దాఁగం జీఁకటిరక్కసుండు హరినిన్ - దాఁ గాంచి భీతి న్దిశా
భాగాభోగగుహాస్థలిం దెసల నా - ర్వం దద్భటస్తోమము
ట్టేగంగా విహగాళి ఖాజిభువి భ్ర - ష్టేద్యత్పతాకాళి హా
రాఘుంబట్టులఁ దూల మేఘతతి తా - రానీకముం గ్రాలఁగన్. 3

ఆ. వె. వ్రాలుగొడుగువలెను - గ్రాలెడు రేఱేఁడు
లంబమానదీన - బింబుఁ డగుచుఁ
బొలయ నిగిడె ధీర - ముగ సదాగతి హరి
గెలుపుఁ దెలుపునటులఁ - దొలుతసంజ. ౪

[ప్రాచిం జూచి సాశ్చర్యం దగుచు.]

ఆ. వె. ఉదయశిఖరిశిఖర - పదతరుణారుణ
కిరణమంజరి దిన - కరునియొక్క
స్యందనాశ్వచారు - చామరభ్రాంతినిఁ
జేయుచున్న దించుఁ - జెలువు మిగుల. ౫

[వెండియుం విలోకించి] ఉదయించెఁగదా భగవంతుఁడు భక్తజనశ్రేయస్కరుండు భాస్కరుండు. ఇతం డిపు డొండొకకాముకపరిపాటిం బాటించుచున్నవాఁ డెట్లన్న.

శా. ఎందేఁ బుచ్చి నిశీథినిం దరణి రా - గేతుండునై వెండియుం
బొందించుం బ్రియరీతిఁ బద్మినికిఁ దాఁ - బొల్పొప్పఁ బాదాప్తిచేఁ

గ్రిం దౌజీవన మేపగించి తుహిన - క్షీరాశ్రుపాతంబుతో
డం దీనాననలక్ష్మి యై గళితరో - లంబాళివాగ్జాలగాన్. ౬

[ఆకసముఁ గని యాశ్చర్యమున.]

మ. మిగులంగాఁ బగ లెండలం బడలి శ్యా - మీభూత మైనట్టిదే
వగతీఙ్యద్వని తాతచేత రచియిం - పంబడ్డనిర్ధ్వాంతధూ
పగణంబుం గనినప్పుడే భకుసుమా - ప్తం బయ్యె నియ్యజ్ఞునన్
నెగడె న్సత్ఫలితంబుఁ బల్లవిత మై - స్నిగ్ధేముచే నంశులన్. ౭

కాన నే నభిమతఫలలాభార్థము భగవంతుఁ డగు భానుమంతుసమ్ముఖమ్మున నిలుచుచున్నాను.

క. ఎఱఁగుదును దమఃకర్దమ
భరదుర్దమవారిరాశి - పతితవిచేష్టా
సురలోకత్రయి దీర్ఘ
స్థిరరశ్ముల నుద్ధరించు - దివసకరునకున్. ౮

[అని సాదరంబుగ నభివాదనంబొనరించి, ఆకాశ మాలోకించి, సహర్షంబుగ.]

శా. కాలాభ్రద్విపపాకలంబు మఱి కే - కావేదదర్పంబు జం
బాలాంభఃకతకంబు సోమమణికిం - బల్స్నాన నారాయణున్
లీల న్మేల్కొలుప న్వలంతి నళినీ - క్షీవ్యన్మరాళాళి యై
కాలం బొం డొనరించుఁ గాశసురభి - క్రాంతంబు నెంతే రతిన్. ౯

మఱియును,

మ. వరపుండ్రేక్షుశరాసనంబులను భా - స్వత్పద్మనీలోత్పలో
త్కరబాణౌఘము శారదాప్తమధుమ - త్తస్వర్ణనేభంబులన్
శరపుష్పోత్థరజోధ్వజంబులను హాం - సవ్యూహముం గూర్చుచున్
స్మరరాజోత్తమజైత్రయాత్ర దెసలం - జాటున్ శరన్మంత్రియున్. ౧౦

ఇదియునుం గాక,

ఉ. శారదగుచ్ఛసంభృతసు - సౌరభలుబ్ధవిముగ్ధపుష్పలి
డ్వారవిహారచారుతర - వైభవమంథరగంధవాహముల్
సారెకు సంఘటించు వర - శాలివనాళివిలాసలాలస
స్ఫారభుజంగపుంగవవి - భావితశోభనలాభసంపదల్. ౧౧

కావున నేను సమస్తాశ్రితాభీష్టఫలప్రదాయకుండును నిఖిలవేదాళిముక్తావళీనాయకుండును రమాననరాజీవదివసనాయకుండును నగుభగవజ్జగన్నాయకునిశారదోత్సవము సమాలోకింప సముత్సుకులై సకలదిశాసమాగతులై సంక్షోభవించి యున్నసన్నుతసమున్నతసభాస్తారులు సమస్తశాస్త్ర పారీణులు రసికతాధురీణులు నగుగుణసమ్మదులసమ్ముఖమ్మున కరిగి సత్వరంబుగ నుత్తమం బగునొకానొకరూపకం బభినయించి విన్నపముఁ జేన్నుమిగుల సార్థకంబుగాఁ గావించుకొందు నని కడఁగి వెడలి కనుంగొని రంగదుత్తుంగతరంగమాలాజాలం బగునీలవణార్ణవకూలంబున శునాసీరనీలరత్నరాశివలె భాసిలుచున్న దిన్నీలశైల మిం కెటులఁ బొంక మైయున్న దన్న నియ్యవసరంబున.

క. ఇరుప్రక్కల వరచంపక
తరువనపఙ్క్తులును దుహిన - ధవళశిఖరముం
బరఁగఁగఁ గనకగరుత్సిత
శిరుఁ డయి కదలనిగరుడుని - చెలు విది తెలుపుఁగ్. ౧౨

[వలను దిలకించి హర్షించుచు] ఆహా! యస్మద్విధేయము భాగధేయ మిచటఁ గదా.

గీ. ఈజగన్నాయకుదయార్ద్ర - వీక్షణముల
జానుమీాఁటి సుశీతల - చ్ఛాయ మైన

పటమునకడ సుఖముగ నున్న - వారు సుజను
లఖిలవినుతులు గుణరతు - లమలమతులు. ౧౩

కావున జాగెంతయు శ్రేయోంతరాయంబు. [అని, నేపథ్యాభిముఖం బవలోకించి] ఆర్యా! ఇంద.

న—[ప్రవేశించి] అయ్యా! ఇదిగో వచ్చి యున్నాను. ఏమి సేయఁ దగినదో, అయ్య సెప్పవచ్చు.

సూత్రధారుఁడు—ఓసీ, వేఱే మున్నది, ఈయోలగమున నున్నవారి మనోరంజనమునకన్న?

నటి—అయ్యా! ఇయ్యోలగమునఁ గలవారలహృదయానురంజన మేచందమునం జేయం దగినది?

సూ—శా. గేయుం డాగోను బర్వతేశ్వరుఁ డనన్ - క్షిత్యాదితేయుం డొకం
డాయార్యేద్యుఁడు వారణాసికులమం - దావిర్భవించెం గనన్
శ్రీయుక్తుం డగుధర్మసూరి నితఁడే - చేసెం గదా నూతన
వ్యాయోగంబు రసోజ్జ్వలంబు నరక-ధ్వంసాహ్వయం బింపుగన్.

దాని నభినయించుటచే నీసభాసదులు సంతోషనీయులు.

న—మన కనతిమాత్రరమణీయం బగురూపకాభినయం బిమ్మహాత్ముల కెమ్మాడ్కి వేడ్కఁ గొలుపునదియుఁ గొనియాడఁ దగినదియుఁ గాఁ గలదు?

సూ—మహాత్ములే రమణీయగుణలేశముచేతనైనను బరప్రకృతిని మెచ్చుచున్నారు. అది యెట్లన్న;

క. ఐనన్ శశి దోషాకరుఁ
డౌను సుధాకరత శ్లాఘ్యుఁ - డవని బుధులచేఁ
గానేరఁ డటుల నాతఁడు
జానుగ జడజాతపంక - జాతతతులచేన్. ౧౪

న—అయ్యా! చందురునందు సుధాకరత్వముచందమున మనరూపకాభినయమున నేగానము కమనీయము?

సూ—ఇందును గలదు గదా, సుధారసనిష్యంది నిఖిలతమఃపటలపరిపంథి నరహరియొక్క నరకరాక్షసనాశనోదాహరణాకార గుణశిరోమణి, ఇక్కరణి నిక్కవిచేతనే స్వకావ్యం బగుబాలభాగవతంబున వాకొనంబడియె.

ఉ. మందునిచేతఁ బంకజస - మానునిచేత వినిందితంబులై
నం దగు దోషయుక్తములు - నాపలుకుల్ బుధవందితంబులై
యందుట నెందు విష్ణుపద - మబ్జలసత్కలలట్లు నెట్టన [౧౬.
నందురు గాదె యార్యులు గు - ణంబు లవం బయినన్ ఘనంబుగన్.

న—ప్రకృతి కుటిల తర్క కర్కశాలాప విలాస భాసురుఁడగుధర్మమనీషి భాషణము లెటుల నమృతరసమాధురీధురీణంబు లగుచుం బరఁగును?

సూ—ఉ. కాంచిన దైన దర్కమునఁ - గర్కశభావము గావ్యపద్ధతిన్
నించును మాధురి న్నవిమ - ణిప్రవచస్తతి యేమి వింత శ్రీ
ష్మాంచితకాలమందుని మ - హాఖరతం గనినట్టి దయ్యు వ [౧౭.
ర్షాంచితదిష్టమం దభిన - వామృత మీదె ఖగాంశుపాళియున్.

న—అయ్యా చెప్పినది యొప్పు. ఐన నది దేవభాషాత్మకము గదా? కేవలాంధ్రుల కెట్లుపకరించును?

సూ—ఆర్యా! ఇంతవఱకు జరిగినపద్యగద్యము లాంధ్రభాషాత్మకములే కద? అట్లే యిటుపిమ్మటను ఉండును.

మ. తెనిఁగించెం గవిరత్నవిశ్రుతుఁడు స - త్తిత్యాదితేయుండు వే
ద్కను గోల్కొండకులాబ్ధిచంద్రుఁడు దగం - గం ధర్మవిద్వత్కృతం
బును శ్రీవేంకటరత్ననామకుఁడు స - త్పూజ్యంబు వ్యాయోగ మా
వనజాక్షం బలరారు నిద్ది నరక - ధ్వంసాభిధం బెంతయున్.

క. పద్యమునకుఁ బద్యంబును
గద్యమునకు గద్యమును ద - గం జేయఁబడెన్
హృద్యంబుగ నీకృతియం
దాద్యకృతిం గాంచినట్టు - లర్థాలు పొగడన్.

గీ. ఆంధ్రమున రూపకాద్య - మి దగుట దీన
రచన యెట్టెట్టో యుండుఁ బా - త్రత నరసిన
రసికు లీకృతి హార్యను - గ్రాహముకలిమి
సత్యభామ యటం చెంచి - సంతసిలరె.

(ఈమూఁడుపద్యము లాంధ్రకవిరచితములే యనుట స్పష్టము గద.)

---

## ఇఁక, భాషాంతరీకరణము

ఆర్యా! ఆలస్య మేల సేసెదు?

గీ. ఘనతమస్సంఘసంఛన్న - మును మునుకొని
యీహరి ప్రసన్నమును జేయం - జెనక మెసఁగఁ
బూని హరియాశ నిపు డాటఁ - గానఁ దివిరి
మనల వేగిరపెట్టుచు - మలయుఁ గంటె. ౧౮.

[నేపథ్యమున]

ఉత్సాహము. వీడు సూడువలనిభీతి - వేల్పుఱేఁడ నీదుపెన్
వీడు వీడ కెసఁగు మసుర - వీరవారయుక్తుఁ డెం
డాడువాఁడ నమ్ము మస్మ - దస్త్రశస్త్రకీలలన్
మాడువాఁడు వీఁడు నరక - మానవాదుఁ డియ్యెడన్. ౧౯.

సూ—[సవిమర్శంబుగ] తగు నిది నరకదనుజదరమున నిజనగరినిఁ దొఱఁ
గిన నూఱంచులవాల్దారి నూటార్చుకట్టిచెచ్చెలివేసము వేసికొనునాతమ్ముఁ

దగుకాలకంధరునియాలాప మాలకింపఁబడియెడిని. అటు లగుట నితఁడు తడయక జగడపుఁగడఁకమెయి బయలు వెడలెను.

[సల నవలోకించి, హర్షంబున] వీఁడు గదా!

చ. మును మును యుద్ధలబ్ధ యగు - మోహనదేవత వీరలక్ష్మిభాం
గిని దనయంకభాగమునఁ - గ్రీడను దానును సత్యభామనుం
గొనకొని యుంచుకొంచు హరి - గొబ్బున దారుకచోదితాశ్వస
ద్ఘనరథుఁ డై దుష్కైదువులఁ - దాల్చి యిదే యరుదెంచె మించుచున్.

అందువలన మన మిరువురము ననంతరకార్యములను సంసిద్ధుల మగుదము.
[అని పనిపినిరి.] [౨౦

ఇది ప్రస్తావన.

---

[అప్పుడు చెప్పఁబడినచొప్పున]

శ్రీకృష్ణుఁడు—ఓయి దారుకుఁడా! ప్రాగ్జ్యోతిషమునకు రథ్యములఁ దోలుము.

దారుకుఁడు—ఆయుష్మంతుఁడా! అమ్మరుత్వంతునియాగమనమువలన నీనీ తలఁపు మనుపే నాచేత నిశ్చయింపఁబడియె.

కృష్ణుఁడు—ఆ త్తఱి నరకదుర్వృత్తము శతమఖముఖమువలన నించుక యాకర్ణించినాను. దాని వివరిగాను వినిపింపుము.

దా—నారదమునిముఖమునుండి నాచేత సవిశేషంబుగ నాలింపఁబడియె. విన్నవింతు విను మంతయుం.

మత్తకోకిల. పాకశాసనుప్రోలు సారెక - వార్యుఁ డై పొదువు న్గడున్
వైకొను న్నడిమి న్ఘనంబుగఁ - గల్పవృక్షవనంబులన్
వీఁక మెక్కును హవ్యకవ్యము - విత్తదత్తము నిత్తఱిన్
నాకవైరి సువర్ణశైలము - నాక్రమించి రమించెడున్. ౨౧

సత్యభామ—ఈమర్త్యాళి యుంన్మత్తుఁడా యేమి?

కృ—అనంతర మేమి ?

దా—ఇంతియ కాదు.

క. నరకేసరి నరకాసురుఁ
డురువడి మూల్లోకములను - నోర్చి యథేచ్ఛన్
జరియించువాఁడు స్మరహతి
హరియింపంబడని దేది - యతివ యతనిచేన్. ౧౨

స—మఱియు నిమ్మంకురక్కసుచేఁ బ్రతిక్షణము త్రివిష్టపంబున ననిష్టంబు
పొసంగ జేజేలడెందములందుఁ గ్రోధాగ్ని యెట్టుల మండ కున్నది ?

దా—ఆదితేయుల క్రోధకథ యేది? అది మునుపే మనకు విదితము.

క. త్రిదశులు త్రిదశత్వంబును
వదలిరి యవ్యయపదతను - స్వర్గపదమును దా
వదలెను నబ్బలియునిచేఁ
గదురుటఁ బలుదశ లవాచ్య - కష్టంబు లొగిన్. ౧౩

అదియునుం గాక,

మ. కనిబాహ్యాళి విహారవాంఛ వెడలం - గ్రవ్యాదుఁ డవ్వానినిన్
ఘనదుర్గం బగుస్వర్గము న్బలిమిచేఁ - గైకొంటకై వచ్చు నం
చనిమేషు ల్దమవాతులందు నిడుకొం - చల్లాడఁ బిల్లైల్లైడన్
బ్రణుతిం గాంచిరి వారు వార కిపుడున్ - బర్హిర్ముఖాభిఖ్యలై. ౧౪

కృ—సరిసరి. అందువల్లనే తనపరిజను లందఱియవమానమువలనఁ గలిగిన
నానచే నాకనాయకునకు మోముడాలు డీలుపడియె.

ధా—అతనికి మాత్రమే కాదు, నరకాసురాపహృతమణికుండల యగు
తన్మాత యదితికిని.

స—అయ్యుజ్జ్వన వజ్రహస్తుండు జననికి సన్నిహితుండై యుండఁడో కో?

దా—సన్నిహితుఁ డైన నాసుత్రాముచే నేమి? ఎందువలన ననఁగా;

తరళ. బలనిషూదనుచేత నాతత - ఖండనంబును గండఁ డౌ
కులగిరీంద్రవిదారుచేతను - గొంటురక్కసుఁ డుక్కమైఁ
గులిశహస్తునిచేత వేమఱు - గొట్టఁబడ్డను దిట్ట యై
వెలుఁగుఁ బల్మఱు సాన రాపిడిఁ - బెట్ట మానికమట్టులన్. ౨౫

స—[విహసించి] ఈరీతిని నరాతిపరాక్రమ మవక్రగతిఁ దుర్వారమౌ
గాఁగా నేఁగానుఁ దా లేఖేశుఁడు నేమంబున స్వర్గంబున నుండువాఁడు?

దా—అమనుజాశనుండు మని యుండ, సుధాకనేశునకు స్వర్గంబున సుఖస్థితి
యెక్కడిది? అది యట్టిద.

సీ. తద్భీతిచేత ని - స్త్రపుఁడయి శైలారి
శైలపాలితుఁ డగు - చోలి వ్రాలి
ప్రత్యాశఁ బరికించు - వడిఁ బరువడి భయ
భ్రాంతిచే నెంతేని - గాంతి గలిగి
సర్వాంగ సంలగ్న - శస్త్రవ్రణము లట్టు
క్రోధశోకాగ్నిరా - గాధికముగ
నదరి వెలింగెడు - నట్టిసహస్రాక్షి
దీపంబులను గుహా - తిమిర మడఁగ
సమధికత్రాసుఁ డగుచును - సారెసారె
కనిమిషత్వము దూషించు - చడలుచుండుఁ
గ్రిందుమీఁదులు చూచుచు - ముందువెనుక
లరయ నేరక నేరుము - లఱఁగఁ దిరుగ. ౨౬

స—ఆ! చెడె. నిఖిలలోకపాలకప్రముఖుఁ డగునాఖండలునకే యిటువంటి
దశ పొసఁగిన, జంటమోములసామి మొదలగు నన్యలోకపాలురకు గతి
యేమి?

దా——ఆశ్రయాశునిచేతనే యాతనిప్రతాపాశుశుక్షణితైక్ష్ణ్య మత్యర్థముగా స్ఫుటీకరింపఁబడియె. అది యట్టిది. ఎట్లన్న:

ఉ. వానిప్రతాపభూరిశిఖి - పాలుగ నింధన మైనవహ్ని య
వ్వానిదయాంబుధి న్మునిఁగి - బాష్పము వీడెడు ధూమశంకచేఁ
బూనుఁ బ్రదీప్తిఁ జిత్రముగ - బొందెడు దాహకతం గ్రమంబుగాఁ
దాను గృశానుతం గనెడుఁ-దద్దయుఁ బూదిగఁ గాయ మోయనన్. ౨౭

స——అనంతర మంతకవృత్తాంతము చెపుము.

దా——దాని వాకొన నేల? [అని మాన మూనుడు.]

కృ——సంకోచ మేటికి? దైవము ప్రతికూలము గాఁగా, లోకమున కేది సంభావనీయము గాదు?

దా——గీ. వానివాకింట దండంబుఁ - బూని యుంట
దండధరుఁ డనునాఖ్యను - దాల్చు జముఁడు
కుపితుఁ డగువానిచేతను - గొనియె నంత
మును గృతాంతుం డనెడు ప్రథం-గొనియె మఱియుం. ౨౮

స——[నవ్వి] యమునికిని యమాదేశంబు.

దా——ఇట్టిది.

కృ——మూలయేలికయో, ద్వైతేయజాతీయతచేతను మ్లేచ్ఛన్యాయముచేతను తద్వైక్యముఁ గాంచినటుల స్ఫురించుచున్నది.

దా——వాఁ డట్లు గాఁడు గాని, వితథీకృతపాశుండు నిరాశుండు ప్రచలితచేతుండు ప్రచేతుండు.

స——మహాంబుధిమందిరుం డగుపడమటిదొరకు వెఱ పెందునకు?

దా——ముద్దియా! తద్దశ వినుము.

మ. ఉదయ మంభోధి తదీయధాటిని మహా - శంఖాణరింఖాసము
చ్చయసంతాడితభూసముత్థితరజో - జాలాప్తిచే నేలగా

క్షయ మంద న్నిజసైన్యనీరనిధి త-ద్గాఢప్రతాపాగ్నిచే
భయవృత్తి న్నభిమానవార్ధి యఱ న-వ్వారాశిరా జివ్వడిన్. ౨౯

రుక్మవతీవృత్తము. వ నిదయాబ్ధిన్-వ్రాలెను గానన్
గానఁ దతం డి - క్కట్టును జాలన్
మానిన మన్నే - మన్నను జన్నే
దానవభీతిన్ - ధైర్యముఁ గన్నే. ౩౦

న—నిక్క మీరక్కసునివాత సంపాత మందెన్నో మందమారుతుఁడు,
అసకృత్సంచారధర్ముం డగుటఁ గొలువ నిలువ నేరక?

దా—తత్సేవచేతనే కదా, సమీరణునకు సంచరణశీలత నియతము.

న—అందువల్ల నల్లగంధవాహుఁడు సేమముగ నున్నాఁడా యేమి?

దా—ఇప్పు డప్పవనుఁడు కుశలి యనియే చెప్పఁబడుచున్నాఁడు.

న—ఎటువలె?

దా—[విహసించి] నారదుచే నీరిత మాయెఁ గదా.

గీ. తత్ప్రచండోరుభుజదండ - తాండవితము
మండలీకృతకోదండ - కాండకుండ
లీంద్రసందోహగిళితస - మీరణుండు
కుశలి తత్పత్రిజమరుత్తు - గొఱలఁ గరము. ౩౧

కృ—చాలుఁజాలు, నారదునిపలుకు నేరిమి. జగత్ప్రాణునికి హాని యెట్లు?
ఎక్కడ నైన నడఁగి యుండును.

దా—ఆయుష్మంతుఁడా! అది యట్లు.

న—నరే కాని, ధనాధినాథుఁడు ధనప్రదానముచేత నతనికి హృదయాను
రంజకుఁ డౌను.

దా—ఏమి కథ, అమనుష్యాశనునియెదుర మనుష్యధర్మునిది?

న—పదంపడి పరమేశ్వరుఁ డెటులఁ బ్రవర్తిలుచున్నాఁడు?

దా—ముక్కంటిచేతను నేవనికంటనుం బడక శ్రుతిమాత్రగోచరుం డగుచు నరకయాత్రానిరోధక సాధనసంపత్తిహైన్యవితథీకృత పరిపంథిసందోహమందు సమున్ముఖుండుగ నెడపక తిరిగెడును. ఇతఁడు స్వతస్సిద్ధముగా ననుగ్రహాకాంక్షుండు గదా.

కృ—పుష్పదంతు కుశలంబునఁ జెప్పుము.

దా—శాతద్రాటీబలఘూర్ణితధూమ్రగితుఁడై - తాఁ దశ్వరితాపాంగ్రసం
విద్ధుండై తపనీక్షతారిగణుని - గ్భిన్నాత్మబింబుండునై
యిద్ధాబ్ధిం బడి గేల నేంబుకొనుచున్ - హ్రీలేశ ఖేదేతుఁడై
మూర్ధీనుం డినుఁ డొందగాఁ గుంచు వడిం - బుచ్చు స్మహాకష్టుఁడై.

వెన్నెలఱేఁడును దన్నిగ్రహానుగ్రహంబులవలన నుపచయాపచయంబుల సాంచెనుఁ గూరెడును.

కృ—అక్ష్యస్ఫ్రశోద్భటభటుండు గదా యారక్షోధ్యక్షుండు.

దా—మహానుభావతేజోవిభ్రాజితుఁ డగునిమ్మానవభూజునియెడ నిది యే మద్భుతము? దేనిచేత నసంగానిచేతనములు.

స్వాగతవృత్తము. మిత్రకాంతములు - మిత్రమరీచిన్
చిత్రభంగిఁ గని - చెచ్చెరఁ గాల్చున్
క్షాత్ర మొప్పఁగను - క్ష్మాభృదనేక
క్షేత్రవారమును - జేరువ నున్నన్. 33

స—దారుకా! ఈరాకొనుం డేమహానుభావునితనూభవుండు?

దా—[సస్మితుం డగుచు] ఆయుష్మంతుం డగునిమ్మహానుభావునితనూభవుండు.

స—[సవిస్మయుండుగ] అప్యఫుత్రునకుఁ బుత్రుఁ డెత్తెఱంగున నగుడుఁ డయ్యె?

దా—[కృష్ణునిఁ జూచుచు సంకోచమున మిన్న కుండును.]

స—[నిర్బంధముగా] దాఁచుటచేఁ జాలుఁ బలుకు మంతయు.

దా—మున్నన్నిమున్నీరులు వెల్లువ వెల్లున మునిఁగి చన్నయిన్నేలయన్నను భూదారాకారుం డగుచు దంష్ట్రాకరంబున సముద్ధరించినయీయాయుష్మం తునిచే నిజాంగసంగమంగళలాభశోభిత యగునాభూకాంతయందు నొక నందనుండు గలిగింపఁబడియె. అతండు సంధ్యాసమయసముద్భూతుం డగుట నిట్టిబెట్టిదపురాక్షసశరీరము సంప్రాప్త మయ్యె.

స—[సేర్ష్య యగుచు] ఆర్యా! ఇటువంటిగొంటు నతివేలోన్మాదు మానవాదు నుత్పాదించి ముల్లోకములకుఁ బెల్లుమల్లడిఁగావించి మించ భావించితి వది గావున నీకోసము నీయదియ.

కృ—[తనలో] ఎట్టులం గడు గుట్టయిననాసంగతి బట్టబయ లయ్యె? అంతయుఁ గానీ. [ప్రకాశముగా] ప్రియురాలా! ఈయది నిక్కముగా నాయొక్కదోషమే. వాని నిపుడ మన్నిగొనుచున్నాను. [క్రోధముతో]

సీ. కల్పాంతకాలాత్య - నల్పదర్పమహాప్ర
భంజనోద్దీపిత - ప్రౌఢగాఢ
కీలజాలాభీల - గోలకాలోజ్జ్వల
జ్వాలనగ్రసనసుతే - జస్సమగ్ర
దేదీప్యమానంబు -దివ్యంబు బందీకృ
తాఖిలలేఖాంగ - నౌఘవితత
నిశ్శ్వాసమరుదిద్ధ -నిర్యత్సహస్రార
చక్రాగ్ని యిప్పుడ - వక్రగతిని
సమదనరకాసురోద్దండ - చండబాహు
దండకండూతిఁ జెండాడు - భండనమున
ఖండతుండంబులుగను ద - త్కుంఠకాండ
కాండ వేదండతండము - న్నిండి యుండ. ౩౮

ఉ. ఇంతియ గాదు వీనిభటు - లింతకు మున్ను స్వరాష్ట్రపంచకా
క్రాంతులు నొచు నచ్చరల - కై కడు నొచ్చిరి సారె వేరువా
రెంతయుఁ గాంతు రాలమున - నిప్పుడు మామకశస్త్రపంచకా
క్రాంతులు నొచుఁ దత్సుకృత - రక్షగృహాప్తి నవాప్తయత్నులై. ౩౫

దా—ఆయుష్మంతుఁడా! ఎక్కైక్కవడిఁ గొడుకుం జక్కాఁడి, భక్తజనపరిపాలన మొనర్ప నుత్సహించుచున్నాఁడవు?

కృ—క. తనయులకంటెను భక్తులు
మును నాకుఁ రక్షణీయ - ముఖ్యు లరయఁగాఁ
దనయులు తనూభవులు మఱి
తనువులు భక్తులె యగుదురు - తథ్యము సుమ్మీ. ౩౬

అటు లగుటవలన సత్వరముగఁ దురగములఁ బఱపుము.

దా—ఆయుష్మంతుఁ డానతిచ్చుచున్నాఁడు. [అని, స్యందన స్యదము న్నిరూపించి] ఆయుష్మంతుఁడా! అవధరింపుము.

ఉ. వాతోద్ధూతుఁడు నయ్యానియ్యానిలుఁడు - న్నాభించు మమ్ము న్నిజో
ద్వేలక్షిప్రము లంచు నంచో యచటో - ద్విక్షిప్తవాలంబులై
నేలం గిట్టలకొట్టఁ దాళ దనుచో - నింగి న్విలంఘించుచుం
జాలం బాఱెడు వారువంబు లివె ప్ర-స్పర్ధ న్వలె న్వానిలోన్. ౩౭

పంచపాని చంపకమాల.

తలఁచెద నిందు వీనిజవ - ధర్మము చేత జితంబు లౌటచేఁ
దెలియక వెంట నంట వెను - దీసియుం మే లనుకూలవృత్తి మై
వెలయుమరుత్తు చిత్తమని - ప్రేరణ సేసెడు చాయఁ గ్రిందుగా
నిలఁ బడఁ గొట్టు గిట్టలను - సెట్టన వేమఱు నీమహాశ్వముల్
విలసిలెడు న్మరుద్ధృదయ - వేగముఁ జాయను మించుచు న్వడిన్. ౩౮

కృ—[సాదరంబుగ శతాంగవేగంబు నిరూపించి,] ఓయి దారుకా! ఈవు

వర్ణించినది నిక్కము. నిరతిశయత చేత నా చేతను గనుఁగొనఁబడి
యెడిని.

గీ. బాణవేగంబునం బాఱు - వారువముల
ఖురహతులఁ దెల్పుఁ బుడమిని - జరణములను
గనకనూపురరవములు - గడు వడిఁ గన
[ననుచు నిటు లాడి మఱియును - నతనితోడ.] ౩౯

ఇటు లవుటవలన వేవేగఁ బ్రాగ్జ్యోతిషనగరి లోచనగోచరి గాఁగలదు.

దా—[మ్రోల నాలోకించి] సత్యము. ఆయుష్మంతుఁడా! నీరాక చారముఖం
బున నాకర్ణించి నరకాసురుండు సన్నద్ధసమిద్ధసైన్యుండును యుద్ధోన్ము
ఖుండు నగుచుం బురంబు వెలుపల సనీడంబున నున్నవాఁ డెట్లన్నఁ బురో
భాగంబున నిపుడు, ఆయుష్మంతుఁడా! భగవంతుఁ డగు నీచేత బలం బవ
లోకింపంబడుఁగాత.

మ. ఇదె రక్షోబల మంతరిక్షమున దు - ర్వ్యాప్యంబుగాఁ డిగ్గి భీ
నోదవం జేసెడు కాలమృత్యుభటసం - ఘోద్ఘంబుభంగిం దదం
గ దళత్కాంతులభాతి ధూళివితతుల్ - గ్రమ్మెం జలత్కేతువు
ల్పొదలెం దక్షరజిహ్వాల ట్లడిదము - ల్వొలెం దదుద్దంష్ట్రలన్. ౪౦

మఱియును.

శా. సిందూరారుణితంబు దానజలముం - జెన్నార వర్షించుచుం
గంధేభంబులు రక్తవృష్టిఁ దెలుపుల్ - క్ష్మాపుత్రు నౌత్పాతికం
బిం దీదంతులమీఁదిరాక్షసుల స - ద్విద్యోతభూషామణుల్
పొంపించుం దివి ఋక్షశంకఁ బగటం - బోల్పొంది బల్పొందికన్. ౪౧

కృ—సూతుఁడా! బాగుగాఁ జూడఁబడియె. నాకు వెదకఁబడఁదగిన
నాకారినాయకుండు ప్రత్యాసన్నుండు గదా.

దా—వీఁడు మాత్రమే కాదు; నీచేతిబలిమిబలుపుఁ దిలకింప నారద

జయంత పరిష్కృత పాకస్యందను పులోమజాసమేతుండు పురుహూతుండును.

స — [ససంభ్రమముగ యంతరిక్షంబు నిరీక్షించి] చెన్నారుచున్న చెందిరపు బొట్టు గలయట్టియును నిండుచందురుని యట్టియును నెమ్మొగమ్ములు గలనృత్య ద్విద్యాధరబింబాధరలతోఁ డంగూడ జేజేజేఁ డిచట రాజిలుచున్నాఁడు.

కృ — [సహర్షముగ] సారథీ! కానిమ్ము. నరకాసురునెదుర దరియ నరదమ్ము పోనిమ్ము.

దా — ఆయుష్మంతుఁడా! నరకాసురసమీపప్రాపక మగుపథ మిది కాదు. కావున వేఱుదారిని బోదము.

[అని వెలువడుదురు. అప్పుడు చెప్పఁబడిన చొప్పున వ్యోమయానమునందున్న యింద్రుఁడు]

ఇం — ఇయ్యెడఁ గదా, చయ్యన నరకరాక్షసాక్షీణబాహుదర్పము వెలార్పఁ గలండు పుండరీకాక్షుండు.

నారదుఁడు — ఏతత్సమయంబునం గదా మహోత్సవ పరంపర.

శా. ఈదోషాకరుఁ డుప్పతిల్ల నరకుం - డే కృష్ణపక్షాసహుం
డై దైవారఁ దనీయవర్గములకు - న్బబ్బంగ నెవ్వారికిన్
మోద మ్మాడెనో హారి కీయెడ హరి - స్ఫూర్తిం బ్రమోదం బగున్
శ్రీదాఁ గల్వల కట్ల తమ్ముల కిటం - జెల్వొందె వ్యత్యస్తమై. ౪౨

జయంతుఁడు — [అసురానీకిని నాలోకించి] ఆహా! సర్వోత్కృష్టంబు గదా, యీమహావాహిని. ఎట్లనఁగా, నిఖిలేభంబులు కులభూభృత్సన్నిభంబులు పద్మకసంభిన్నంబులు ప్రభిన్నంబులు. సర్వార్వంబులు సగర్వంబులు ఆజానేయంబులు వినేయంబులు. సకల స్యందనంబులు సన్నద్ధదైత్యనందనంబులు ప్రస్ఫుటలపనంబులు పవనజవనంబులు. తొంటి తెఱగంటిజోదు లండఱు సిద్ధబలాధికులు పారశ్వధికులు. యుద్ధవిహార

రసికులు పాశికులును, నీతిశాస్త్రదేశికులు నైస్త్రింశికులును, డాలుదాల్పులును జోడుదాల్పులును.

ప్రతిహారి—క. వ్యాలోలాసులు మొసళులు
పోలం ద్విరదములు ద్వీప - ము ల్దేర్లు ఘన
శ్రీ లెల్లులు నురుఁగులు గు
ఱ్ఱాలలలుగ నరకునం డు - అదుగా కడలిన్. ౪౩

ఇం—[సస్మితుండగుచు] అనిరూఢకవివిగా నీవు.

గీ. తెలియుం తజ్జీవ నేంధనో - ద్దీప్తహేతి
ధూమసంఘదురాసదుఁ - దోయజాత
నేత్రు భగవంతు బాడబా - గ్ని న్భవిష్ణు
విష్ణుభక్తాపదసహిష్ణు - జిష్ణుఁ గృష్ణు. ౪౪

శచి—[జయంతుఁ జూచి] జరిజృంభమాణం బగునీనానాస్యందనసందోహంబునఁ గానంబడండు కృష్ణుండు. అతనియరనంబు గూడఁ జూడంబడదయ్యె నియ్యెడ.

జ—[వ్రేలం బోల నిర్దేశించుచు,]

పంచపాది మత్తేభ విక్రీడితము.

తనువుం దాల్చినకంతుశక్తి యన స - త్యాకాంత యెంతేనియుం
దనరన్ క్షుభ్యదనేకరాక్షసులకు - న్నానైకభూతంబు నై
ఘనదివ్యాస్త్రచయంబు భీకరముగాఁ - గ్రాల న్గరం బుద్ధతిన్
వనజాక్షుం డితఁ డొప్పెడు న్వడకడన్ - వామాస్త్రసంపన్నుఁ డై
కన శృంగారరసంబు వీరరసము - న్గాఁగింటనుం గూర్చుచున్. ౪౫

మహాస్రగ్ధర.

నిజపక్షాక్షేపనిర్య - న్నిరుపమపవనో - న్మేషకల్మాషితాశే
షజలాబ్ధివ్రాతుఁ డీవ - త్స్వభుజబలసమా - సాదితాదిత్యయోధ

వ్రజపీయూషుండు మాద్య - త్ఫణిదళననఖ - భ్రాజమానుండు దుర్దే
చ్ఛభజనగ్రాసుండు పక్షీ-శ్వరుఁడు శ్రుతితను-స్ఫారుఁ డౌఁ దత్పతాకన్. ౪౫

శ—జయంతా! ఎవఁడు నరకాసురుండు ?

జ—[అంగుళిం గనఁబఱచుచు]

ఉత్సాహ. బొందళంబు బొమిడికంబుఁ - బొదిని వింటిఁ దాల్చి మే
ల్గుందనంపు దేర వీఁడె - గొఱలువాఁడు కంటివే
పొందుగాను నెయ్యుఁ డైన - మురునితోడఁ గూడఁ దా
మందలించుచున్నవాఁడు - మాటిమాటి కియ్యెడన్. ౪౬

గీ. అగుచుఁ బలువురు దొరలు ధృ - తాంజలిపుటు
లాజివీరోద్భటులు గొల్వ - నతఁడె భూమి
సుతుఁడు నాసీరమును బంచు - చతులితముగ
నంతకాశాముఖంబున - నలరెఁ గనుము. ౪౭

శ—జయంతుఁడా! మురాసురుఁ డెటువంటివాఁడు?

జ—ఏవాఁ డానరకునెదుర నైదుదలలతోడ గఱులతోడిగిరి తెఱఁగునఁ
దిరుగుచున్నాఁడో వాఁడు గదా.

ఇం—ఇదేమి గోల చాల వ్రేఁగుగా నున్నది ?

నా—సీ. హరిధనుష్టంకృతు - లరికర్ణపుటమహా
తంకావహములుగా - నింక నింక
భువనత్రయాంభోధి - రవశంకఁ గలిగింప
దుందుభిధ్వనులు న - మందముగను
గరిఘటాకోటిఘీం - కరణంబులును హా
హేషారవములు వి - శేషముగను
ధ్వంగచ్ఛతాంగర - థాంగనేమిధ్వాన
ములు భటోద్భటహుంకృ - తులు ఘనముగ

వెలయ మాఱుసెలంగఁ గాఁ - గులమహీధ
రములు దిగ్గజములు బధి - రములు గాఁగఁ
బగుల బ్రహ్మాండభాండంబు - నెగడుచున్న
దోహరీ యుద్భుతంబు కో - లాహలంబు. ౪౯

ఇం—ఆహవ మావహిల్లెనా?

శ—స్వామీ! నాసీరయుద్ధ మారబ్ధ బయ్యె. సరే. ఇతఁడు గదా గదాధరుఁడు సవిధధర సెసుర నరుగుదేరఁ గోయచు మహారథపరివృతుఁడైన వీరుని కడ్డముగ నడ్డంకులుగా నొడ్డి నిలిచిన పెక్కు వేనుబెనఁకువజోదుల రక్కసులఁ జక్కాడుచున్నాఁడు.

ఇం—ఇతఁడుగా.

శా. శుండాలాద్రిగళన్మదాంబుఝురముల్ - శుంభద్రథాంగంబులు
ద్దండక్రవ్యభుగుద్ఘసింహములు ప్రో - ద్యత్ఖడ్గము ల్లగ్న ను
చ్చండం బౌనగిసైన్యకాననములన్ - శార్ఙ్గచ్యుతాస్త్రార్చిరు
గ్రుండుం గాల్చు మహాగ్నికైపడి పడిన్ - ఘోరంబుగా నివ్వడిన్. ౫౦

మ. ద్విరదస్కంధగతు ల్మహాసురభటు - ల్విష్వంబకచ్ఛిన్ను లై
ఖరరుణ్మండలిఖండనంబుఁ గడిమి - న్గావించుచుం బోదు రీ
సురవిద్వేషుల మోము లన్నెనో పడుక్ - క్షోణి న్వడిం దద్ధరిన్
బొరి నింగాలరుచిం భజించి యసుము - ల్వాలె న్గతోష్మంబు లై. ౫౧

నా—ఓ శునాసీరా! నాసీరము నాలోకింపుము.

గీ. సింధురము లిషువిచ్ఛిన్న - కంధరములు
సప్తు లన్నియుఁ గృత్తదీర్ఘ - సుప్తులు మఱి
నాయకులు కాయసంలగ్న - సాయకులును
జక్రరేచితరథములు - చక్రి రేఁగ. ౫౨

మఱియును.

మంజుభాషిణి. ఉరగారికేతనత - రౌఘఖండితా
సురదంతిపంక్తికట - శుండల న్గదుక్
స్ఫురదూర్మిపూరములుఁ - జూ ష్మసృఙ్నదుల్
ధరఁ బాఱుచున్నయది - దద్దయుం న్వడిన్. ౪3

ఈసమయంబున నాసీరసేనానాశనసముదితసమతిశయరుషా శ్రయాశ్వో ణీకృతపక్షణముగిళదుర్నిరీక్ష్యుం డగునరకరాక్షసునిచేఁ బ్రేరితుం డైన మురాసురుండు స్వసైన్యముఁ గొని జన్యోన్ముఖుండును కృష్ణాభిముఖుం డును నగుచు సరగున నరుగుదెంచుచున్నాఁడు.

కృ—[విలోకించి] ఆహా! మురుని దండు గాంచు మెండు.

వనమయూరము. దాడి కొఱగోడిగల - తండముల రింఖా
తాడనకఠోరత మ్మ - ధక్షితిని ధూళీ
పాళియె సరోజహితు - వాజివరరాజిన్
జూడఁగను నీయ దివి - దాఁచె పొదిఁ గప్పెన్. ౪౪

ప్ర—దేవరా! ఇందుం దిలకింపుము. కనుఁడు గనలిన మావటీల మేల్వాఁడి యంకుశములచేత విదారితములగు కుంభస్థలములను పరిభ్రమణపాంప్లవ కపోలమూలసంభ్రమబంభ్రమ్యమాణ బంభరఝంకారారావములను తెఱచైన ఘీంకారములచేఁ జెవుడుపఱుపఁబడిన సమస్తజనులచే వెఱపునఁ గనుఁ గొనఁబడిన సమతిశయసంచరణసంచలితసకలభూభాగంబులగు నాగంబుల చేతను, కుపితు లగు రౌతుల తరటులచేఁ గొట్టఁబడినట్టి పరిభవమున మఱి గిడుట కనఁగ గొరనెఱిప్పలచే నెగురఁగొట్టఁబడినట్టి ధరాపరాగసముదయంబులు గలసరయంబు లగుహయంబులచేతను, ప్రళయప్రభంజనాహతవలాహక సత్వరంబు లగుశతాంగవిసరంబులచేతను, పంచఁబడినవి కూఁక గడుఁబోడవై పవియుం బనుచిడఁబడినవియు నగు నీటెలకోటుల నెఱియొక

యిఁక దఱుచుగ మండిపడుమిడుఁగుఱుల పిండులచే వెల్లడిపఱుపఁబడిన వేఁడిమికప్పుదారిబారులు గలవార లగుకాలరులచేతను, అన్ని దెసల వెన్ను నరదము కాదుపఁబడియెను.

జ—[సవిషాదంబుగ] అయ్యో, సంకటంబు ప్రాప్తం బయ్యె.

శా. జ్వాలోద్వేలము కాలముం బఱిఘుమ్ - సంత్రాసభూతంబు వ్యా
లోలత్క్రాంతములం దురంతముల బ - ల్గొడ్డండ్ల వాల్దాఁపులన్
జాల వ్యాలుల నంద జేసెద రిటం - జక్రాయుధుండు స్ద్విష [౧౫
జ్జాలోన్మగ్నుఁడు ఘగ్నుఁ డయ్యెడుఁ గటా - చన్నే విపిగ్నుండు గన్.

నా—[నవ్వి] ఓయి సుత్రామపుత్రా! నీ డెందముచందమున నందనందను డెందమును బెగడువడినదిగాఁ దలఁచెదు గా! కాంచుము.

గీ. అచ్యుతాతతబాణాస - నచ్యుతములు
జిత్వరములు మరుద్రయ - జిత్వరములు
సాయకంబులు పిహితభా - నాయకములు.
సకలశత్రువులం గూల్చు - శకలములుగ. ౧౬

[సవిస్మయంబుగ]

ఉ. శౌరిధనుర్విముక్తశర - జాతవిదారితదేహు లైనదే
వారులచేత భిన్నుఁ డయి - వారక మూర్ఛితుఁ డైనయయ్యును
న్వారణరాజము ల్సవిధ - నాకమహాంగణమందుఁ దుండముల్
సారెకుఁ జాచుచు న్వమథు - జాలముచే వడి సేదఁదేర్చెడిన్. ౧౭

క—అచ్చెరువు! ఎమ్మాడ్కి నింగిమీఁగిటఁ దమ్ము లిమ్మయ్యె? మానుసులును గొమ్ములతోఁ గ్రుమ్మరుచున్నారు? మిన్నువాఁకఁదామేళులును లోమశములుగాఁ గానఁబడుచున్నయవి?

ఇం—ముద్దరాలా! భ్రమపడకుము.

చ. హరిశరదారితారివద - నౌఘము పై కెగయంగ నింగినిం
బరఁగుఁ బయోజరాజి వర - వారణలూనరదాంసభాగు లై
నరులౌనరంగ శృంగులు గ - నంబడువారలు కంకము క్తముల్
శిరములు లోలవాలములు - చెన్నగులోమశకూర్మము ల్గాగిన్. గిరా

అహాహా! అస్మదుపక్రతికోలాకుఁ గలనికిఁ గడఁగినసోఁకుమూఁకలఁగొంగ
చేత సకలభూతసంతతి సంతర్పిత యయ్యె. అయ్యది యెట్లన్న ;

మ. అలరెన్ ఢాకిను లస్రపూరముల వే - దండోగ్రతుండంబులన్
బోలల న్వ్రేగినులున్ బిశాచులు మహా - భోగంబునుం బొందఁగా
లలిఁ గూశ్మాండులు కాలఖండగిళనో - ల్లాసు ల్వేలాసు ల్మహో
జ్జ్వలబేతాళులు హ స్తతాళులుగ ర - క్షగపాళికాంత్రాళులున్. గిగ

నా—ఔరౌర! మురాసురప్రేరిత మైనసేనయంను ఖుండరీకాక్షుచే క్షణ
మాత్రంబున రూపుమాపంబడియె. ఓయి వేఁగంటీ! ఇటువంటిపో
టేచోట నైనఁగానఁబడదయ్యె. [అనుచు సహర్షంబుగ న ర్తనం బొనర్చు
చున్నాఁడు.]

ఇఁ—[నగి] న ర్తనము చాలు. ఎఁదువల్ల నిందు నాలమం దల్ల మురాసు
రుఁడు గానరాకున్నాఁడు?

నా—వాఁ డిక్కడ నెక్కడఁ జెరలాడఁగలఁడు?

ఇం—వాఁ డేమి నరకోపకంఠమ్మునఁ గ్రుమ్మరునా?

నా—కాదు కాదు. వైకుంఠోపకంఠమ్మున.

ఇం—ఏమి? ఈఘంటమారిచే మన వైరిచే నతనిఁబోదువఁబనుపఁబడిన వాఁడు.

నా—[చిఱునగవుతో] దరకరుఁ డగుదరకరరిపుచేఁ గాదుగా?

ఇఁ—[సవిస్మయంబు డగుచు]ఆ! ఆ ప్రసిద్ధుఁ డిప్పుడెప్పుగిదిఁ జక్రిచక్రంబుచే
నల్పుఁడువోలె ముందె పెద్దనిద్దురఁ బొందె.

నా—ఏరీతి నీతఁ డల్పుఁ డని చెప్పఁబడెను ? నీనయనసహస్రంబు నేమబ్బు రంబు తివిచికొనియెను ?

ఇం—సర్వాశ్చర్యగృహం బగునివ్విగ్రహంబునఁ జూలకనిమాడ్కి యొక్కడిది ? అమరాసుర వాసుదేవుల ప్రధనకథఁ బలుకుము.

నా—వాఁడుగా, వాలుమగండు, బలియుండు. బలాహంకారంబుభంగిఁ బ్రబల రోషభాషణహుతాశప్రేరితుఁ డగుచు నవిరతశరవర్ష పరంపరను గిరియందు వలె హరియందు వెలయించెను.

ఇం—పిమ్మట.

నా—తదనంతరము.

క. హరిశరములు మురదనుజుని
శరముల సకలములఁ జేసి - శకలంబులఁ గాఁ
బోరి నానె వాని నెత్తురు
పరికింపఁగ నీరు గ్రోలు - పాంథులు వోలెన్. ౬౦

ఇం—ఆవల

నా—క. పవపడి శరభిన్నాంగుఁడు మురుఁ
డదయుండు గదాయుధమున - నడిచెహరిన్,

ఇం—హా !

నా— అరియాహరిభుజహతిచేఁ
బడ రయ్యెఁ

ఇం— ఋషులహృత్కులఁ - బరఁగెన్ముదమున్. ౬౧

నా—పిమ్మట, మరల సమ్మురుండు.

ఆ. భిండివాలములను - భీకరకరవాల
ములను శూలములను - మొగిని బఱపె,

శ—అమ్మ చెల్ల.

నా—గోల! అడల కౌమారి వాని

రూపుమాపె వాలుం - దూపుగముల. ౬౨

ఇం—[సవిస్మయముగ] అవ్వల.

నా—అటువెనక.

క. హరిచేతఁ బఱిపఁబడినది

హరిచరణి సుదర్శనము మ - హావేగమునన్

సురరిపుతలలం దునిమె శి

ఖరిశిఖరముల న్యగాంత-గంధవహునివలెన్. ౬౩

ఇం—[సోత్కంఠంబుగ] ఎట్టుల నిట్టియుత్సవము నాచే నతిలంఘింపఁ బడియె?

జ—చాలుఁజాలు. ఈగతజలసేతుబంధనవిచారము చేత, కాన నిప్పటిది కానఁ బడుఁగాత.

ఆ. సమరమునకు నర్గ - యమరారి పెనుమొన

తోడ గరుడవాహుఁ - గూడ ముట్టి

చుట్టుకొనియె నీశు - సొరిదిని జిత్తంబు

తోడ గాలి ఘనుల - తోడఁ బోలె. ౬౪

ప్ర—ఎట్లు కనఁబడచున్నది వెన్నునరవను?

ఇం—మానవాద సేనయే కానఁబడచున్న దనఁ జనును. చూడఁదగును.

క. ముకశాసన శార్ఙ్గధనుః

పరిముక్తశరార్చ్చలజిత - పవనరయములన్

సరగున నరిబలము లఱెన్

బోరిఁబోరి బలశౌర్యములను - బొందినవయ్యెన్. ౬౫

నా—ఆహా! వాసుదేవహస్తలాఘవంబు వాఙ్మనోగతుల కతిక్రమించుచున్నది.

అదె ట్లన్న;

సీ. మలుకులు కోదండ-మునఁ గూర్పఁబడవొక్క
 దొననుండియే వడిఁ - జనెను నొక్క
సారెకు వెడలక - ఘోరంబుగా నొక్క
 సారియే వెడలి యొ - ప్పారు నొక్క
యొక్కొక్కదానచే - పెక్కు లొక్కుమ్మడిఁ
 బుట్టి బిట్టురవడిఁ - బోవు నొక్క
సంఘట్టనస్ఫార - చంచత్స్ఫులింగచ్ఛ
 టలచేతఁ బత్త్రాలి - బలసి కాలు
టకు మునుపె గుఱి తప్పక - ధాక వీఁకఁ
బడుచున్నవి యబ్బుర - మదర నిపుడు
ప్రళయమున మండుచుండెను - ద్వాదశాత్మ
కిరణముల గెల్చె రణస్థి - మిర మడంచి. ౬౬

ఇప్పటి బవరంబు కరంబు డెప్పరంబు.

ఇం—ఔరా! వైరానుబంధంబు వీడఁ గూడనిది. ఇందుఁ గదా.

మ. హరిబాణంబులఁ ద్వ్యక్తవిగ్రహులు నై - యాఘోరణు ల్వేగ స్వ
 స్తరుణీహస్తము లబ్బ నుబ్బనను ద - ద్వక్షోజకుంభస్థలిన్
 వరముక్తావళియుక్తహస్తముల నా- స్ఫాలించుచు న్నారెకున్
 వెరవారంగను గోళ్ల గీఱుచు ననిన్ - వేగింత్రు తత్పుత్రులోన్. ౬౭

జ—ఇక్కడఁ జూడ్కి నిగుడ్పఁ దగును.

మ. సరపంబు ల్దటిదన్వితంబుల పృష - జ్జాలంబులున్ వృష్టిప్ర
 స్తరపాతంబులు నైనమబ్బులరుచిన్ - దాల్చ న్గరుల్ వీఁక ఘీం
 కరణంబు ల్దగఁ గర్ణతాళములతోఁ - గంసారిశస్త్రక్షతిన్
 బోరి దానాంబుకణంబులం గలితస - న్ముక్తాళులన్ డాలులన్. ౬౮

ప్ర—దేవా! ఈవల నవలోకింపుము.

ఉ. కాలరి యొక్కరుండు హరి - కాండగృహీతుఁడు నాచు నింగి స్వ
స్త్రీస్రగ్లలితావతంసము - రేచితసుధ్వభిషిక్తుఁ దస్యుశుం
డాలగళోపరిష్ఠచర - ణంబుగ వ్రాలియుం బెండి భీతత
ద్వ్యాళసముజ్ఝితుండు నయి - వ్రాలెనుఁ దత్కుచమండలంబునన్. ౬౯

శ—ఏ మీయాక్రందనము?

జ—ఈక్రందు మురహరశరదుర్దినార్దితులది యగును.

ఇం—[సంభ్రమంబున] ఏమి నరకుఁడు మడిసెనా?

నా—కాదు, ఇతఁడు గదా.

ఉ. కొందఱఁ దిట్టి రక్కసులఁ - గొందఱఁ దేర్చియుఁ గేరి కొందఱన్
గొందఱఁ జూచి రోసమునఁ - గొందఱనుం బురికొల్పి యాజికిన్
డెందమునందు యుద్ధరుచి - తీవి యొలర్పఁగ దర్ప మొప్ప గో
విందుని కాభిముఖ్యముగ - వే చనుదెంచుచున్నవాఁ డిటన్. ౭౦

[నేపథ్యంబున.]

శా. ఏ మీక్షింతు నని స్వపక్షపవనం - బిద్ధక్రుధారక్తదృ
గ్భీమంబు స్నపరాఙ్ముఖంబు నీఁకఁదత్క్ష్వేళల స్గుణధ్వానమే
నేమంచు న్వినునాఁడ హృత్క్షతులనే - నేమంచు నాడంగలన్
జా మూఁడం గనినాఁడ నే మనుదు నీ - సంగ్రామదారిద్ర్యమున్. ౭౧

నా—[సహర్షుండగుచు] తారసిల్లెఁగా, ఈయిరువుర తేరులు? కావున నది వఱకు మనకలకల మటుండుఁగాక. ఆకర్ణింత మీయిద్దఱయోద్ధాలాపములను.

[నేపథ్యమున, నరకాసురుండు దుర్వారగర్వంబున వాసుదేవుఁగూర్చి]

ఓరోరి మూర్ఖా!

ఉ. ఒక్కఁడ వైనఁ బెక్కుర మ - హోద్ధతుల న్మురముఖ్యు లైనవె
ప్రక్కసుల న్స్వదోర్బలము - న న్సమరంబున నుక్కడంచితిం

క్రొక్కాన నంచు గర్వము న - ఖర్వముఁ గాంచకు మేమి వాఁడె చే
నిక్కడ నన్నుఁ జూడుము మిదె - యుద్ధబలు న్నరకు న్మహామహున్. ౨౨

ఇం—ఆహా! వీనిగర్వాతిరేకము!

[నేపథ్యమునందు, కృష్ణుఁడు.]

శా. నీమాంసంబు భుజింపఁ గోరి పులుఁగు - ల్మీఁదాలుపై నాడుచు
న్నీమృత్యూదయసూచకంబు లగుచు - న్మిండారుఁ గంకాదు లో
రీ మత్కాండవిఖండితుండ వగుచుం - గ్రవ్యాల్లరత్నాళిపై
భీమాజిం గనె దిద్ద నీవు శ్వదస్రు - గ్విద్యోతమాంసాస్థులన్. ౨౩

ఇం—పురుషోత్తమగత్రం బగునుత్తరంబు యుక్తంబు.

జ—[వెండియు వీఁ డేమి యాడునో యని యూహయచున్నాఁడు.]

నా—ఇంచుక వచింపుమని వానిభావాతి వీనిసూతుఁడు జీమూతుఁడు చెన్నారు చున్నాఁడు.

[నేపథ్యమున] ఓయిమూఢుఁడా! నిరుపసర్గసంగ్రామసింహం బగునస్మత్స్వామి కెదు రెక్కడ?

దా—[పరిహాసముగా] నిక్కంబే. నీయొక్కదొర నిరుపసర్గ సంగ్రామసింహమే.

ఇం—[సశ్లాఘముగ] ఔరా! దారకుని ప్రతిభాతిరేకము, వానివాక్కుచేతనే వానిదొరను గ్రామసింహ మని వాకొనుచున్నాఁడు.

జీ—సరే ఇవి.

ఇం—[పరిహాసంబుతో] ఆహా! వీనిమాంద్యాతిశయము. కానీ, వీనివివక్షిత మెందాఁకనో యందాక వినదము గాక.

జీ—నాయొక్క వచనమును జక్కఁగా వినుము.

శ్లోక॥. త్యక్తప్రభంజనాధమ మాక్రాంతపురందరాలయం వీరమ్,
శ్లాఘంతే కింపురుషా శ్చర్విత బర్హిర్ముఖం మృధే స్వేశమ్.

దా—అదే పద్యమును బ్రత్యుత్తరంబుగఁ బఠించుచున్నాఁడు.

నా—[సశ్లాఘంబుగ] నిజముగా నితఁడు వాచస్పతియ. ఏటి కనఁగా, మాటి మాటికి మాటనేర్పుచేఁ జమత్కరించుచున్నాఁడు.

[నేపథ్యమున.] బాగు, దారుకా! బాగు, శ్లాఘనీయయం క్తి. అది యట్టిద. ఎట్టులన్న, దీనిచేఁ గానివారును సంతసముఁ గూరుదురు.

నర—[గరువముతోను, చిఱునగవుతోను]

గీ. ఓయి యేతెంచినార మీ - యోజఁ గపట
వచనముల నిస్త్రపునకు ని - ర్వాణ మబ్బ
దబ్బు మర్మస్పృగంబకా - ఘూసమాజి
రాజదభినవచాతుర్య - యోజనలను. 28

కృ—[సవైదగ్ధ్యంబుగ నిజాత్మజుంగూర్చి] ఓరోరి! మూర్ఖా! ఇటువంటి చాతుర్యములచేతనే నిన్ను నిర్వృతికాంతాకాంతునిఁగా నొనరించుచున్నాను.

జీ—[సోత్సాహంబుగ నరకుఁగూర్చి.]

చ. ఎటుల సహించు క్షుద్ర్యదళి - కేక్షణశక్రముఖాఖిలామరో
ద్భటపటుదోర్బలప్రధన - దారుణవారణఘోరఘోర మీ
కుటిలతరోక్తి కత్రపున - కీ న్భువనక్షయకాలకాలవి
స్ఫుటరసనాలిభీషణము - భూసుత నీయది ఖడ్గ ముగ్రమున్. 29

క్ర—దేవా! ఈవడి సారథిభాషణోద్భూతనిర్భరాభిమానుం డగుచు సమరోన్ముఖుం డగునరకుం గనుంగొని రాకాసిగొంగ సింగాణిం గొని సంగరోన్ముఖుఁ డగుచున్నాఁడు.

ఇం—[వీక్షించి సహర్షంబుగ.]

మ. విచలద్భ్రూకుటిభీమఫాలఫలకు - ల్విభ్రాంతిమచ్చక్షువుల్
రచితాశాక్రమణు ల్సనక్రితధను - ర్జ్యానిర్గతాస్త్రంబులం

ప్రచురాయోధనకేళికౌశలమునుం - బాటించుచున్నారు వీ
రిచటం దౌతసుతులు ల్మురారినరకు - ల్వీక్షింపఁ జిత్రంబుగన్. ౨౬

కావున నీవిగ్రహము మహాద్భుతము.

మ. కనుల న్మండెడుకోపవహ్నితునుక - ల్గానోపు నాఁ దోఁచు దాఁ
కను నొండొంటిఁ బడ న్నిడుంగుఱులు మై-గప్ప న్మహావాయుఁ చేఁ
బెనుపంబడ్డవి యంబకంబులు శ్రుతి - స్ఫీతోల్లసజ్జ్వాలతా
జనితోద్వేగము లగ్నిబాణకలనా - జన్యంబు సూచించెడున్. ౨౭

నిజముగ నియ్యిరువురకును గయ్యము సమము. ఎట్లనఁగా ;

మ. ఘననిర్ఘాతరవాలిఘోషణములం - గాండప్రకాండంబుల
ఖనతోగ్రోగ్రశరాసనిర్గతముఁల - న్విద్ధాంగు లన్యోన్యమున్
గన సంవర్తనవర్తరంగనివహో - ద్గాఢధ్వలద్ఘూర్ణభీ
మనదీనంబులఁ బోలి రీయిరువురు - న్మార్కొంచుఁ బోర్కుం జొగిన్.

జ——అక్కటా! ఇక్కలన, నారాయణప్రయుక్తంబైన వారుణాస్త్రంబుచే
నరకాసుర వైశ్వానరాస్త్రము కడుపుదిగఁబడిన కైవడిఁబ్రావడియె.

ప్ర——కావుననే కావరమ్మున ముమ్మొనవాలు వేయఁ జూచుచున్నటులఁ
జూడఁబడుచున్నాడు వీఁడు.

ఇం——[సవిషాదంబుగ]

మ. భ్రమితక్ష్మాధరనాథకర్షణభర - శ్రాంతాహిరాట్ఛ్వాసభీ
మమరుద్దీప్తవిషాశుశుక్షణిశిఖా - మానోగ్రదుర్వీక్ష్యమా
యమరారాతిది శూల మచ్యుతశరా - ఘావార్య మాచుం దదీ
యమహోరగక్షతజాపగాప్తి నుపశా - మ్యం బయ్యెఁగా యియ్యెడన్. ౨౯

కాన, దీన మధుసూదనునకు వేదన యొదవె.

నా——ఇతనికి మాత్రమే కాదు. నరకునకుఁగూడ, మాడు.

శా. శరాలాఘాతకృతక్రుదచ్యుతశర - స్తోమావాలి స్గాయముల్
చాలం గాయమునం దిలాసుతునకుం - జానయ్యె నయ్యారె! ఆ
భీలోజ్జృంభణజంభభంజనసము - ద్వీర్యాతిశౌర్యోగ్రరు
డ్జ్వాలార్కత్రితతాపకేక్షణసహా - ప్రత్యేద్రము న్పూనుచున్. ౬౦

ప్ర—ఆర్యుఁడా! క్రొక్కాఱు మొగిలుయొక్కయుఱుము తెఱఁగున నిద్దంపు
శబ్ద మొకటి వినఁబడుచున్నది యెది? మఱల నది యెవనియొక్క పలుకు
వితర్కింపంబడినది. అందఱును ససంభ్రమంబుగా నాకర్ణించుచున్నారు.

కృ—చ. శరములు నాల్గిటన్ హరులు-చచ్చెను సూతుఁడు నీర్గె మూఁటిచే
బరువడి రెంటఁ గేతనము - బల్విలు నొక్కట వ్రక్క లయ్యె నీ
శిర మొకఁ డీయెడ న్మిగిలెఁ - జెండెద దానిని నాదుచక్ర మో
నరక యభీప్సితం బెది యొ-నర్పుమ నీకది దర్పమేర్పడన్. ౬౧

ఇం—యథార్థ మీజనార్దనుచేఁ బ్రచోదితుండును సమేధితక్రోధుండు నగు
నరకుండు ప్రశస్తం బగునారాయణాస్త్రంబుం బ్రయోగించుచున్నాఁడు.
ఎట్లన్న నిపుడు.

మ. కలఁగె న్వార్ధులు ధాత్రి ప్రస్సెఁ గదలెన్ - క్ష్మాభృత్తులు న్పాపఱేఁ
డొలసెన్ స్తంభిత సంభ్రమించె దిగిభ - వ్యూహంబు సూర్యేందువుల్
ఖాలయం జాలక నింగినుండి పడి రి-ద్ధు న్భస్మ మయ్యె న్భముల్
చెలఁగె న్వారిజజాండముల్ సకలతం - జెందు న్ననన్ గ్రన్ననన్. ౬౨

నా—(సాశ్చర్యంబుగ] కనుఁగొను.

క. సురరిపువిముక్తమై తనుఁ
బొరసినతనయస్త్రమునను - బొలిచె హరి శౌరిన్
హరి బొలిసంజను వైశ్వా
నరుచే నీఁబడినస్వరుచి - నలువొందు క్రియన్. ౬౩

ఇం—వినఁ నీనరకుఁడు నష్టప్రాణుండయ్యెఁ డే.

జా—కాఁడు. అటుపిమ్మట నిమ్మానవాశనుం డాసురీశాంబరిం బ్రకటీకరింపఁ గలఁడు.

సా—వీనికి మాయావిష్కరణావకాశ మెక్కడ? ఎందువలన ననఁగా;

మహాస్రగ్ధర.

ప్రశమోగ్రక్రోధకాళీ - ఫలినిటలతట - ప్రస్ఫురచ్చక్షురుద్య
జ్జ్వలదగ్నిప్రస్ఫులింగ - చ్ఛటఫటరవయుం - జ్జ్వాలికామాలికం బై
బలివిధ్వంసిద్ధవాత - ప్రహితఖరతర - వ్యాప్తిదీప్తంబు నాఁచుం
బలవంతుం గాల్చె ధాత్ర్యా-ద్భవునిఁ దృణముగా-వహ్ని సౌదర్శనంబున్.

ఇం—[వెండియుం విమర్శించి] ఎట్లు వీఁడు మడిసినను మనుచున్నదానివలె నామానసమును దుఃఖింపించుచున్నాఁడు?

సా—ఇది యుచితము. "మరణాంతాని వైరాణి" యని కలదు గదా? [నేపథ్యాభిముఖ మవలోకించి] అహహా! అయసురుచే నెటువంటి సుకృతముఁగావింపఁబడియో? ఏమన,

గీ. శౌరలుమృతరిపుమొండెంబు - దరమునుండి
వెడలి నిమ్మర మొకవెల్లు - వెన్నునందుఁ
జొచ్చుచున్నది బలిమినిఁ - జూడుమీ సు
రీకరోజ్ఝితమందార - రేణుపటుల. ౧౧

ఇం—ఎక్కడిదీ మంగళతూర్యధ్వని?

ప్ర—దేవరా! శరణాగతయుం నరకధాత్రియుం నగుధాత్రియొక్కప్రియభాషణముచే భగదత్తుఁడు నరకాసురభద్రాసనమునఁ గేశవుచే నుపవేశితుఁడాయెను.

ఇం—నిక్కువమే. ఇక్కారణమున నీయుంలివు.

శ—అయ్యా! భగదత్తుఁడు నరకపుత్త్రుఁడా! ఏమి?

ఇం—ఔను.

సా—కేవల మానిమిత్తమే కాదు. మఱి నరకాని ద్వారకాగమనకారణము నగును.

జ—ఇపు డితఁడు నిర్వర్తితసర్వకార్యుండై వచ్చుచున్నాఁడు గదా, కృష్ణుండు.

ఇం—[సహర్షంబుగ] ఐన నీతఁడు మనచేత ననుసరింపఁబడఁ దగినవాఁడు.
[అటువెనుక వెన్నుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

కృ—ఓయి దారుకుఁడా. వేవేగ గుఱ్ఱాలఁ దోలుము. పగలు ముగిసెను. ఎట్లనఁగా ;

ఉ. మన్నివహాతారినిర్దళిత - మండలనిర్గతకించి దుష్ణసం
పన్నమహాస్రపూర మను - భ్రాంతి నొనర్చు జరత్ప్రకాశమున్
బన్నగ నించు చాకసము - న స్తగమాచలమస్తకంబునం [౨౦
దున్నవశుండు వాలెం బడుఁ - దోయజమిత్రుఁడు చూడు మీయెడన్.

దా—[సకరుణంబుగ.]

క. దివసావసానవాగురి
కవిచేష్టన్మృదులరశ్మి - కలితుం డస్తా
ద్రివిచేష్టుఁడు గా ఖగుఁడు స
రవములు గూర్చుకుఁ బఱచుఁ ద్వ - ర న్వాలి ఖగముల్. ౨౧

స—క. భూభృత్తు లెల్లఁ గాంచన
భూభృల్లక్ష్మిని నలభ్యఁ - బొంది వెలుంగున్
బ్రాభవమునఁ బరిణతహరి
శోభం జరితార్థము లయి - శోభిలు చిపుడున్. ౨౨

ప్ర—దేవరా! శారదనీరదసదృశశరీరుఁడగు నౌకానౌకరాజు సమగ్రసైన్యుఁడగు చరుగుదెంచుచున్నాఁడు.

ఇం—సరే. ఇది ద్వారకాపురపరిసరమున నరుగునరకమథనుఁడు హలధరుచేఁ ప్రత్యుద్గమింపఁబడుచున్నాఁడు. కనుక, మన మితనిచేత ననుజ్ఞాతుల మగుచుఁ బురముఁ ప్రవేశించుచున్నాము. [ఇట్లని నందనందనస్యందను సవిధమున సంక్రందనుండు సమవతరించుచున్నాఁడు.]

ఇం—భగవంతుఁడా! పురందరుం డభివందన మొనరించుచున్నాఁడు.

కృ—అప్రతిపక్షుఁడ వవుము.

ఇం—భగవంతుఁడా! అనుగ్రహింపఁబడితిని.

కృ—ఈరత్నకుండలద్వంద్వ మదితికి సమర్పింపుము.

ఇం—[సహర్షంబుగఁ గైకొనుచు సాదరంబుగ] మహాప్రసాదంబు.

కృ—ఇఁక నీ కేమి ప్రియ మొనరింతును ?

ఇం—ఇంకమీఁద నేమి చేయఁ దగినది ?

శా. దుర్వారాహవమందు నీవు మురయుం - గ్దోషాచరానీకినిన్
గర్వాంధు న్నరకు న్వధించి తవుటన్ - క్ష్మాపుత్రు రక్షఃపతిన్
గీర్వాణాంబకు దుఃఖవహ్ని యపుడే - నిర్వాణముం బొందె మ
త్సర్వాభీప్సితముల్ కృతార్థములు నై - జానొందె నీసత్కృపన్. లగా

ఐననిదియౌనుగాత.

(భరతవాక్యము.)

శా. భామత్యుల్లసితుల్ రతుల్ వివరణ - ప్రజ్ఞ న్స్వతంత్రజ్ఞులున్
శ్రీమత్సద్గణసాగ్రగణ్యులును స - చ్చింతామణు ల్సాంఖ్యధీ
రాముల్ న్యాయవిచారదక్షులు మహా - ప్రాభాకరశ్రీకులున్
భూమీశుల్ ద్విజులుం దెలంగుదు రిలం - బొల్పొంది నిత్యోత్సవల్

క. శ్రీనెదనే గళమున నేఁ
బూనెదు నబ్జాభిశోభ - బొడ్డున సిగనే

జానుగ సుదర్శనము కయి
నేనిక ఫాలమున నేని - నెతఁ దతఁ డేలున్. ౯౧

ఇది, శ్రీధర్మసూరికవివిరచితనరకాసురవిజయవ్యాయోగమునకు
భాషాంతరీకరణము

---

## ఆంధ్రి నరకాసుర విజయ వ్యాయోగమున కనుబంధము.

గీ. బాలరామాయణమునందు - పలెనె యిందుఁ
బద్యములుశతపరిమితిఁ - బరఁగుచుండు
నద్ది రామునికథ యిద్ది - యగును కృష్ణ
కథ యయిన శ్రీవియోగంబు - గలుగ దిటను.

ఆ. కొం. సు శాస్త్రిగారు - కోరిరత్నచ్ఛాయ
మాత్మటిప్పణకృతి - యనవలరిరి
అదియుఁగొంతమార్పు - నందరతోన్నెర్మిక
టాగడిప్పణంబు - బాగగునిట.

గీ. శ్రీమహామహోపాధ్యాయ - నామబిరుద
రత్నకొక్కొండవేంకట - రత్నశర్మ
దైనవ్యాయోగకృతికిద్ది - యమరకున్నె
టిప్పణంబురతోన్నెర్మిక - యొప్పుమిగుల

---

# నరకాసుర విజయ వ్యాయోగము - టిప్పణము.

# INTRODUCTION.

కథాభాగమును గ్రహించు విధమునుబట్టి కావ్యములు శ్రవ్యములు (audible) దృశ్యములు (visible) నని రెండు విధములు.

శ్రవణము (వినుట) వలన గ్రహింపఁదగినవి శ్రవ్యములు. రఘువంశము కుమారసంభవము మొదలగు గ్రంథములను జదువుచుండఁగా వినుటవలన నందలి కథలను గ్రహించుచున్నాము, కావున శ్రవ్యములు.

దర్శనము (చూచుట) వలన గ్రహింపఁగల కావ్యములు దృశ్యము లనఁబడును. ఉత్తరరామచరిత్రము శాకుంతలము మొదలగు నాటకముల నాడుచుండఁగాఁ జూచి వానియందలి కథలను గ్రహించుచున్నాము. కావున నివి దృశ్యములు. ఈదృశ్యకావ్యములకే రూపకములని మఱియొక పేరు గలదు.

శ్రీరామ దుష్యంత ధర్మరాజాదులగు పూర్వులయొక్క రూపము లీ నాటకములలోని పాత్రములయం దారోపింపఁబడుచుండుటవలన రూప కము లనఁబడుచున్నవి.

ఈ రూపకములు 1. నాటకము, 2. ప్రకరణము, 3. భాణము, 4. ప్రహసనము, 5. డిమము, 6. వ్యాయోగము, 7. సమవకారము, 8. వీథి, 9. అంకము, 10. ఈహామృగము నని పదివిధములు.

నాయకునియొక్క యొక్కపగటి చర్యను దెలియఁజేయు రూపకము వ్యాయోగ మనఁబడును. ఈవ్యాయోగమునం దితివృత్తము (కథాభాగ ము) ప్రసిద్ధమయి యుండవలయును. స్త్రీపాత్రములు స్వల్పముగను, పురుష

పాత్రము లధికముగను ఉండవలయును. ఒకటే యంక ముండవలయును. స్త్రీకొఱకుఁగాక మఱియొక నిమిత్తమున జరిగిన యుద్ధము వివరింపఁబడ వలయును. కైశికీవృత్తి యుండఁ దగదు. * గర్భ † విమర్శనము లుండఁ గూడదు. రాజర్షి గాని యొక వేల్పుగాని కథా నాయకుఁడుగా నుండవల యును. ఆనాయకుఁడు ‡ ధీరోద్ధతుని లక్షణములు గలిగి యుండవలయును. హాస్య శృంగార శాంతములు గాక తక్కినరసములతోఁ గూడియుండవల యును. ఈలక్షణములను నరకాసుర విజయ వ్యాయోగమునఁ దెలియునది. ఇందలి కథ (ఇతివృత్తము) నరకాసురవధ, సుప్రసిద్ధము. స్త్రీపాత్రములు సత్యయు శచియు నిరువురే. పురుషపాత్రములు పెక్కులు గలవు. అంకము నొక్కటియే. ఇందు వివరింపఁబడినయుద్ధము దేవతలయు లోకములయు రక్షణము కొఱకు గాని స్త్రీనిమిత్తము కాదు. ఇందలి వృత్తులు సాత్వతియు నారభటియు. గర్భమగు కృష్ణనరకాసురుల యుద్ధకారణముగాని, దాని విమర్శనముగాని, యిందు వివరింపఁబడి యుండలేదు. కథానాయకుఁడగు శ్రీకృష్ణుఁడు వేల్పు. ఆతఁడు ధీరోదాత్తుఁడేకాక ధీరోద్ధత నాయకుఁడు నగు. ఇందలి ప్రధాన రసములు వీర, రౌద్ర, బీభత్స, భయానకములు.

నరకాసుర, విజయ, వ్యాయోగము = నరకాసురునియొక్క, విజయ మును గూర్చి తెల్పెడు, వ్యాయోగము - నరకాసురకర్మక శ్రీకృష్ణకర్తృక

---

* ఇదివఱకు సూచింపఁబడియున్న ఫల ప్రధానోపాయమగు బీజము యొక్క వికసనము గర్భము (catastasis) అనఁబడును.

† ఈబీజముయొక్క ఫలము నెఱవేఱుటకై శాపాదులవలనఁ బెక్కు లాటంకములు గల్గుచు వచ్చినట్లు వర్ణింపఁ బడియుండుట విమర్శన మనఁ బడును.

‡ మాయాపరుఁడు, ప్రచండుఁడు, చపలుఁడు, అహంకార దర్ప భూయిష్ఠుఁడు, ఆత్మశ్లాఘానిరతుఁడు, ధీరుఁడునగు నాయకుఁడు ధీరోద్ధతుఁ డనఁబడును.

మగు విజయమును గుఱించిన వ్యాయోగమని యర్థము. విజయము నందినది కృష్ణుఁ డగుచుండఁగా, కృష్ణ విజయ వ్యాయోగ మనక చంపఁబడిన నరకాసురునే ముఖ్యునిఁగ నేర్పఱిచి నరకాసుర విజయవ్యాయోగమని యీ గ్రంథమున కేల పేరిడవలసి వచ్చెనను సంశయము గలుగవచ్చును. శ్రీకృష్ణ విజయ వ్యాయోగ మనుసెడఁ గృష్ణునిచేత సంహరింపఁబడినవా రెందఱో యుండుటచేతఁ గృష్ణుఁ డెవ్వరిని జయించిన కథను దెలియఁజేయునను శంకగలుగుట కింతకంటె నెక్కువ యాస్పదమగును. నరకాసుర విజయ వ్యాయోగ మనుచో నా యసురుని జయించి సంహరించినది కృష్ణుఁడే తక్కనింకొక్కరుండు కాఁడుగావునఁ గృష్ణుని పేరుఁ జెప్పకయే కృష్ణకృత మనునర్థము స్పష్ట మగుచున్నది. కనుకనే కవి యీ గ్రంథమున కీపేరు పెట్టి యుండును.

ఈ గ్రంథము సంస్కృతమున ధర్మసూరిచేత రచియింపఁ బడియెను. ధర్మసూరి బ్రాహ్మణుఁడు. తెలగాణ్యుఁడు. వారణాశి వంశ సంభవుఁడు. యజుర్వేది. అద్వైతి. హారిత సగోత్రజుఁడు. పర్వతేశ్వరుని పుత్రుఁడు. ఈతఁడు రచియించిన యితర గ్రంథములు బాలభాగవతము, సాహిత్యరత్నాకరము. ధర్మసూరి విరచితమగు నీనరకాసుర విజయవ్యాయోగము బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పండితులవారిచేతఁ దెలిఁగింపఁబడియెను.

ఈ పంతులవారు రేపల్లెయందు జన్మించి యాంధ్రదేశమం దంతటను మిగులఁ బ్రసిద్ధిఁ జెందిన బ్రహ్మశ్రీ నందిరాజు లక్ష్మీనారాయణ దీక్షితుల వారికి సన్నిహిత జ్ఞాతులగు భైరవమూర్తిగారికి దౌహిత్రులు. కొక్కొండ నరసింగరావు పంతులు గారికిని, రామాయమ్మగారికిని బుత్రులు 1842-వ సం॥ మార్చి 14-వ తేదిన విన్నకొండయందు జన్మించిరి. [ఇచ్చట శ్రీరాములు సీతను రావణుఁ డెత్తుకొని పోయె నని విన్నందున దీనికీ పేరుగల్గె. కానసే సంస్కృతమున శ్రుతగిరి యనఁబడుచున్నది.] పంతులవారు గుంటూ

రున విద్యఁగఱచిరి. తొల్దొల్త కోయముత్తూరియందు సర్వేయాఫీసులోనను, పిదపఁ జెన్నపట్టణమున నీనాంకమిషన రాఫీసులోనను గొంతకాలము కొలువు చేసిరి. పిమ్మటఁ జెన్నపురిలోని రాజధాని రాజకీయ శాస్త్రపాఠశాలయం దాంధ్రోపాధ్యాయులుగనుండిరి. అపైకొంత కాలము రాజమహేంద్రవరమున రాజకీయ శాస్త్ర పాఠశాలయందు మహాంధ్ర పండితులుగ నున్నారు. రాజకీయ కలాశాలాంధ్రపండితాధికారమును వీరు 28 సం. వహించిరి. కావున బ్రిటిషు దొరతనమువారు వీరికి మహామహోపాధ్యాయ బిరుదాంకము నొసంగిరి. వీరు సార్థకనామము గల "ఆంధ్రభాషాసంజీవని" యను పేరిట నొక తెలుఁగు పత్రికను బ్రచురపఱిచి దానికి నధిపతులుగను విశేఖకులుగ నుండి యించు మించుగ (30) సంవత్సరములపఱకు జరిపి యాంధ్రలోకమునకు మిక్కిలి యుపకారము చేసిరి. వీరి యీపత్రికా రచనమునకు కారకులు బ్ర. శ్రీ వావిళ్ల రామస్వామి శాస్త్రులవారు. చెన్నపురమున నేకాంబరేశ్వరాగ్రహారమున వీరు నివాస మేర్పఱచుకొని యుండినపుడు వీరికి బ్ర. శ్రీ. శివశంకరపాండ్యాజీ గారితో సఖ్యము కలిగి తన్మూలమున బ్ర. శ్రీ. వావిళ్ల రామస్వామి శాస్త్రులవారి పరిచయము లభించెను. తదాది వీరుభ్వురు శాస్త్రవిచారముల పాల్గొనుచుండిరి. శ్రీ శాస్త్రులవారు చెన్ననగరమున శృంగేరిస్వాములవారి ప్రతినిధులుగ నుండినందున శ్రీ పంతులవారికి స్వాములవారి పరిచయము కావించిరి. వీరు 16-వ సంవత్సరము వయసున నుండఁగా, 1858-వ సంవత్సరమున చిత్తూరు జిల్లాలోని గుడియాత్తము తాలూకాయందలి తిరువల క్షేత్రమున నున్న శ్రీతనుమధ్యా బిల్వనాథుల దర్శించి కొంతకాలము సేవించి వారి కఖండభక్తులై వారి పూర్ణానుగ్రహమును బెందిరి. వారి దయవలననే శ్రీపంతులవారి కసమానమగు పాండిత్యమును గవిత్వమును గుదురుపడియె. అంతేకాక యెంతకాలమునకు మునుపో యంతరించి గుప్తమై యార్షమైన సాంఖ్యవిద్యయుపజ్ఞంబయ్యె. ఈ సాంఖ్యము కాపిలము కాదు. కాననే యాభేదము తెలియుటకై దీనికి "అక్షర

సాంఖ్య" మని పే రీబడె. ఇది కేవల మార్గము. సర్వ మూలము. శైవవిశి ష్టాద్వైతాద్వైత పూర్వక శుద్ధాద్వైతవిద్యను బోధించెడిని. ఈహేతువు చేతనే వీరు జన్మమువలన ద్వైతులైనను 1844-వ సంవత్సరమున " శ్రీమ జ్జగద్గురు బిరుదాంచితులగు శ్రీశృంగేరీ శంకరాచార్య స్వాముల వారి" శిష్యత్వమునొంది ,ద్వైతమతమును విడిచి యద్వైతమతమునం జేరిరి. ఇపు డద్వైతమున ననర్గళప్రజ్ఞ గలదు. ఈ సాంఖ్యవిద్యాధారము చేత వీరు సర్వ వేద శాస్త్ర పురాణములును అద్వైతమునే బోధించుచున్న వని ఋజువు చేయుచున్నారు. ఇట్టి మహోపకార కారకమగు నీసాంఖ్య శాస్త్రము త్వరలో బ్రచురితమై లోకమున కెల్ల మేలు సమకూర్చుంగావుత. ఈ పంతుల వారికి నాంధ్ర గీర్వాణ కర్ణాట భాషలయం దసమాన పాండి త్యము గలదు. వీరు రచియించిన గ్రంథములు—సంస్కృతమున బిల్వనాథ శతకము, తనుమధ్యార్యాశతకము, గీతమహానటము, తనుమధ్యా గీతరత్న మును. తెలుగున నీతిచంద్రిక సంధివిగ్రహములు, శాంకర మతతత్త్వ ప్రకాశికార్థ సంగ్రహము. ఫ్రిన్సుఫువేల్సు హిందూస్థాన సందర్శనము, మహా శ్వేత (ఇవి వచనకావ్యములు.) (ప్రసన్న రాఘవ నాటకము.) నరకాసుర విజయవ్యాయోగము, ఫ్రిన్సుఫువేల్సు తారావళి, గోవిందమంజరి, బిల్వేశ్వరీ యమను మహాకావ్యము, (నిర్వచనము) ధనంజయ విజయవ్యాయోగము, ఆంధ్రబిల్వేశ్వరశతకము, గోదావరీ వర్ణనము, సింహాచలయాత్ర, కోరొ్కండ మహత్త్వము, శంకర విజయ ధ్వజము, మంగళగిరి క్షేత్ర మాహాత్మ్యము — పానకము ముద్రితములు. సత్యనారాయణక్షేత్ర వ్రత మహిమము—పాయ సము, ఘటికాచలక్షేత్రమాహాత్మ్య మను మహాప్రబంధము, శ్రీమతీ మాధవ నాటకము, గీతనారాయణము. (గేయప్రబంధము) అజామిళోపాఖ్యానము, (యక్షగానము) ముద్రణీయములు

నరకాసుర విజయ వ్యాయోగమున నర్థకాఠిన్యమె గలదు. ప్రకృత కృతియం దన్వయ కాఠిన్యమును మెందు. వ్యాయోగమునకుఁ దగునట్లు

భయానక బీభత్స రౌద్ర వీర రసములతోడను, ఆరభటీ భారతీ సాత్వతీ వృత్తులతోడను గూర్పఁబడియె. మూలగ్రంథము ననుసరించి పద్యమునకుఁ బద్యము గద్యమునకు గద్యమును జక్కఁగఁ దెలిఁగింపంబడియె. ఆంధ్రీకృతములగు సంస్కృత నాటకముల కిదియే మొట్ట మొదటిది యని యెన్నఁదగియున్నది. ఆహేతువుచేతను, శ్రీ పంతులవారు చేసిన సారస్వతసేవ విస్మరింపరాని దగుటచేతను, ఈశతాబ్ద్యారంభమున నిది యొకటి రెండుపర్యాయములు యూనివర్సిటీ పరీక్షలకు పాఠ్యగ్రంథముగ నియమింపఁ బడియుండి నందునను పునర్ముద్రణావశ్యకతను గుర్తించి యిప్పుడీకూర్పు ముద్రితమయ్యెను.

## టి ప్ప ణ ప్రా రం భ ము

[వెలయఁగఁ జేయుననె.] ఎవ్వఁడు = ఏకృష్ణుఁడు, జోటిచేన్ = స్త్రీయగు సత్యభామచేత - బలవత్, అరాతులన్ = బలవంతులగు, నరకాసురాది శత్రువులను - ప్రబల, భండన, భగ్నులఁగాన్=గొప్పదగు, యుద్ధమునందు, సంహరింపఁ బడినవారినిఁగా - ఒనర్చి = చేయించి - స్వ, ఆశ్రితున్ = తనయొక్క, సేవకుని - నిజ, ఉజ్జ్వల, మహనీయ, శక్తిన్ = తనయొక్క, ప్రకాశమానమును, పూజ్యము నగు, మహిమచేత-తన, సాటిగన్= తనతోడ, సమానునిగ - చేయుటన్ = ఒనరించుటను - తెల్పున్ = తెలియఁజేయుచుండునో - (ఎవ్వఁడు) - తాన్ = తాను - నరక, విభేదిన్ = నరకాసురుని, సంహరించినవాఁడను (నరకమును బోఁగొట్టువాఁడనని ధ్వని) - అంచున్ = అని - భువనంబులన్ = లోకములయందు - అన్నిటన్ = ఎల్లవానియందును - సన్నుతుండు = గొనియాడఁబడువాఁడు. అగున్ = అగుచుండునో - అతఁడు = ఆ - విశ్రుతుఁడు = (వ్యు. విశేషముగఁ దెలియఁబడువాఁడు) పరబ్రహ్మస్వరూపుఁడగు కృష్ణుఁడు-మమ్మున్ = గ్రంథకర్తను, గ్రంథమును జదువువారిని, వినువారిని, ఈ వ్యాయోగమును బ్రవర్తింపఁజేయు నటాదులను, దానిఁ జూచువారిని, వారివారి సంబంధు

లను - వెలయఁగన్ = వర్ధిల్లునట్లు, ప్రసిద్ధి నొందునట్లు, చేయుఁగాత్ = ఒనరించునుగాక.

విశేషవిషయములు: ఈపద్యమున ఆశీర్వచన వస్తునిర్దేశ రూపకములగు మంగళములు దెలుపఁబడుచున్నవి. వస్తునిర్దేశమనఁగా, గ్రంథమందలి కథను క్లుప్తముగాఁ దెలియఁబఱుచుట. పద్యాదియందు "వెలయఁగన్" అను నవ్యయమును దానివెంటనే "చేయుఁగాత్" అను తద్ధర్మక్రియను గూర్చుట వలన నీగ్రంథ మవ్యయముగా నెఱవేఱునని కవి హృదయము. మఱియు వెలయఁగఁజేయుననని సాతత్యమును దెల్పుతద్ధర్మార్థకము నుపయోగించుటచేత మాఖ్యాతిని సతతము నవ్యయముగఁ గుదురుపఱుచుననియుఁ గవి యుద్దేశ్యము కాఁదగును. పద్యాద్యక్షరము కవియొక్క నామము మొదటి యక్షర ముంగూడ 'వె' కారమే యగుటవలన సిద్ధారి చక్రములోని సిద్ధ యోగము వలన నుత్తమోత్తమ ఫలప్రదము.

తాత్పర్యము. సత్యభామచేత బలవంతులైనశత్రులఁ జంపించి యందు వలన స్వాశ్రితు న్నిజోజ్జ్వలమహనీయశక్తిఁ దనసాటిఁగఁ జేయుటఁ దెల్పినట్టియు, నరకవిభేది యని ప్రసిద్ధిఁ జెందినట్టియు శ్రీకృష్ణుఁడు మమ్ము వెలయించుఁగాక. యుద్ధము పేరు చెప్పిననే పాఱిపోయి దాఁగఁదగిన యబల యగు స్త్రీచేత లోకముల కన్నిటికిని భీకరుఁడైయున్న నరకుని జయింపించె ననుటచేత గ్రంథ విరచనమునకు నేఁ జాలకున్నను నిన్నాశ్రయించుటచేత నవ్యవధానముగను మహానిపుణముగను నీవే నెఱవేర్పఁగలవనియు, స్వాశ్రితు న్నిజోజ్జ్వల మహనీయశక్తిఁ దనసాటిగఁ జేయువాఁడను విశేషణ ప్రయోగముచేత నన్ను నీపాటివానిగఁ జేయు మనియుఁ గవిహృదయము నెఱుంగునది.

అలంకారము. ఇందు శ్రీకృష్ణునిఁ దెలియఁజేయు నతఁడను సర్వనామమునకు స్వాశ్రితుం దనసాటిగఁ జేయుట దెల్పు విశ్రుతుఁడని యంత లక్షణమును గనఁబఱుచుటంజేసి యుదాత్తాలంకారము. 2. స్వాశ్రితున్నిజోజ్జ్వలమహనీయశక్తిఁ దన సాటిగఁ జేయువాఁడను సాభిప్రాయ విశేషణము

ప్రయోగించుటవలన పరికరాలంకారము 3. స్వాశ్రితున్ని జోజ్జ్వల మహనీయ శక్తిఁ దనసాటిగఁ జేయుంటఁ దెల్పు ననుటకు జోటిచే బలవదరాతులం బ్రబల భండనభగ్నులఁగా నొనర్చుట యనుకారణము నగపఱుచుటవలన కావ్య లింగాలంకారము. 4. శ్రీకృష్ణుని స్తోత్రము చేయఁ దలఁచి దానిని సుతిరొుక విధముగాఁ జేయక యీగ్రంథమందుఁ దెలుపఁబోవు కథనే యీ పద్యమున సూచించియుండుటచేత ముద్రాలంకారము. కావున నీపద్యము ఉదాత్త, పరికర, కావ్యలింగ, ముద్రాలంకారముల సంకరము. గ్రంథమందలి కథవలన నరకాసురునితోడ సత్యభామ యుద్ధము చేసినట్టే కన్పట్టుచున్న నీపద్యము నందు "జోటిచే బలవదరాతులం బ్రబల భండనభగ్నులఁగా నొనర్చి" యని కవి చెప్పియుంటఁజూడ నాంధ్ర భాగవతమున నున్న కథననుసరించి కవి యీ పద్యమును గూర్చియుండునని తోచుచున్నది. వికృ. శక్తి - సత్తి; యోషిత్ - జోటి; భగ్నము - బన్నము. అర్థ. భువనము - లోకము, నీరు & భవనము = ఇల్లు. చందస్సు. రెండవ పాదమందు జకార సకారములకు యతి సరసవళి. శమస = చఛ జఝ.

[ఆనరకభేదినని] నేన్ = నేను - ఆనరకభేదిన్ - నరకాసురుని సంహరించిన ప్రసిద్ధుఁడగు కృష్ణుని - కానఁగన్ = చూచుటకు - పూనికన్ = పట్టుదలతో - ఆనందతీర్థమునిన్ = ఆనందతీర్థ యతిని - కొల్తున్ = సేవింతును - జానుగన్ = చక్కఁగా - ఆనంద, తీర్థ, సంసేవనమే = ఆనంద, జలస్నానమును, చేయుంటయే - ఆ నరక భేది = ప్రసిద్ధమగు నరకమును పోఁగొట్టునది - కాదె = కాదుగనుకనా.

విశే. నరకభేదిని గనవలయునని, యానందతీర్థమునిని గొల్తు ననియుఁ జెప్పఁబడియుండు నీకవివచనములే యప్పటికాయన ద్వైతిగనే యుండె నని చాటుచున్నవి. ఆనందతీర్థ సంసేవనము — నరకాసురుఁడు చావఁగనే లోకములకెల్ల వానివలని పీడ యంతటితోఁ దీఱెనను సంతోషమువలన నప్పటివారెల్ల నాఁటి వేఁకువనే స్నానము చేసి రఁట. దాని

జ్ఞాపకమునకై యేఁటేఁట నావేఁకువను ముల్లోకములవారు నభ్యంజన స్నానములు చేయుచుండునది యని, అట్లు చేసినవారికిఁ బాపములు పాయు ననియుం గృష్ణుఁడు కట్టడిచేసి యా స్నానమున కానందతీర్థమని పేరుపెట్టె నని పురాణ ప్రసిద్ధము. కావుననే యిప్పటికిని నరకచతుర్దశినాఁటి వేఁకువను విధవలు సన్యాసులుం గూడఁ దలలంటించుకొను వాడుక కలదు. నరకభేది, ఆనందతీర్థ-అను పదములయందలి భేదార్థములవలన శ్లేషాలంకారము. ఆనంద తీర్థ మునిని గొల్చుటకుఁ గారణముగ నానందతీర్థ సంసేవనమే నరకభేది గనుక నని కారణము చెప్పుటచేత కావ్యలింగాలంకారము. కాన నిది శ్లేష కావ్యలింగ సంశ్లిష్టము. కారణమును గనఁబఱచుటవలన నొక యర్థమును సమర్థించినట్లు వర్ణించుట కావ్యలింగ మనఁబడును. చంద. 2-వ పాదమున యతి మువర్ణవిరామము, 4-వ పాదమునందలిది సరసవళి. ము=పు, ఫు, బు, భు.

౧. (ఎవ్వడు) - (మృగమద...బుద్ధిన్) మృగమద = కస్తూరిచేతను, దిగ్ధ=పూయఁబడిన, ముగ్ధతర = మిగులమనోహరమైన, శ్రీ=లక్ష్మీదేవియొక్క, కుచ=స్తనములనియెడి, బుద్ధిన్=తాత్పర్యముతో = (నీల...గతుఁడున్) నీల శైల=నీలాచలముయొక్క, శృంగ=శిఖరములను, గతుఁడున్=పొందినవాఁడు సైతము, ఐ=అయి-వెలింగెడున్=ప్రకాశించునో - ఏనిన్=ఏవిష్ణుదేవునిపూని =పట్టుదలతో-కొల్వఁగన్=సేవించుటకు - (చను...వర్యులు) చనుదెంచినట్టి= వచ్చిన, సురవర్యులు = దేవతాశ్రేష్ఠులగు - శంకర, ముఖ్యులున్ = శివుఁడు, మొదలగువారు సైతము - తదీయ, భూషలన్ = ఆవిష్ణుని, రత్నాభరణములయందు - తత్, ప్రభావమున్=ఆయనయొక్క, మహిమకు - స్ఫుటంబుగన్ = స్పష్టముగ - తెల్పఁగన్ = తెలియఁజేయుటకు - పొల్తురు = ప్రతిబింబింతురో - అతఁడు = అట్టివిష్ణువు - మమ్మున్ - కాచున్ = రక్షించును గాక.

విశే. అలం 1. మృగమద...వెలింగెడును-భ్రాంతిమంతము. (పోల్కిని బట్టి యొకవస్తువును మఱియొకటిగఁ దలఁచినట్లు వర్ణించుట భ్రాంతిమంత

మన:బడును) 2. కాచును...ప్రభావముల్ - ఉదాత్తము. శృంగ గతుడుఁ, శంకరముఖ్యులుఁ - ఈ రెండుపదముల తుదిన కారములును సముచ్చయార్థకములు. మొదటి దానికి నంతటిదూరమునకు సైతము ననియు, రెండవదానికి నట్టి మహాప్రభావసంపన్నులు సైతము ననియు భేదమును దెలియునది. మొదటి పాదమందలి యతి బుపళి.

నాంది - ఆశీర్వచనముతోఁగూడి దేవ బ్రాహ్మణనృపాలాదుల స్తోత్రములను గలిగి యుండు మొదటి పద్యము నాంది యనఁబడును. "ఆశీర్వచన సంయుక్తా స్తుతిర్యస్మాత్ప్రయుజ్యతే, దేవ ద్విజ నృపాదీనాం తస్మా న్నాన్దీతి సంజ్ఞితా॥" స్తోత్రమువలన దేవబ్రాహ్మణనృపాలాదులను నందింపఁజేయు (సంతసపఱచు) నదియని వ్యుత్పత్తి. ఇట్టి నాందిపద్యములకు 8-గాని 12-గాని 18-గాని 22-గాని పదము లుండవలయు నని పూర్వుల నియమము. పదమను శబ్దమునకు పాదమని యర్థముచేసి కాళిదాసాదులు కొందఱు రెండేసి శ్లోకములు చెప్పియున్నారు. ఈ గ్రంథమునందును అదే యభిప్రాయముతో మొదట మూఁడు స్తుతిపద్యములు వ్రాసి 12-పదము లగునట్లు కూర్పఁబడి యుండెనని తోఁచుచున్నది. అట్లు గాకున్నను ప్రథమ పద్యమున 22-పదములు గలవు. సమాస మంతయు నొకటే పదముగ గ్రహింపవలయును. పద్యపాద మని కొందఱు, వాక్యము పద మని కొందఱు, శబ్దమే పద మని కొందఱును బూర్వులే భిన్నాభిప్రాయములు చెంది యుండిరి. కొందఱు మునుపటివారుగూడ పదనియమ మే పనిలే దని కొట్టివేసిరి.

నాంద్యంతమందు = మంగళరూపమగు దేవతాప్రార్థనమైనపిదప -

సూత్రధారుఁడు=నాటకమందలి యేర్పాటులను నడపు నొక పాత్రము.

నాంద్యంతమందు సూత్రధారుఁడు - ఇట్లు వ్రాయుచుండుట పూర్వకాలమునుండియు నాచారమై యున్నది. నాందియను పేరటి ప్రార్థనము

ముగియఁగనే సూత్రధారుఁడు నాటక రంగమునఁ బ్రవేశించి తర్వాత జరుగఁబోవు ప్రకారము కథ నడపు నని కవియభిప్రాయము. సకౌతుకుఁడు = వేడుకతోడఁ గూడినవాఁడు - కనుకనిక = సంభ్రమముతో = తొందరతో - ఔరా = భళిరే = వహవా [ఇది ప్రశంసనార్థకము] - నా,యెదన్ = నామనసును - ఈ, ప్రాభాతిక, భువన, లక్ష్మీ = ఇప్పటి, తెల్లవారు కాలమును దెలియఁజేసెడి, లోకముయొక్క, సౌందర్యము - అలరించు = సంతోషపెట్టు.

౭. (యామ...భంగిన్) యామవతీ = రాత్రియొక్కయుం [వ్యు. యామములు (=జాములు) కలది] + సుధాకరుల = చంద్రునియొక్కయుం, అంచిత = చక్కని, తల్పముభంగిన్ = పఱుపువలె - నింగి = ఆకసమును-(లాక్షా...చందముగాన్) లాక్షా = పాదములకుఁ బూసిన లత్తుకయొక్కయుం - మృదు = కోమలమైన, వీటికా = తాంబూలముయొక్కయుం, రసము + చందముగాన్ = ద్రవము + వలె - అరుణ, అభ్ర, సంఘముల్ = ఎఱ్ఱని, మబ్బులు, చాలును - [శ్రీ...రీతిని] శ్రీ = చక్కదనముతోడ, మహనీయ=పూజ్యములగు, హార=ముత్యాల పేరులయుం, సుమ=పూవులయుం, రీతిన్=విధమున - తారక, వారము=నక్షత్రముల, సమూహమును - అరన్ = ఒప్పుచుండఁగా - [చూర్ణా...వలె] చూర్ణ = (పచ్చకర్పూరపు) పొడితోడ, అమల = నిర్మలముగనున్న, చందనంబువలెన్ = మంచిగంధమువలె - అన్నువ వెన్నెల = లేఁత వెన్నెల - చాలన్ = మిక్కిలిగ - క్రాలెడిన్ = ప్రకాశించుచున్నది.

విశే. ఈపద్యమున రాత్రిని భార్యగను, చంద్రుని భర్తగను గ్రహించి, ఆకాశము ఆభార్యాభర్తలకు పరుపువలెను, ఎఱ్ఱమబ్బులు వారి పాదాలలత్తుక తాంబూలరసములవలెను, నక్షత్రములు వారి ముత్యాలహారములు మల్లెపూల పేరులువలెను, వెన్నెల వారి కర్పూరగంధపుఁ బూఁతలవలెను గన్ప

ట్టునని వర్ణించియున్నాఁడు. అలం. ఉపమ. రూ. లాక్ష=రాక్ష. లాక్ష, ప్ర. లక్క, వి.

3. చీఁకటి రక్కసుండు = చీఁకటి యనెడి రాక్షసుఁడు, తాన్ = తాను - హరినిన్ = సూర్యుఁ డనియెడి విష్ణుని - కాంచి = చూచి - భీతిన్ = భయముచేతను - దిశా భాగ ఆభోగ గుహా స్థలిన్ = దిక్కుల యొక్క ఖండములగు విశాలములైన గుహలయందలి ప్రదేశములందు - దాఁగన్ = చాటుపడియుండఁగా - విహగ ఆళి = పక్షి సమూహము - తత్ భట స్తోమము + అట్లే = ఆచీఁకటిరక్కసునియొక్క సేవక సమూహము + వలె - దెసలన్ = దిక్కులయందు - ఆర్వన్ = కూయుచుండఁగా - (మఱి) - ఎగంగాన్ = ఎగిరిపోవుచుండఁగా - ఆర్వన్ + ఎగంగాన్ = అఱచుచు + పోవుచుండఁగా ("విహగా విద్రవంతి ధ్వనంతః" అని మూలము) - ఖ ఆజి భువిన్ = ఆకసమనెడి యుద్ధ రంగమునందు - భ్రష్ట ఉద్యత్ పతాక ఆళి హార ఓఘంబు + అట్టులన్ = కొట్టివేయఁబడిన ప్రకాశమానములగు జండాలయొక్క సమూహము ముత్యాల సరముల యొక్క సమూహమును + వలె - మేఘ తతి + తార అనీకముల్ = మబ్బుల చాలును + నక్షత్రముల సమూహమును - తూలన్ = చెదరిపోవుచుండఁగా - క్రాలఁగన్ = మెఱయుచుండఁగా.

దీనికిఁ బైపద్యముతో నన్వయము కాననే యీరెండుపద్యములుం జేరి యుగ్మక మనఁబడును. ఇవి రెండును సూర్యోదయవర్ణనమును దెల్పుచున్నవి. తా. విష్ణుమూర్తినిఁ జూచినపుడు రాక్షసుఁడు దాఁగు నట్లె సూర్యుని జూడఁగనే చీఁకటి దిక్కులయందలి పెద్దపెద్ద గుహలలో దాఁగెను. తమ యజమానునిఁ గానక యేడ్చుచు నందఱు నన్ని దిక్కులకుఁ జెదరి పరుగెత్తుచుండు నాచీఁకటిరక్కసుని భటులు కాఁబోలు ననిపించునట్లు పక్షు లన్నియుఁ గూయుచుఁ దమగూఁడులు విడిచి తల కొక దిక్కుగ నెగిరి పోవుచుండెను. యుద్ధ భూమియందు శాత్రవులచేతఁ దెగఁగొట్టఁబడిన జండా

గుడ్డలు చిందరవందరగ నన్ని దిక్కులయందును బడుచుండునట్లె మబ్బు లాకస మను యుద్ధభూమియందు నన్నిదిక్కులను జెదరి పడుచుండెను. యుద్ధ భూమియందుఁ బగతురయొక్క బాణములచేతఁ ద్రుంపఁబడిన హారములలోని ముత్యములందముచెడి యొూమడ నొకటియుం నంగట నొకటియుంఁ బడియుండు నట్లె యాకసమున నక్షత్రములు ప్రకాశము దప్పి యచట నొకటియుం నచ్చట నొక్కటియుంఁ గాన్పించుచుండెను. రూ. దాఁగు - డాఁగు; విహా గము - విహంగము, విహంగమము, ప్ర. రాక్షసుఁడు-వి. రక్కసుఁడు; దిశ- దెస ; భట - బంటు. అర్థభేదము. ఆళి=సమూహము, ఆళి=తుమ్మెద, తెలు. నానా. అనీకము-సమూహము, సేన యుద్ధము అలం. రూపక, శ్లేష, ఉత్ప్రే క్షాసంకరము. ఛం. రెండవపాదమున భకారమునకు వకారమునకును అభేద వర్గయతి. వ = పఫబభ.

౪. రే, ఱేఁడు = రాత్రికి రాజగుచంద్రుఁడు - వ్రాలు, గొడుగు, వలెన్ = పడుచుండెడు, ఛత్రము, గలిని - లంబమాన, దీన, బింబుఁడు = వ్రేలాడుచున్న, కాంతిపోయిన, మండలము గలవాఁడు - క్రాలెడున్ = ప్రకాశించుచుండెడును - సదాగతి = గాలి - తొలంత, సంజన్ = ప్రాతః కాలమందలి సంధ్యాసమయమున - హరి, గెలుపున్ = విష్ణువనెడి సూర్యునియొక్క, జయమును - తెలుపు, ఆటులన్ = ఎఱింగించు విధమున- బొలయన్ = అంతటను వ్యాపించుటకు - నిగిడెన్ = విజృంభించెను.

వ్యు. సదాగతి - సదా = ఎల్లప్పుడును + గతి = జీవనోపాయమై యుండువాఁడు. సంధ్య - వి సంజ. అలం. ఉత్ప్రేక్ష.

ప్రాచిన్ = తూర్పు దిక్కును-సాశ్చర్యండగుచున్ = అచ్చెరువుతో.

౫. ఉదయ, శిఖరిశిఖర, పద, తరుణ, అరుణ, కిరణ, మంజరి=తూర్పు, కొండయొక్క, కొమ్మయొక్క, ప్రదేశమునందలి, లేఁతవియుం, ఎఱ్ఱనివియుం నగు, కాంతులయొక్క, సమూహము - ఇందున్ = ఇచ్చట - చెలువు =

అంపము - మిగులన్ = అతిశయించునట్లు - దినకరునియొక్క, స్యందన, అశ్వ, చారు, చామర, భ్రాంతిని = సూర్యుని, రథపు, గుఱ్ఱములయొక్క, చక్రాని, వింజామరలనియెడు, భ్రమమును-చేయుచున్నది = కలిగించుచున్నది.

అలం. భ్రాంతిమంతము; శిఖిశిఖరి, తరుణారుణకిరణ - వృత్త్యను ప్రాసములు.

వెండియున్ = మరల - విలోకించి = చూచి - భగవంతుండు = దేవుడును-భక్త, జన, శ్రేయః, కరుండు = ఆశ్రితులగు, నరులకు, మేలును, కలుగఁజేయువాఁడు నగు - భాస్కరుండు = సూర్యుఁడు - ఉదయించెం గదా = పొడిచెఁగదా - ఒండొక, కాముక, పరిపాటిన్ = ఒకానొక, జారుని, విధమును - పాటించుచున్న వాఁడు = పొందుచున్నాఁడు - కాముక పరిపాటిం బాటించుచున్నవాఁడు = విటునివలె నుండెను.

ఉ. (ఈ పద్యమునకు నొకానొక శృంగారనాయకుని పరముగ నొక టియు సూర్యుని పరముగ నింకొకటియు రెండర్థములు గన్పట్టెడును). తరణి= సూర్యుఁ డనియెడి నాయకుఁడు - నిశీథినిన్ = రాత్రిని - ఎందేన్ = ఎచ్చటినో - పుచ్చి = కడపి - ఎందేఁబుచ్చి = [ప్రస్తుతమునఁ గన్పట్టు పద్మినీ జాతి నాయికకడకు రాక] మఱియొక చోటఁగడపి - క్రిందు, డొ, జీవ నమున్=1. (మగఁడు తను నొల్లక యన్యకాంతయం దాసక్తుఁ డగుటచేత) తక్కువగఁ జూడఁబడిన, బ్రతుకును [ఇది స్త్రీపరము] 2. క్రిందిభాగమున నున్న, నీటిని - ఏవగించి = ఏ. హేయపడి = అసహ్యించుకొని - తుహిన, క్షీర, అశ్రు, పాతంబుతోడన్ = 1. మంచువంటి, నీరగు, కన్నీటిని, విడుచుచు [స్త్రీపరము] 2. మంచు, నీరనెడు, కన్నీటిని, కార్చుచుండుట చేత - దీన, ఆనన, లక్ష్మి, యై = చిన్నబోయిన, ముఖ, వికాసము కలదియై. గళిత, రోలంబ, ఆళి, వాక్, జాల = 1. ముడియూడ విరియఁ జిమ్మఁగొని యున్న, తుమ్మెదల, సమూహామువంటి కురులతోఁ గూడిన, (దుఃఖమును

దెలుపు) మాటలయొక్క, సమూహముకలది [స్త్రీ.] (పద్మములనుండి) బయలుదేరుచున్న, తుమ్మెదల, సమూహములయొక్క, ఝుంకారములనెడి వాక్యములయొక్క, సమూహము కలది - కాన్ = అగుటచేత - తాన్ = ఆ సూర్యుఁడనెడి నాయకుఁడు రాగేతుండు నై = అనురాగమును బొందినవాఁడు సైతమునై [నాయకుని పరము] 2. ఎఱుపునుబొంది [సూర్యపరము] (ఇచటనున్న సముచ్చయము 'తాను' అను పదమునకుఁ దరువాత నుండి 'తానును రాగేతుండై' యని వచనశైలి) - పాద, ఆప్తిచేన్ = 1. కాళుల మీఁద పడుటచేతను (నాయకపరము) 2. కిరణములను, ప్రసరింపఁ జేయుట చేత - సాల్పొప్పన్=చక్కఁగా - పద్మినికిన్=తామరతీఁగెయనియెడి పద్మినీజాతిస్త్రీకి - వెండియున్=తిరిగి - ప్రియ, రీతిన్=హితమగు, విధమును - పొందించున్=కలుగఁజేయును.

అలం. సమాసోక్తి. ఒకానొకప్రస్తుతవిషయమునుగూర్చి చెప్పుచు దానివలన నప్రకృతమైన మఱియొక విషయముగూడ మనసునకుఁ దోఁచునట్లు చేయువర్ణనము సమాసోక్తినాఁబడు - ఇచట సూర్యోదయమునుగూర్చి చెప్పుచు నాయకుని పరముగఁగూడ నర్థము తోఁచునట్లు వర్ణింపఁబడుచున్నది.

2. పగలు = పగటికాలమునందు - ఎండలన్ = ఎండలచేత-మిగులంగాన్=అధికముగా-బడలి = అలసి-శ్యామీభూతము=నల్లబాఱినది-ఐనట్టి, దేవగలి. ఈద్యల్, వని = అగు, వేల్పుత్రోవయగు నాకస మనియెడి, ఒప్పుచున్న, అడవి-తాతచేతన్ = ప్ర. ధాతచేతన్, బ్రహ్మదేవునిచేతను - రచియింపంబడ్డ, నిట్, ధ్వాంత, ధూపగణంబున్=వేయఁబడిన, రాత్రియందలి, చీఁకటియను, ధూపముయొక్క, సమూహమును - (అకాలమందుఁ బుష్పఫలాదులు కావలసినచోఁ గొన్నికొన్ని వృక్షములకుఁ గొన్నియోషధులు పొగ వేయుచుండుట దోహదవిశేషము) - కనినప్పుడే=పొందినతోడనే-ధ, కుసుమ, ఆస్తఁబు = నక్షత్రములనియెడి, పూవులను, పొఁడినది - ఈ, అజ్జున్ =

ఈ, సమయమున - స్నిగ్ధ, ఇనుచేక్ = నిద్దమైన, సూర్యునిచేత - సత్, ఫలితంబు=చక్కని, పండుగలదియు - అంశులక్=(ఆసూర్యుని) కిరణములవలన-పల్లవితము = చిగిర్చినదియునై-నెగడెక్ = ఒప్పెను.

తా., పగటియెండలకు మిగుల పడఁబడి నల్లనైయున్న యాకసమనియెడు వనమును బుష్పఫలములు గలదానిగాఁ జేయఁ దలఁచి బ్రహ్మ యనెడి దోహదకారుఁడు రాత్రికాలమందలి చీఁకటి యను పొగ వేయఁగా వెంటనే నక్షత్రము లనుపూవులు పూచెను. తెల్లవారుసరికి సూర్యుఁడనెడు పండుపండి సూర్యకిరణములనియెడి చిగురులు వైచెను. అలం. రూపకక్రమాలంకారసంకరము.

అభిమత, ఫల, లాభ, అర్థము=కోరిన, ప్రయోజనముయొక్క, సిద్ధి, కొఱకు - భానుమంతు, సమ్ముఖమ్మునక్=సూర్యుని, ఎదుటను.

ఉ. [తమః...త్రయిక్] తమః=చీఁకటియనెడి, కర్దమ=బురదతోడ, భర=నిండియున్నట్టియు, దుర్దమ=అణఁపశక్యముగానట్టియు - వారిరాశిక్ = (రాత్రియనెడి) సముద్రమున - పతిత=పడియున్నట్టియు, విచేష్టా, ఆతుర = చేష్టలు తప్పుటచేత, బాధనొందునట్టియు, లోకత్రయిక్ = మూఁడులోకములను దీర్ఘ, స్థిర, రశ్ములక్ = (వేసవికాలమగుటచేత) ఎక్కువకాలముండునట్టియు, నిలుకడయైనట్టియు, కిరణములనియెడి 2. (తాడుగుగను, దృఢముగనుండు, త్రాళ్లచేతను) - ఉద్ధరించు=1. రక్షించునట్టి; 2. (సముద్రమునుండి) లేవనెత్తునట్టి - దివస, కరునకుక్=పగటిని, కలుగఁజేయు సూర్యునికి - ఎరఁగుదుక్=నమస్కరింతును.

సాదరంబుగక్=గౌరవముతో - అభివాదనంబు=నమస్కారము-ఆలోకించి=చూచి - సహర్షంబుగక్=సంతోషముతో.

౯. కాలాభ్రి, ద్విప, పాకలంబు = నల్లని మేఘము లనెడి, యేనుఁగు లకు, గాలి తెగులు-మఱి=మఱియును-కేకా, వేద, దర్శంబు=నెమలి కూఁత లనెడు, వేదనములకు, అమావాస్య - జంబాల, అంధః, కతకంబు = బురద, నీటికి, చిల్లగింజ-సోమ, మణికిన్=చంద్రుఁడనెడు, రత్నమునకు - బల్సాన = గొప్పసాన-నారాయణున్ = సముద్రశాయియగు విష్ణుదేవుని - లీలన్=విలాస ముతో - మేల్కొలుపన్ = యోగనిద్రనుండి లేపుటకు - వలంతి = శక్తిఁ గలది - నళినీ, శ్లిష్యల్, మరాళ, ఆళియై=తామర కొలఁకులతోడ, కూడు కొన్న, హంసముల, సమూహములను గలదియై - ఒందుకాలంబు = ఒకానొక కాలము (శరదృతువు) - కాశ, సురభి, క్రాంతంబున్ = టెల్లుపూల, వాస నచే, వ్యాప్తమైన-ఎంతే, రతిన్=మిక్కిలి, కుతూహలమును-ఒనరించున్ = చేయును.

౧౦. శరత్, మంత్రియౌన్=శరదృతువనియెడి, (మన్మథుని) ప్రధా నియు - వర, ఫుంద్రేఖు, శరాసనంబులన్ = శ్రేష్ఠమైన, ఎఱ్ఱచెఱకనియెడి, ధనుస్సులను - భాస్వత్, పద్మ, నీలోత్పల, ఉత్కర, బాణ, ఓఘమున్ = ప్రకాశమానములగు, తామరలయొక్కయు, నల్లగలువలయొక్కయు, సమూ హము లనియెడి, అమ్ముల, సమూహమును - శారద, ఆప్త, మధు, మత్త, స్పర్శన, ఇభంబులన్ = ఏడాకులయరఁటులను, పొందిన, మకరందమువలన మదించిన, గాలియనెడి, ఏనుఁగులను - శర, పువ్వు, ఉత్థ, రజః, ధ్వజం బులన్ - టెల్లు, పూవులయందు, పుట్టిన, పరాగ మనియెడి, టెక్కెములను - హంస, వ్యూహమున్ = అంచలనియెడి, సైన్యమును-కూర్చుచున్ = కలుగఁ జేయుచు - స్మర, రాజ, ఉత్తమ, జైత్ర, యాత్ర=మన్మథుఁడనెడు, రాజ, శ్రేష్ఠునియొక్క, యుద్ధ, యాత్రను - దెసలన్-దిక్కులయందు - చాటున్ = చాటించును = తండోరావేయును. అలం. రూపకము. విశే. ఇచ్చటి తద్ధర్మార్థ కము తాచ్ఛీల్యవర్తమానకాలములం దెలుపుచున్నది.

౧౧. (శారద...వాహముల్) శారద = ఏడాకులయరఁటి పూవుల యొక్క, గుచ్ఛ = గుత్తులయందు, సంభృత = నిండియున్న, సుసౌరభ = చక్కని పరిమళమునందు, లుబ్ధ=విశేషాసక్తి కలిగియుండు, విముగ్ధ=మిక్కిలి చక్కని, పుష్పలిట్ = తుమ్మెదల, వార = సమూహముయొక్క, విహార = క్రీడయొక్క, చారుతర = మిక్కిలి చక్కని, వైభవ = సంపత్తుతోఁగూడిన, మంథర = మెల్లగాఁబోవుసట్టి, గంధవాహముల్ = గాడ్పులు - (వర...సంపదల్) = శ్రేష్ఠమైన, శాలి = సస్యవరి, వన = చేలయొక్క, ఆళి = సమూహముయొక్క, విలాస = శృంగారమునందు, లాలస = ఆసక్తిగల, స్ఫార = వృద్ధినొందుచున్న, భుజంగ పుంగవ = సర్ప, శ్రేష్ఠములచేత, విభావిత = ఇచ్ఛగింపఁబడు, శోభన = మనోహరమైన, లాభ = ప్రయోజనములనెడి సంపదల్ = ఐశ్వర్యములను - సారెకున్ = మాటిమాటికిని - సంఘటించున్ = కలుగఁజేయును. (ఇది 'సంఘటిల్లున్' అను క్రియయొక్క ప్రేరణ రూపము.)

సమస్త, ఆశ్రిత, అభీష్ట, ఫల, ప్రదాయకుండును = ఎల్ల, సేవకులయం, కోర్కులయొక్క, ప్రయోజనములను, దయచేయుం వాఁడును - నిఖిల, వేద, ఆళి, ముక్తావళీ, నాయకుండును - ఎల్ల, ప్రాఁజదువుల, సమూహమనియెడి, ముత్యాలహారమునకు, పతకమువంటివాఁడును - రమా, ఆనన, రాజీవ, దివస నాయకుండును = లక్ష్మియొక్క, ముఖమనియెడి, పద్మమునకు, సూర్యుని వంటివాఁడును - భగవత్, జగన్నాయకుని, శారద, ఉత్సవమున్ = భగవానుఁడగు, జగన్నాథస్వామియొక్క, శరత్కాలపు, పండుగును - సమాలోకింపన్ = చక్కగాఁ జూచుటకు - సముత్సుకులై = మిగుల వేడుకపడి - సకల, దిశా, సమాగతులై = ఎల్ల, దిక్కులనుండి, వచ్చి - సంఘీభవించి = గుంపుగూడి - సన్నుత, సమున్నత, సభాస్తారులు = కొనియాడఁబడు, మిగుల

శ్రేష్ఠులగు, సభికులు - సమస్త, శాస్త్ర, పారీణులు = ఎల్ల, చదువులయందును, ఆరితేఱినవారు - రసికతా, ధురీణులు = శృంగారాదిరసములను దెలియుటచేత, ప్రకాశించువారు - గుణ, సమ్మదుల, సమ్ముఖమ్మునకున్ = శుభలక్షణములతో, ఒప్పువారి, యెదుటికి-సత్వరంబుగన్ = వేగముగా - ఉత్తమంబు = శ్రేష్ఠమైనది - రూపకంబు=దృశ్యప్రబంధమును - అభినయించి = ఆడి - విన్నపంబు=విజ్ఞాపనము=మనవి - చెన్నుమిగులన్ = ఒప్పుమీఱునట్లు - సార్థకంబుగాన్ = అన్వర్థమగునట్లు = అర్థము ననుసరించి, యుండునట్లు = సఫలమగునట్లు - కడఁగి=పూనుకొని-రంగత్, ఉత్తుంగ, తరంగ, మాలా, జాలంబు = చలించుచుండెడి, ఎత్తైన, కెరటముల, వరుసల, సమూహములుగలది - లవణ, అర్ణవ, కూలంబునన్ = ఉప్పు, సముద్రపు, ఒడ్డున - శునాసీర నీల రత్నరాశి= ఇంద్ర, నీల, మాణిక్యముల, కుప్ప - ఇన్నీలశైలంబు = ఈనీలగిరి - భాసిల్లుచున్నది = ప్రకాశించుచున్నది - పొంకము=సొగసు - ఇయ్యవసరంబునన్ = ఇపుడు.

౧౨. ఇరు, ప్రక్కలన్ = రెండు, వైపులను - వర, చంపక, తరు, వన, పంక్తులన్ = శ్రేష్ఠములగు, సంపెంగ, చెట్ల, తోఁపులయొక్క, చాలులును - తుహిన, ధవళ, శిఖరముఁన్ = మంచువలన, తెల్లఁబడియున్న, శృంగమును - పరగఁగన్ = ఒప్పుచుండుటచేత - కనక, గరుత్ + సిత శిరుఁడు = బంగరు, ఱెక్కలును + తెల్ల, తలయుఁ గలవాఁడు - చెలువు = అందమును - ఇది = ఈనీలగిరి. అలం. ఉపమ. చంపకతరువనపంక్తులు ఱెక్కలకును, తుహినధవళ శిఖరము తలకును బోల్పఁబడియున్నవి.

వలను=ప్రక్కను - తిలకించి = చూచి-హో=భళీ-అస్మత్, విధేయము= నాకు, వశమైయుండునదియగు - భాగధేయము = భాగ్యము = అదృష్టము.

౧౩. ఈజగన్నాయకు, దయా, ఆర్ద్ర, వీక్షణములన్=ఈజగన్నాథ స్వామియొక్క, కరుణారసమువలన, చల్లనైయున్న, చూపులవలన - జాను మీఱీ=ఒప్పారి - సు, శీతల, ఛాయము=చక్కని, చల్లని, నీడగలది - వటము, కడన్ = మఱ్ఱి, చెంతను - అఖిల, వినుతులు = ఎల్లవారిచేతను, కొనియాడఁబడువారు - గుణ, రతులు=శుభలక్షణములయందు, ఆసక్తిగలవారు - అమల, మతులు=నిష్కళంకములగు, బుద్ధులుగలవారు.

ఎంతయున్=మిక్కిలి - శ్రేయః, అంతరాయంబు=మేలునకు, ఆటంకమును కలుగఁజేయునది-[నేపథ్య, అభిముఖంబు = తెర, వంకను - అవలోకించి=చూచి] - ఆర్యా - ఇంద = ఇదిగో - అటకత్తె = నటి - అయ్య = తమరు - ఓలగమునన్=సభయందు - మనః, రంజనముకన్నన్ = ఉల్లములను, ఉల్లసింపఁజేయుటకంటె - (ఇతరమైనది). హృదయ, అనురంజనము = మనసును, సంతోషపఱుచుట - చందము = విధము.

౧౪. క్షితి, ఆదితేయుండు=పుడమి, వేల్పు=బ్రాహ్మణుఁడు-ఒకండు = ఒకానొకఁడు - సర్వేశ్వరుఁడు-అనన్=అను పేరితో, గేయుండు=పొగడఁబడినవాఁడు - ఆ, ఆర్య, ఈడ్యుఁడు = ఆల్ల, పండితులచే, పొగడఁబడినవాఁడగు సర్వేశ్వరుఁడు - వారణాసి (అను) - కులమందున్ = వంశమున - ఆవిర్భవించెన్ = పుట్టెను - శ్రీ యుక్తుండు = సంపదతో, కూడినవాఁడు - అగు, ధర్మసూరిన్=ఐన, ధర్మసూరియనువానిని - కనెను - ఇతఁడే=ఈధర్మసూరియే - నరక, ధ్వంస, అహ్వయంబు = నరకాసుర, విజయము, అను పేరుగల - రస, ఉజ్జ్వలంబు=రసములతో, ప్రకాశించునదియగు - నూతన, వ్యాయోగంబు=క్రొత్త, వ్యాయోగమును - ఇంపుగన్=చక్కఁగా-చేసెన్ = రచియించెను.

అభినయించుటచేతన్ = ఆడుటవలన - సంతోషణీయులు=సంతసింపఁదగినవారు - అనలిమాత్ర, రమణీయంబు=కొంచెము, సొగసగునది - ఎమ్మా

డిక్కన్=ఏవిధముగ - వేడ్కఁ గొలుపునదియున్ = సంతోషపెట్టునదియు - కొనియాడన్=పొగడుటకు - ఏ, రమణీయ, గుణ, లేశముచేతన్=ఎట్టి, చక్కని, గుణములయొక్క, సూక్ష్మములవలన = సుగుణము కొంచియమున్నను - పర, ప్రకృతిన్ = ఇతరుల, స్వభావమును,

౧౫. శశి=చంద్రుఁడు - దోషాకరుఁడు = 1. రాత్రిని జేయువాఁడు (అని యర్థము) తప్పిదములు చేయువాఁడు (అని ధ్వని) - ఐనన్ = ఐనప్పటికిని - సుధాకరతన్=అమృతమును గలుగఁజేయువాఁడగుటచేత - అవనిన్ = భూమియందు - బుధులచేన్=బుధుఁడు మొదలగు గ్రహములచేత (నని యర్థము) పండితులచేత (నని ధ్వని) శ్లాఘ్యుఁడు = మెచ్చుకొనఁదగినవాఁడు-ఔను - అటులన్=అవిధముగా-జడ, జాత, పంకజాత, తతులచేన్ = నీటియందు, పుట్టిన, పద్మముల, సమూహములచేత (అని యర్థము) తెలివితక్కువతనముతో పుట్టిన, పాపాత్ముల, సమూహముచేత (అని ధ్వని) - జానుగన్ = చక్కగా - కానేరఁడు = మెచ్చుకొనఁబడఁడు.

తా. చంద్రుఁడు ప్రసిద్ధముగ దోషాకరుఁడేయైనను వానియందుఁ గల, గుణలేశమగు సుధాకరత్వమునుబట్టి బుధులు వానిఁబొగడుదురు, సుధాకరత్వమును లక్ష్యము నేయక దోషాకరత్వమునే ప్రధానముచేసి జడజాతులు వానిఁ దెగడుదురు. చంద్రుఁడు వెలుఁగుచుండునపుడు బుధాది గ్రహములు మిగుల తేజోవంతములై ప్రకాశించుచుంటయుఁ దామరలు ముడుచుకొనిపోవుటయుఁ బ్రసిద్ధము. అట్లే సజ్జనులు చంద్రునిఁజూచి యానందించుచుంటయు జడత్వముగల విటులు వానిఁ గని నిందించుచుండుటయును బ్రఖ్యాతము. అలం. శ్లేష. రూ. జలము - జడము.

సుధాకరత్వము, చందమునన్ = అమృతమును కలుగజేయుంట, వలె - గోనము=గుణము - కమనీయము=మనోహరమైనది - (సుధారస...శిరోమణి)

సుధారస = అమృతసారమును, నిష్యంది=స్రవించునదియు=కురియునదియు - నిఖిల=ఎల్ల, తమః = పాపములనెడి చీకటులకు, పరిపంథి = విరోధియైనది, యు = పోఁగొట్టునదియు నగు, నరహరియొక్క = కృష్ణునియొక్క, నరకరాక్షస = నరకాసురునియొక్క, నాశన = సంహారముయొక్క, ఉదాహరణ = దృష్టాంతపు, ఆకార = రూపమగు, గుణ = సుగుణములలో, శిరోమణి = మేటియైనది - ఇక్కరణిన్ = ఈపైనచెప్పిన విధమున - స్వ, కావ్యంబు = తన (ధర్మసూరి)చేత, రచింపఁబడినది - వాకొనంబడియెన్ = చెప్పఁబడెను.

౧౬. దోషయుక్తములు=తప్పులతోఁగూడినవి యగు - నాపలుకులు-పంకజసమానునిచేతన్ = బురదయందుఁబుట్టిన పద్మముతో సమానుఁడనెడి పాపమందుఁ బుట్టిన దుర్మార్గుఁడగు - మందునిచేతన్ = తెలివి తక్కువవాని చేత - వినిందితంబులైనన్ = దూషింపఁబడినను - విష్ణుపదము = ఆకసమని యెడి విష్ణుమూర్తియొక్క పాదమును - అందుటన్ = పొందియుండుటచేత-అబ్జ, లసత్, కలలు + అట్ల = చంద్రుని, ప్రకాశమానములగు కళల + వలె - ఎందున్ = ప్రతిస్థలమందును - బుధ, వందితంబులై=బుధాదిగ్రహము లను పెద్దలచేతను, కొనియాడఁబడి - తగున్=ఒప్పును - ఆర్యులు = పూజ్యులగు పెద్దలు-గుణంబు=సద్గుణము - లవంబైనన్=కొంచెమైనను - నెట్టనన్= అనివార్యముగ - ఘనంబుగన్ = గొప్పదానినివలె - కందురుగాదె=గ్రహించుచుండుట యొఱుఁగము కనుకనా!

తా. పద్మము బురదయందుఁ బుట్టుటచేత మందమతియై చంద్రకలలను రాత్రి వికసించుచుండునని నిందించి ముకుళించుకొనిపోవు చున్నను ఆ చంద్రకళలాకసమున నుంటచేత బుధాదిగ్రహము లెట్లు పొగడుచుండునో యదేవిధమున దుర్మతులు పాపస్వభావు లగుటచేత మందమతులై నా పలుకులందుఁ దప్పులు గలవని నిందించి ముఖములు మాడ్చినను మాడ్చుకొనవచ్చుంగాని యీ నాపలుకులు విష్ణుమూర్తియొక్క పాదము లను గీర్తిం

చునవియగుటచేత సజ్జనులు వానినిఁ బొగడుచునే యుందురు. సజ్జనులు కొంచెము మేలునైనను గొప్పగఁ బొగడుచుండుటయే దీనికి దృష్టాంతము. అలం. ఉపమాక్షేపార్థాంతరన్యాసాలంకారసంకరము.

[ప్రకృతి...భాసురుండు] ప్రకృతి = స్వభావసిద్ధముగ, కుటిల= వంకరయగు, తర్క = ఊహలచేత, కర్కశ = కఠోరములగు, ఆలాప = మాటలయొక్క, విలాస = అందముతోడ, భాసురు = ఒప్పువాఁడు - ధర్మమనీషి, భాషణములు = ధర్మసూరియొక్క, పలుకులు - అమృత, రస, మాధురీ, ధురీణంబులు = సుధా, సారముయొక్క మాధుర్యముతో, ఒప్పునవి - పరఁగుక్ = ఒప్పును.

౧౭. తర్కమునక్ = ఊహయందు - కర్కశభావముక్=కఠినత్వమును - కాంచినదైనక్ = పొందినప్పటికిని - కవిమణి, ప్రపచః, తతి=కవిశ్రేష్ఠుని, వాక్య, సమూహము - కావ్య, పద్ధతిక్ = గ్రంథ, ధోరణియందు - మాధురిక్=మాధుర్యమును - నించుక్ = నిండించును - ఏమిరింత = ఇదియొక యద్భుతమె కాదు - (ఏల యనఁగా)-ఖగ, అంశు, పాళియుంక్= సూర్యుని, కిరణముల, సమూహమునైతము - గ్రీష్మ, అంచిత, కాలమందుక్ = వేసవితో, ఒప్పు, సమయమున - మహాత్, ఖరతక్ = మిగుల, చుఱుకుఁదనమును - కనినట్టి దయ్యుక్ = పొందియుం - వర్ష, అంచిత, దిష్టమందుక్ = వర్షములతో, ఒప్పు, సమయమున - అభినవ, అమృతము = క్రొత్త, సుధారసమును. ఈదె = కలుగజేయుచుండుట లేదుగనుకనా. అలం. దీపకము.

కవి, రత్న, విశ్రుతుఁడు = కవి, శ్రేష్ఠుఁడును, ప్రసిద్ధిఁగాంచినవాఁడును - సత్, క్షిత్యాదితేయుండు = యోగ్యుఁడగు, పుడమి వేల్పును [బ్రాహ్మణుఁడును] - కొక్కొండ, కుల, అబ్ధి, చంద్రుఁడు = కొక్కొండ, వంశమనెడి, సముద్రమునకు, చంద్రునివంటివాఁడునగు - శ్రీ, వేంకటరత్న, నామ

షుఁడు, = శోభాయుక్తుఁడగు, వేంకటరత్న మనియెడి, పేరుగలయాతఁడు - వేడ్కన్ = సంతోషముతో - తగంగాన్ = ఒప్పునట్లు - సత్, పూజ్యంబు = మంచివారిచే, పూజింపఁదగినదియు - ధర్మ్య, విద్వత్, కృతంబున్ = ధర్మ్య, సూరిచే, రచింపబడినదియు నగు - వ్యాయోగమును - తెనిఁగించెను - ఇది = ఈ - నరక, ధ్వంస, అభిధంబు - నరక, విజయమను, పేరుగల గ్రంథము - అవనజాక్షంబు = పద్మనేత్రుఁడగు విష్ణుం డుండువఱకును - ఎంతయున్ = మిక్కిలి - అలరున్ = ప్రసిద్ధిఁజెందును గాక.

ఈ పద్యమునఁ గృతికర్తయొక్క విశేషణములలో రత్నవిశ్రుతుఁడు, ఆదితేయుఁడు, చంద్రుఁడునని వాడఁబడి యున్నవి. రత్నములం దగ్నిప్రభలుంట ప్రసిద్ధము. సూర్యచంద్రులు తేజోవంతు లగుట సిద్ధము. సూర్యచంద్రాగ్నిస్వరూపుఁడు చేసినకావ్యము గావున నాచంద్రార్క వైశ్వానరముగ వర్ధిల్లుచుండ వలయు నని ధ్వని. వనజాక్షుని విజయము వనజాక్షుఁ డుండువఱకు నుంట వింతగాదు కావున నీ నరకాసుర విజయ వ్యాయోగ మావనజాక్షం బలరారుఁగాక యని ధ్వని.

[పద్యమున కవి] హృద్యంబుగన్ = మనోహరముగా, ఆద్యకృతిన్ = మూలగ్రంథమును, అర్హులు = తగినవారు. [ఆంధ్రముననని] ఇది = ఈగ్రంథము, రూపకాద్యము = దృశ్యాంధ్రప్రబంధములలో మొదటిది, పాత్రతన్ = యోగ్యతను, రసికులు = రసజ్ఞులు, ఈకృతి = ఈనరకాసురవిజయ వ్యాయోగము, హర్యనుగ్రహముకలిమిన్ = శ్రీకృష్ణభగవదనుగ్రహము గలిగియుండుటచే, సత్యభామయటంచున్ = సత్యభామవంటి దని, ఎంచి = తలంచి, సంతసిలరె = సంతసిల్లరా? సంతోషింతు రనుట.

౧౮. ఈ, హరి=ఇచటఁ గన్పించుచున్న, సూర్యుఁడు-ఘన, తమః, సంఘ, సంఘస్నముల్ = మేఘములయొక్కయు, చీఁకటులయొక్కయు, సమూహమనియెడి, కప్పును - మునుకొని = ముందుపడి=ఎదుర్కొని - హరి, ఆశన్ =

ఇంద్రుని, దెసయగు తూర్పును - ప్రసన్నమును=నిర్మలమైన దానినిగ - చేయుచుఁ - ఇపుడు - ఘూని - ఎసకము=సంతోషము - ఎసఁగఁ=ఒప్పునట్లు - ఆటను - కానఁ=చూచుటకు - తివిరి = వేడ్కఁజెంది - మనలను - వేగిర - పెట్టుచుఁ - మలయుఁ=తిరుగుచున్నాఁడు - కంటే=చూచితివిగదా.

నానా. ఘన = మేఘము, గొప్ప. తమము = చీఁకటి, పాపము. హరి=సూర్యుఁడు, ఇంద్రుఁడు, విష్ణువు, సింహము, కప్ప మొ. తివురు=కుతూహల పడు, ప్రయత్నించు, వేగిరపడు; మలయు=తిరుగు, యత్నించు=వ్యాపించు, ఉద్రేకించు. ఎసఁగు, క్రి. ఎసకము. అశ, వి. అస. అలం. ఉత్ప్రేక్ష. నేపథ్యమునఁ తెరలో.

౧౯. వేల్పు, ఱేఁడ=సుర, రాజ వగు నోయి దేవేంద్రా - సూడువలని, భీతిఁ - పగవానిమూలమునం గలిగిన, భయమును - వీడు=వదలివేయుము - నీదు, పెను, వీడు=నీయొక్క, పెద్ద, పట్టణమగు నమరావతిని - వీడక=వదలి పెట్టక - ఎసఁగుము=సంతోషించుచుండుము - అసురవీర, యుక్తుఁ=రాక్షస, యోధుల, సమూహముతో కూడినవాఁడగు నరకుని - చెండాడువాఁడఁ= సంహరింతును - ఇయ్యెడఁ=ఈసమయమున - వీఁడు=ఈ - నరక, మానవ+ అదుఁడు=నరకుఁడనియెడి, మానిసి+తిండియగు రాక్షసుఁడు - అస్త్రత్, అస్త్ర శస్త్ర, కీలలఁ=నా, మంత్రపూతములగు నాయుధములయొక్కయు, బాణములయొక్కయు,'మంటలవలన - మాడువాఁడు=మాడిపోవును=బూదియగును, నమ్ముము.

సవిమర్శంబుగఁ=చక్కఁగ నాలోచించి - దనుజ, దురమునఁ= అసురునితోడి, యుద్ధమునందు - నిజ, నగరిఁ=తన, (అమరావతీ) పురమును తొఱఁగిన = విడిచిన - నూఱు, అంచుల, వాలు, దారి = నూఱు, మొనలుగల, [వజ్ర] ఆయుధమును, ధరించిన వాఁడగు నింద్రుఁడు -

ఊఱార్చు, కఱ్ఱి + నెచ్చెలి, వేసమున్ = ఓదార్చునట్టి అర్జునుని + స్నేహితుఁడగు కృష్ణునియొక్క, వేషమును - ఆలాపము = మాట - ఆలకింపన్ = వినుటకు, తడయక = ఆలస్యము చేయక - జగడపు, కడఁకమెయిన్ = యుద్ధ, యత్నముతో - వలను = ప్రక్క - హర్షంబునన్ = సంతోషముతో - వీఁడుగదా = ఇఁడుగో.

౨౦. దారుక, చోదిత, అశ్వ, సత్, ఘన, రథుఁడు = దారుకుని చేత, నడపఁ(తోలఁ)బడు, గుఱ్ఱములుగలదియు, మేలైనదియుం, గొప్పదియుం నగు, తేరునెక్కిన - హరి = కృష్ణుఁడు - తాను - సత్య భామను - మునుమును = మొట్టమొదట - యుద్ధ, లబ్ధ = పోరునందు, పొందఁబడినది - అగు, మోహన + దేవత, వీరలక్ష్మి, భంగిన్ = ఐన, మూర్ఛఁగొలుపు+ దేవతయగు. విజయలక్ష్మి. వలె - తన, అంక భాగమునన్ = [illegible]. తొడ మీఁద - కొనకొని = అందముగ ప్రయత్న పూర్వకముగ - క్రీడన్ = విలాసముతో-ఉంచుకొంచు-ఐదు, కైదువులన్ = (పాంచజన్యమనుశంఖము సుదర్శనమనుచక్రము కౌమోదకియనుగద శార్ఙ్గ మనుధనుస్సు నందక మను ఖడ్గము) ఈయైదు, ఆయుధములను - తాల్చి = ధరించి - ఇదె = ఇఁడుగో- గొబ్బునన్ = వేగముగ - మించుచున్ = అతిశయముతో - అరుదెంచెన్ = వచ్చె.

మనము = నటీసూత్ర ధారులము - ఇరువురము = ఇద్దఱము - అనంతర, కార్యమునకున్ = తరువాతఁ జేయఁదగిన, పనినిమిత్తము-సంసిద్ధులము= ఆయత్తపడిన వారము - పని చనిరి = వెళ్లిరి.

ఇది = ఇంతవఱకును జెప్పినది - ప్రస్తావన. నటిగాని విదూషకుఁడుగాని పారిపార్శ్వకుఁడుగాని తమతమ కార్యార్థమై సూత్రధారునితోడ సంభాషించుచు నందుఁ బ్రస్తుతరూపక కథయొక్క సంబంధము వచ్చునట్లుచేయుం చిత్రప్రసంగము ప్రస్తావన (Introduction) యనఁబడును. దీనికే ఆముఖము (prelude) అనియుం బేరు.

ఇది ఉద్ఘాత్యకము, కథోద్ఘాతము, ప్రయోగాతిశయము, ప్రవర్తకము, అవలగితము నని యైదువిధములు. అం దిది ప్రయోగాతిశయము.

ఒక పాత్రము వచ్చుటకు నవకాశము గల్గునట్లు మఱియొక్క పాత్రము వలన నడుపఁబడు కథాభాగము ప్రయోగాతిశయ మనఁబడు.

ప్రాగ్జ్యోతిషము = నరకాసురునిరాజధాని - రథ్యములన్ = రథపుగుఱ్ఱములను - తోలుము = నడపుము - ఆయుష్మంతుఁడా = చిరకాలము బ్రతుకువాఁడా (ఇది పెద్దలచేతను సారథులచేతను బిలువఁబడుక్రమము) - మరుత్వంతుని, ఆగమనమువలనన్ = వ్యు. మరుత్తు(దేవత)లుగలవాఁడగు ఇంద్రుని, రాకచేత - తలఁపు = అభిప్రాయము - మునుపే = ఇదివఱకే - అత్తఱిన్ = ఆసమయమున = ఆయింద్రుండు వచ్చినపుడు - నరక, దుర్, వృత్తము = నరకాసురుని, చెడు, నడత - శత + మఖ, ముఖమువలనన్ = నూఱు + యజ్ఞములు చేసినవాఁడగు నింద్రుని; మాటలవలన - ఇంచుక = కొంచెము - విరివిగాన్ = విశదముగా - సవిశేషంబుగన్ = సవిస్తరముగ = ఉన్నదియున్నట్టు = వివరముగ.

౨౧. సారెకున్ = మాటిమాటికి - నాకవైరి = వేల్పుల, పగతుఁడగు నరకుఁడు - పాక, శాసను, ప్రోలన్ = పాకుఁడనురాక్షసుని, సంహరించిన యింద్రునియొక్క, పట్టణమగు నమరావతిని - కడున్ = మిక్కిలి - అవార్యుఁడై = నివారింపశక్యముగానివాఁడై - పొదువున్ = ముట్టడించును - కడిమిన్ = బలాత్కారముగా - ఘనంబులన్ - గొప్పవియగు - కల్ప వృక్ష, వనంబులన్ = కల్పవృక్షములను, నందనవనమును - కైకొనున్ = పుచ్చుకొనును - వీఁకన్ = ఉత్సాహముతో - విత్త దత్తమున్ = ప్రసిద్ధముగ, ఈయఁబడిన - హవ్య, కవ్యమున్ = దేవతలకర్పింపఁబడిన హోమద్రవ్యమును. పితృదేవతల కీఁబడిన హోమద్రవ్యమును - మెక్కున్ = తినును - ఇత్తఱిన్ = ఇపుడు - సువర్ణ, శైలమున్ = బంగరు, కొండయగు మేరు

పర్వతమును - ఆక్రమించి = వశపఱచుకొని - రమించెనుర్ = క్రీడించుచున్నాఁడు.

మర్త్య, ఆశి = మనుష్యులను, తినువాఁడగు రక్కసుఁడు-ఉన్మత్తుఁడు= వెఱ్ఱివాఁడు - ఏమి = ఏమి జరిగెను?

౨౨. నరకేసరి = ఓయికృష్ణా - ఉరువడిన్ = మిగులవేగముతో - ముల్లోకములన్ = స్వర్గ మర్త్య పాతాళము లనెడిమూఁడులోకములను - ఓర్చి = జయించి - యథేచ్ఛన్ = ఇచ్ఛవచ్చినట్టు - చరియించువాఁడు = తిరుగుచున్నాఁడు-అతనిచేన్ = ఆనరకునిచేత - స్మర, హాతిన్ = మన్మథ, తాపముచేత, - హరియింపఁబడనిది = కొనిపోఁబడక నిల్చినట్టి - అతివ - స్త్రీ - ఏది = ఎచ్చటను లేదు సుమీ.

మంకు = మూర్ఖుఁడగు - త్రివిష్టపంబునన్ = మూఁడవలోక మగు స్వర్గమున - అనిష్టంబు = ఆపత్తు - పొసంగన్ = కలుగఁగా - జేజేల, డెందములందున్=వేల్పుల, మనస్సులలో - క్రోధ, అగ్ని = కోపమనెడి, నిప్పు - మండక=ప్రజ్వరిల్లక - (జయజయ=వి. జేజే) అనిమేషుల=వేల్పులయొక్క- విదితము = స్పష్టమె యయియుండె.

౨3. అబ్బలియునిచేన్ = బలవంతుఁడగు నారాక్షసునిచేత - పలు, దశలు = పెక్కు, అవస్థలు - అవాచ్య, కష్టంబులు = చెప్పనలవిగాని, కష్టములను - ఒగిన్ — క్రమముగా - కదురుటన్ = కలుగుటచేతను - త్రిదశులు = దేవతలు - త్రిదశత్వంబున్ = మూఁడవదియగు కౌమారావస్థయందే యుండుధర్మమును - వదలిరి - స్వః, పదమును = స్వర్గ, లోకము సైతము - అవ్యయ, పదతన్ = నాశములేకయుండు, స్థితి - తాను - వదలెను.

౨౪. బాహ్యాళి, విహార, వాంఛ = స్వారివెడలిపోయి, క్రీడింపవలయునను, కోర్కిని, (రూ. వాహ్యాళి)-కని = పొంది - క్రవ్యాదుఁడు =

రక్కసుఁడు - వెడలన్ = బయలుదేఱఁగా - అవ్వానిన్ = ఆరక్కసుని - ఘన, దుర్గంబు = బలిమిగల, కోటగలది - అగుస్వర్గమును - బలిమిచేత = బలవంతముగా - కైకొంటకై = పుచ్చుకొను నిమిత్తము - వచ్చున్ = వచ్చుచున్నవాఁడు - అంచున్ = అనుకొని - అనిమేషుల్ = దేవతలు - వాతులందున్ = నోరులలో - పిల్లు = దర్భను = బర్హిస్సును-ఇడుకొంచున్ = ఉంచుకొని - ఎల్లెడన్ = సర్వదిక్కులందును - అల్లాడన్ = తిరుగుటచేత - వారు = ఆవేల్పులు - ఇప్పుడును = ఇప్పటికిఁగూడ - వారక = ఎడయుండుగక - బర్హిర్ముఖ, అభిఖ్యులై = బర్హిర్ముఖులను, పేరు గలిగి - ప్రణుతిం గాంచిరి = ప్రసిద్ధి నొందిరి.

విశే. యుద్ధముచేయునపుడు చేతఁగానివాఁడు గడ్డి నోటఁ గఱచుకొన్నయెడ వానితోడ యుద్ధముచేయక విడుచుట ధర్మము. వేల్పులు బర్హిస్సు (అగ్ని, లేక సిరి) ముఖమునఁ గలవారగుటచేత బర్హిర్ముఖులని ప్రసిద్ధనామము నందిరి. ఇపుడు నరకాసురుఁ డెచటికి స్వారివెడలుచున్నను దమ స్వర్గదుర్గము నాక్రమింపనే వచ్చుచున్నాఁడని యెంచి వాఁడు యుద్ధమునకు వచ్చునను భయమున దానిఁ దప్పించుకొనఁగోరి యెపుడును బర్హిస్సు (దర్భ)ను నోటఁ గఱచుకొనియే యెచ్చటికి వలసిన నచ్చటికిఁ బోవుచుంటచే బర్హిర్ముఖులను పేరుమాత్రమిప్పటికిని వారికిఁ బ్రసిద్ధమయియున్నదని పరిహసించుచున్నాఁడు. అలం. భ్రాంతిమత్ కావ్యలింగముల సంకరము.

పరిసరి = తెలిసెఁదెలిసె - పరిజనుల = సేవకుల - సూన = సిగ్గు - నాకనాయకునకున్ = ఇంద్రునికి - మోము, డాలు = ముఖ, కాంతి - డీలుపడియెన్ = తగ్గిపోయెను - నరకాసుర, అపహృత, మణి, కుండల = నరకరాక్షసునిచేత, కైకొనఁబడిన, మాణిక్యములు చెక్కిన, కుండలములు గలది - తల్, మాత = ఆయింద్రుని, తల్లియగు - అజ్జునన్ = సమయ

మున - వజ్ర, హస్తుఁడు = వజ్రాయుధము, చేతఁ గలవాఁడు - జననికిన్ = తల్లికి - సన్నిహితుఁడై = దగ్గఱి - ఉండఁడొకో = ఉండలేదా యేమి ? సుత్రాముచేన్ = ఇంద్రునిచేత (వ్యు. చక్కఁగా రక్షించువాఁడు.)

౨౫. పల్మఱు = అనేకపర్యాయములు - సానన్ = (ప్ర.) శాణ చేత = నూఱుడు రాతిచేతను - రాఁపిడిఁబెట్టన్ = అఱఁగఁదీయుటవలన - మానికము, అట్టులన్ = మాణిక్యము + వలె = మాణిక్యమట్టు లధికముగఁ బ్రకాశించునో యదేవిధమున - గొంటు, రక్కసుఁడు = (ఈ) దుష్ట, రాక్షసుఁడు - బల, నిషూదను చేతన్ = బలుఁడనెడి రాక్షసుని, సంహరించినట్టి - గండఁడో = శూరుఁడైన - కుల - గిరి, ఇంద్ర, విదారు చేతన్ = కుల, పర్వత, శ్రేష్ఠములయొక్క, (ఱెక్కలు) చీల్చినట్టియుం - కులిశ, హస్తుని చేతన్ = వజ్రాయుధము, ధరించినయింద్రుని చేత - ఖండనంబులన్ = యుద్ధములయందు. వేమఱున్ = అనేక పర్యాయములు - కొట్టఁబడ్డను - ఉక్కుమైన్ = బలముచేత - దిట్టయై = సామర్థ్యము గల్గి - వెలుఁగున్ = ప్రకాశించును.

విహాసించి = నవ్వి - అరాతి = శత్రువులయొక్క - అవక్రము = ఆధిక్యము - లేఖేశుఁడు = ఇంద్రుఁడు - అశనుండు = ఆహారముగాఁ గల వాఁడు - మని = బ్రదికి - సుధా, అశన, ఈశునకున్ = అమృతమె, ఆహారముగాఁగల దేవతలకు రాజగు నింద్రునికి.

౨౬. తద్భీతిచేన్ = ఆనరకునివలని భయముచేత - శైలారి = పర్వత విరోధియగునింద్రుఁడు - నిస్త్రపుఁడై = సిగ్గుమాలి - (పర్వతగుహలలో డాఁగి యుండెనుగాన-తనవిరోధులగు పర్వతములనే యిపుడు సిగ్గులేక శరణువేఁడెనని తాత్పర్యము.) శైల, పాలితుఁడు = పర్వతములచేత, రక్షింపఁబడిన వాఁడు - ప్రత్యాశన్ = అడియాసచేత = వ్యర్థమైన యాసచేత - పరికించున్ = చూచును - బరుపడిన్ = మఱల - భ్రాంతి = నిశ్చేష్టితమైన బుద్ధి-

సర్వ, అంగ, సంలగ్న, శస్త్ర వ్రణములట్లు = ఎల్ల, అవయవములందును, కీలిన, బాణములవలని, పుండ్లవలె - క్రోధ, శోక, అగ్ని, రాగ, అధికముగ = కోపము, దుఃఖము నసెడి, నిప్పుయొక్క, ఎఱుపుయొక్క, అతిశయము - సహస్ర, అక్షి, దీపంబులన్ = వేయి, కను లనియెడి, దీపముల వలన - తిమిరము = చీఁకటి - అడఁగన్ = పోవుటచేత-సమధిక, త్రాసుఁడు = మిగుల, భయపడినవాఁడు - అనిమిషత్వంబున్ = కన్నులు మూఁతఁబడకుండుటయను దేవతాధర్మమును - అడలుచున్ = దుఃఖించుచు - నేరములు = నేర్పులు - అణఁగన్ నశించుటచేత = లేక పోవుటచే - తిరుగన్ = మరల.

౩౭. నిఖిల, లోకపాలక, ప్రముఖుండు=ఎల్లదిక్పతులలో, శ్రేష్ఠుఁడు - అఖండలునకున్ = ఇంద్రునికి - దశ = అవస్థ = గతి - పొసఁగినన్ = కలిగినపుడు - జంట, మోముల, సామి = రెండు, ముఖములుగల, దేవుఁడగు నగ్ని = ద్విశీర్షకుఁడు - ఆశ్రయాశునిచేతనే = అగ్నిచేతనే = వ్యు. ఆశ్రయించినవానిని భక్షించువాఁడు. (నిప్పులో నేదివేసినను బూడియగుట స్పష్టము) - అతని, ప్రతాప, ఆశుశుక్షణి, తైక్ష్ణ్యంబు = అనరకుని, ప్రభావ మనెడి, అగ్నియొక్క, చుఱుకుఁదనము - వ్యు. ఆశుశుక్షణి = వేగముగా బూడిఁజేయువాఁడు - అత్యర్థముగాన్ = అధికముగా - స్ఫుటీకరింపన్ = స్పష్టపఱుచుటకు.

అంతక, వృత్తాంతము = యముని, కథ - వాకొన = చెప్పుట - ఊనుఁడు = అవలంబింపుఁడు - సంకోచము = విచారము - ప్రతికూలము = విరుద్ధము - సంభావనీయము = సన్మానింపఁదగినది - ఏదికాదు = అన్నియుం నగును.

౩౮. జముఁడు = ప్ర. యముఁడు - వాకిటన్ = ద్వారమందు - దండంబున్ = కఱ్ఱను - ఆఖ్యన్ = పేరును - కుపితుఁడు = కోపపెట్టఁ

బడినవాఁడు - అంతమును=నాశనమును= (లేదా) సామీప్యమును - ప్రథ= పేరు = ప్రసిద్ధి.

యమాదేశంబు = (వానిని చంపు) నింకొకయముఁడు వచ్చుట-మూల యేలిక = నైరృతి - స్ఫురించు = తోఁచు - వితథీకృత = వ్యర్థముగాఁ జేయఁబడిన - ప్రచలిత, చేతుండు = మిక్కిలి వడఁకునట్లు చేయఁబడిన, చిత్తము గలవాఁడు - ప్రచేతుఁడు = వరుణుఁడు - మహాంబుధి, మందిరుండు = గొప్ప సముద్రమే, ఇల్లుగాఁగలవాఁడు - పడమటి దొర = వరుణుఁడు - తద్దశ = వానియవస్థ.

౨౯. క్షయము = ఇల్లగు - అంభోధి = సముద్రము - తదీయ ధాటిని = నరకుని, దండయాత్రయందు - మహాత్, కంఖాణ, రింఖా, సముచ్చయ, సంతాడిత, భూ, సముత్థిత, రజః, జాల, ఆప్తిచేన్ = పెద్ద, గుఱ్ఱముల, డెక్కల, సమూహములచేత, త్రొక్కఁబడిన, భూమినుండి, లేచిన, దుమ్ము, సమూహమును, పొందుటచేతను - నేల - కాన్ = అయి పోఁగా - నిజ, సైన్య, నీరనిధి = తన, సేనయను, సముద్రము - క్షయమందన్ = నశింపఁగా - తత్, గాఢ, ప్రతాప, అగ్నిచేన్ = వాని, తీక్ష్ణమైన, పరాక్రమ మనెడు, నిప్పుచేత - క్షయమందన్ = నశింపఁగా - భయ, వృత్తిన్ = భీతితోఁగూడిన, ప్రవర్తనము వలన - అభిమానవార్ధి = పరువనెడి కడలి - అఱన్ = ఇగిరిపోఁగా - వారాశి, రాజు = సముద్రముల, అధిపతి - ఇవ్వడిన్ = ఈ సమయమున.

30. దయా, అబ్ధిన్ = కృపా, సముద్రమున - వ్రాలెన్ = దిగెను. ఇక్కట్టును = బాధను - మన్నె = బ్రతుకునా - దానవ, భీతిన్ = రాక్షసులవలని,భయము చేత.-ఛం.రుక్మవతికి భమసగగణములు 6వ యక్షరముయతి.

వాతన్ = ముఖమున = నోట - సంపాతమందెనొకో = పడియుండునా - మంద, మారుతుండు = మెల్లని, గాలి = మలయ, పవనుఁడు -

అసకృత్, సంచార, ధర్ముండు = ఎల్లప్పుడును, మెలఁగుచుండు, స్వభావము గలవాఁడు - తత్సేన = నరకుని కొలువు - సమీరణవత్ = గాలికి- సంచరణ, శీలత = సంచరించు, స్వభావము - నియతము = విధింపఁబడినది - శుచిః = శుచియైన సదాచారముగలవాఁడు - ఈరితము = చెప్పఁబడినది.

౩౦. (తత్ప్రచండ...సమీరణుండు) తత్ = ఆనరకుని, ప్రచండ = మిగుల తీక్ష్ణమైన భుజదండ = ఖడ్గివంటి చేతితో, తాడవిత = తాడింపఁబడుటచేత, మండలీకృత = చక్కని చక్రాకారముగ చేయఁబడిన - కోదండ = విల్లునియొక్క పుట్టుకొని, కాండ = బాణములనెడు, కుండలీంద్ర = పాపఱేఁడుయొక్క, సందోహ = సమూహము చేతను, గళిత = మింగఁబడిన, సమీరణుండు = వాయువు - తత్, పత్రి, మరుత్తు = వాని, బాణముల, గాలి - కిరము = మిగుల, కొఱలన్ = ప్రకాశించుచున్నట్లు చేసి - శుచి - శుచియైనను సదాచారము గల్గియున్నవాఁడు - అట్లు = సందేహింప వలసినది కాదు.

జగత్, ప్రాణనరుక్ = లోకమంతటికిని, ప్రాణమగు వాయుదేవు నికి - అడఁగి = దాఁగి - ఘన, అభిమానుఁడు = ప్రముఖమునకు, అఁకులియగు కుబేరుఁడు - ప్రదానము = విశేషముగ నిచ్చుట - హృదయము, అనురంజ కుఁడు = మనసును, సంతోషపెట్టువాఁడు - మనుష్య ధర్మునిని = కుబేరునిని (వ్యు. మనుష్యస్వభావము వంటి స్వభావము గలవాఁడు) - ధనపతి = తరువాతను = ఇకను - ముక్కంటి = మూఁడు కన్నులు గలవాఁడగు శివుఁడు - ఎవనికంటెను బలక = ఎవనికిని గనుపింపక - శ్రుతి, మాత్ర, గోచరుండు = వినికికి, మాత్రమే, అందువాఁడు (పేరుమాత్రము వినుచున్నాఁడని తాత్పర్యం.) లేదా వేదములందు, మాత్రము, తెలుపఁబడినవాఁడు - (నరక...ముగు) నరక = నరకాసురుఁడను రాక్షసునియొక్క, యాత్ర = పోవుటను, నిరోధక = అటకాయించునట్టి. సాధన = ఉపకరణములనిడి

యుపాయములయొక్క, సంపత్తి = కలిమియొక్క, హైన్య = దారిద్ర్యముచే + విశదీకృత = వ్యర్థపఱుపఁబడిన, పరిపంథి = శత్రువులయొక్క, సందోహమందున్ = సమూహమునం - (కనుయొద్దను దగిన యాయుధములు లేకపోవుటచేత నరకునితో నెదురింపక మానుకొన్న వేల్పుల యొద్ద నుండునని తాత్ప.) ఎడపక = మానక - అనమగ్ర, పౌరుషుఁడు = పూర్ణముగాని, మగతనము గలవాఁడు (అర్ధనారీశ్వరుఁడు గాన సగము దేహము స్త్రీ మూర్తియని యర్థము. బలము చాలదని ధ్వని) - పుష్పవంతుల = సూర్యచంద్రులయొక్క శ్రీ. తామర కలువ మొదలగు వానిని పుష్పింపఁ జేయువారు).

3 ఉ. ముల్, హేయము = సంతోషము, చెడినవాఁడగు - ఇనుఁడు = సూర్యుఁడు - తాన్ = తాను - ఇల్, ధాటీ, బల, ధూళి, ధూసరితుఁడై - ఆవరింపని, యోద్ధమాత్రలయందని, సైన్యముయొక్క, పరాగముచేతను, మాసినరంగుగలవాఁడు - అయి - ఇల్, ప్రతాప, అగ్ని, సంవిద్ధుఁడై = వాని, ప్రతాపమనియెడి, అగ్నిచేత, బాధింపఁబడి - ఇల్, అసి, క్షత, అరిగణ, నిర్భిన్న. ఆత్మ, బింబుండు = వాని, కత్తిచేత, సంహరింపఁబడిన, శత్రు. సమూహముచేత, చీల్పఁబడిన, తన (సూర్యుని) మండలము గలవాఁడును అయి - ఇద్ధ. సిద్ధిన్ = ప్రసిద్ధమైన, సముద్రమును - కని = దుమికి - రేలన్ = రాత్రులయందు - ఏఁబుఁగొనుచున్ = (శత్రువులవలన బాధకలుగకుండ) కాపాడుకొనుచు (మూలమునందు ఆత్మాన మాశ్వాసయన్ = తన్ను ఓదార్చుకొనుచు. అని కనఁబడుచున్నది) - హ్రీ = సిగ్గు - లేక - ఖేదితుఁడై = బాధతో - ఎందగాయుచున్ - మహోష్ణుఁడై - వడిన్ - కాలమును పుచ్చున్ = గడపును.

వెన్నెల తేఁడున్ = చంద్రుఁడును - ఇల్, నిగ్రహ, అనుగ్రహంబులన్ - వాని, కోప, ప్రసాదంబులవలన - ఉపచయ, అపచయంబులన్ =

వృద్ధి, క్షయములను - సారెకున్ = మాటిమాటికి - కూరెదున్ = పొందు చున్నాఁడు - ఇక్కడ, నిగ్రహమువలన-అపచయంబు, అనుగ్రహమువలన - ఉపచయంబు నని, గ్రహింపవలయును. రక్షః, అధ్యక్షుండు=రాక్షస, రాజు- అలి, అద్భుత, ఉద్భట, భటుండు=మిగుల ఆశ్చర్యకరమైన, గొప్ప, బంటు - మహాత్, అనుభావ, తేజః, విభ్రాజితుండు = గొప్ప, మహిమతోడను, ప్రతాపముతోడను, ప్రకాశించువాఁడు - మానవ, భుజాని, ఎదన్—మనుష్యు లను, తిను నీరక్కసుని, విషయమున - అచేతనములు = ప్రాణములులేనివి.

33. మిత్రకాంతములు = సూర్యకాంతపు రాలు - మిత్రమరీచిన్ = సూర్యుని, రశ్మిని - కని = చూచి - చేరువన్ = సమీపమున - ఉన్నన్ = ఉన్నయెడ - క్ష్మాభృత్, అనేక, క్షేత్ర, వారమున్ = కొండలయు, పెక్కు, పొలములయు, సమూహమును - క్షాత్రము = శౌర్యము - ఒప్పన్- చిత్ర, భంగిన్ = విచిత్రమైన, విధమున - చెచ్చెరన్ - కాల్చును.

ఛం. స్వాగతవృత్తము - రనభగగ - 7-వ యక్షరము యతి.

తనూభవుండు = కొమాడుఁడు - నస్మితుండగుచు - చిఱునవ్వునవ్వి - సవిస్మయంబుగన్ = ఆశ్చెర్యముతో - ఎత్తెఱుంగునన్ = ఎట్లు - అసు రుఁడు = రాక్షసుఁడు - సంశయమునన్ = సందేహములో - నిర్బంధము గాన్ = బలాత్కారముగా - అన్ని, మున్నీరుల వెల్లువ, వెల్లువన్ = ఎల్ల, సముద్రముల, వఱదల, అతిశయముచేత - మునింగిచన్న = మునిఁగి పోయిన - నేల, అన్నును = భూమియను, స్త్రీని - భూదార, ఆకారుండు = పంది, రూపము గలవాఁడు - దంష్ట్రా, కరంబునన్ = కోఱయను, చేతితో - సముద్ధరించిన = లేవనెత్తిన - నిజ, అంగ, సంగ, మంగళ, లాభ, శోభిత = తన, దేహముయు, తాఁకుటయను, శుభ, ఫలముతోడ, ప్రకాశించునది - సంధ్యాసమయ సముద్భూతుండు = ప్రాద్దుగ్రుంకు,

వేళను, పుట్టినవాఁడు - బెట్టిదపు = ప్ర. భీతిదమగు = భయంకరమైన - సంప్రాప్తమయ్యెన్ = కలిగెను - సేర్ష్య యగును = ఈసుతో - ఈర్ష్య - వి. ఈరసము, ఈసు - గొంటున్ = దుష్టుని - అవేల, ఉన్మాదున్ = మితి మీఱిన, మదము గలవానిని - మానవాదున్ = మానిసితిండిని = మనుష్యభక్షకుని - ఉత్పాదించి = పుట్టించి - పెల్లు, మల్లశి = అధిక, కష్టమును - ఈదోసము = ఈనేరము - కట్టు, గుట్టు = మిగుల, రహస్యము - బట్టబయలు = మిక్కిలి వెల్లడి - ప్రకాశముగా = బిగ్గరగా = అందఱును వినునట్లు - నిక్కముగా = నిశ్చయముగా - మన్నిగొను = చంపు.

38. (క...ల్పాంత...మానంబు) కల్పాంతకాల=ప్రళయసమయమం దలి, అత్యనల్ప = మిగుల నధికమగు, దర్ప = బలముగల, మహాప్రభంజన = గొప్పగాలిచే, ఉద్దీపిత = రగులొల్కలుపఁబడిన, ప్రోథ = శక్తిగలట్టియు, గాఢ = చుఱుకుగలట్టియు, కీల = మంటలయొక్క, జాల = సమూహము చేత, ఆభీల = భయంకరముగ, లోల = సంచరించునట్టి, కాల = ప్రళయ సమయమందలి, ఉజ్జ్వల = మిక్కిలి మండుచున్న, జ్వలన = అగ్నిహోత్రుని, గ్రసన = మ్రింగివేయునట్టి, సుతేజః = మిక్కిలి కాంతియొక్క, సమగ్ర= సంపూర్ణత్వముతో, దేదీప్యమానంబు = మిక్కిలి ప్రకాశించునదియు-దివ్యంబు = దేవతాసంబంధమైనదియు - (బందీకృతా...చక్రాగ్ని) బందీకృత = చెఱ చేయఁబడిన, అఖిల = ఎల్ల, లేఖాంగనా = దేవతాస్త్రీల, ఓఘ = సమూ హముయొక్క, వితత మిగుల విశేషములగు, నిశ్వాస = నిట్టూర్పు, మరుత్ = గాలులచేత, ఇద్ధ = ప్రకాశమానమగు, నిర్యత్ = ప్రజ్వరిల్లఁజేయఁబడిన, సహస్ర, అర = వేయి, అంచులుగల, చక్ర = సుదర్శన మనియెడు చక్రా యుధముయొక్క, అగ్ని = నిప్పు - అవక్రగతిన్ = అతిశయముతో - కమద, నరకాసుర, ఉద్దండ, చండ, బాహుదండ, కండూతిన్ = మదించిన, నరకాసురుని, అధిక, తీక్ష్ణములగు, ఖడ్గములవంటి భుజములయొక్క, దురదను -

ఖండమునన్ = యుద్ధమందు - తత్, కాండ, కాండ, కాండ, వేదండ, తండముల్ = వాని, బాణములయు, గుఱ్ఱములయు, సమూహములును, ఏనుఁగుల, సమూహములును - ఖండతుండంబులుగన్ = ముక్కలు ముక్కలుగ - నిండియుండ - చెండాడును = నఱకివేయును.

3౫. ఇంతియె కాదు. మఱియుం - ఏరు = ఏ-నీనిభటులు - అచ్చరలకై = అప్సర స్త్రీల కొఱకు - ఇంతకు మున్ను - స్మర, అస్త్ర పంచక, ఆక్రాంతులు = మన్మథుని, ఐదు బాణములచే ఆక్రమింపఁబడినవారు - ఔచుక్ - పారెదన్ - కడునొచ్చిరి = మిగుల బాధఁ జెందిరో - వారు - ఇప్పుడు - ఆలమునన్ = యుద్ధమందు - మామక, శస్త్ర, పంచక, ఆక్రాంతులు = నాయొక్క, ఐదాయుధములచేత, యుద్ధభూమిని, ఆక్రమించుకొనఁబడిన వారు - ఔచుక్ - అవాప్త, యత్నులు = చేయని, ప్రయత్నము గలవారు - అయి - తత్, సు, కుచ, రత్న, గృహ, ఆప్తిన్ = ఆయచ్చరల, చక్కని, స్తనము లనియెడి, మణిమందిరముల యొక్క, లాభమును - కాంతురు = పొందుదురు.

ఎక్కైవడిన్ = ఏవిధముగ - చక్కాడి = సంహరించి - ఉత్సహించు = వేడుకపడు.

3౬. మును = ముందుగ - రక్షణీయు, ముఖ్యులు = రక్షింపఁదగిన వారిలో, ప్రధానమైనవారు - తనూ, భవులు = దేహమందు, జన్మించిన వారు - తనువులు భర్తలె = శరీరమె - తథ్యము = నిజము.

సత్వరముగన్ = వేగముగ - తురగములన్ = గుఱ్ఱములను - పఱపుము = తోలుము - అనతిచ్చు = సెలవిచ్చు - స్యందన, స్యదమున్ = రథవేగమును - నిరూపించి = కనుపఱిచి - అవధరింపుము = వినుము.

3౭. అయ్యనిలుఁడున్ = ఆ వాయుదేవుఁడును - వాల, ఉద్ధూతుఁడున్ = తోఁకచేత, ఎగురఁగొట్టఁబడినవాఁడు - మమ్మున్ - నిజ, ఉద్వేల,

తీవ్రములు = తనకంటె, అధిక, వేగము గలవి - అంచు - భావించును - అంచుఁ ఓ = అనికాఁబోలును - అచల, ఉద్విక్షిప్త, వాలంబులు = కదలని యట్లు, ఎత్తిపెట్టుకొనఁబడిన, తోఁకలు గలవి - గిట్టల, కొట్లఁ = డెక్కల, దెబ్బలను - తాళదు = సహింప నేరదు - అతుచుఁ - ఓ = కాఁబోలును - నింగిఁ = ఆకసమున - విలంఘించుచుఁ = దుముకుచు - ప్రస్పర్థఁ = ఎక్కుడు పోటీలచేత - వారువంబులు = రూ. వాపురములు = గుఱ్ఱములు - చాలఁ = అధికముగా - పాఱెడుఁ = పరుగెత్తుచున్నవి.

3౮. మేలు=(ఈగుఱ్ఱములయొక్క) శ్రేష్ఠత్వమును-తెలియక=ఎఱుఁగక - ఇందుఁ = ఇచ్చట, వెంట నంటియుఁ=వెంటఁబాఱియు - వెనుక దీసి = వెనుకఁబడి, ఇటు = ఇట్లు - వీని, జవ, ధర్మముచేతఁ = ఈగుఱ్ఱముల యొక్క, వేగ, స్వభావముచేత - జితంబులౌటచేఁ = గెలువఁబడిన వగుట చేత, మరుత్తు = గాలి - చిత్తము = మనస్సు - (ఈగుఱ్ఱములకు) అనుకూల, వృత్తిపైఁ = మిత్ర, భావముతో - వెలయును = ఒప్పుచున్నవి- ఈమహాశ్వములఁ = ఈగొప్ప గుఱ్ఱములు - ప్రేరణసేసెను, చాయఁ = తమ్ముఁబురి కొల్పెడు (ముందుమిగులుతమయొక్క,) ఛాయను (నీడను)-క్రిందుగాఁ = అడుగున - ఇలఁ బడఁ = భూమియందుఁ బడునట్టుగా - వేమఱు = పలుమాఱు - గిట్టలఁ = డెక్కలచే - సెట్టనఁ = మిక్కిలి - కొట్టుఁ = కొట్టుచున్నవి (కాఁబట్టి) - (ఈగొప్పగుఱ్ఱములు) - వడిఁ = వేగముచే - మరుత్, హృదయ, వేగముఁ = గాలియొక్కయు, మనస్సుయొక్కయు, వేగమును- చాయను - మించుచుఁ =అతిక్రమించుచు - విలసిల్లెడుఁ = ప్రకాశించు చున్నవి - అని - తలఁచెదను - ఎంచెదను.

సాదరంబుగఁ = గారవముతో - శతాంగ = రథముయొక్క - నిరూపించి = స్థాపించి - నిరతిశయతచేతఁ = (వీనికంటె వేగమున) అధికమైనవి లేకపోవుటవలన.

౩౯. పుడమిన్ = భూమియందు - బాణ, వేగంబునన్ = బాణము యొక్క, వేగమువంటి వేగముతో - పాఱు, వారువముల, ఖుర, హతులన్ = పరుగెత్తునట్టి, గుఱ్ఱముల, గిట్టల దెబ్బలవలన - కనక, నూపుర, రవములు = బంగరు, అందియల, మ్రోఁతలు - చరణములయందు - కడువడిని - కనన్ = పొందుటను - తెల్పన్ - అనుచు, మొ.

లోచన, గోచరి = కన్నులకు, కనఁబడునది - మ్రోలన్ - ఎదుటను - నీరాక = నీవు వచ్చుట - చారముఖంబునన్ = వేఁగులవాండ్రవలన - సన్నద్ధ, సమిద్ధ, సైన్యుండును = సిద్ధపఱుపఁబడిన, గొప్ప, సేనలుగలవాఁడును - ఉన్ముఖుండున్ = ఎదురుచూచు వాఁడును - సనీడంబునన్ = సమీపమందు పురోభాగంబునన్ = ముందర.

అంతరిక్షమునన్ = ఆకసమున - దుర్వీక్ష్యంబుగాన్ = చూడనలవిగాని యట్లు - కాల, మృత్యు, భట, సంఘ, ఉద్ఘంబు, భంగిన్ = ప్రళయ సమయమందలి, మృత్యుదేవతయొక్క, కింకర, సమూహ, శ్రేష్ఠము, వలె - భీన్ = భయమును - ఒదవంజేసెడున్ = పుట్టించుచున్నది - తత్, అంగ, దళత్, కాంతుల, భాతిన్ = వారి, దేహమునందు, మెఱయుచున్న, ప్రకాశముల వలె - ధూళి, వితతుల్ = దుమ్ము, సమూహములు - క్రమ్మెన్ = వ్యాపించెను - చలత్, కేతువుల్ = కదలుచున్న, జండా గుడ్డలు - తత్, ఖర, జిహ్వాలట్లు = వారి, వాఁడియగు, నాలుకలవలె - పొదలెన్ = ఒప్పెను - అడిదముల్ = ఖడ్గములు - తత్, ఉత్, దంష్ట్రలన్ = వారి, పెద్ద, కోఱలను - పోలెను.

౪౧. గంధ, ఇభంబులు = మద, గజములు - సిందూర అరుణితంబు = సిందూరముచేత, ఎఱ్ఱఁగాఁజేయఁబడిన - దాన, జలమున్ = మద, నీరమును - చెన్నలరన్ = ఇంపుమీఱునట్లు - వర్షించుచు - క్ష్మాపుత్రు, ఔత్పాతికంబున్ = నరకుని, అపశకునమును - తెలుపును - ఇందున్ = ఈ సేనలో

దంతులమీఁది, రాక్షసుల, సత్, విద్యోత, భూషా, మణుల్ = ఏనుఁగులపై నున్న, రక్కసులయొక్క, చక్కని, మెఱపులుగల, నగలయందలి, రత్నములు - బల్, పొందికన్ = మిగుల, అందముతో - పొల్చు + ఒంది = చక్కనయి - దివిన్ = ఆకసమున - పగటన్ = దినమునందు - ఋక్ష, శంకన్ = నక్షత్రములనెడు భ్రమను - పొందించును.

నాక, అరి, నాయకుండు = స్వర్గమందలి వేల్పులకు, విరోధులగు రాక్షసులయొక్క, అధిపతియగు నరకుఁడు - ప్రత్యాసన్నుండు = చేరువ నున్నవాఁడు - బలిమి, బలుపున్ = బలముయొక్క - అతిశయమును - తిలకింపన్ = చూచుటకు - నారద, జయంత, పరిష్కృత, పార్శ్వుండు = నారదునిచేతను, తనపుత్త్రుఁడగు జయంతునిచేతను, అలంకరింపఁబడిన, ప్రక్కలుగలవాఁడు - పులోమజా, సమేతుండు = శచితో, కూడినవాఁడగు - పురుహూతుండును = ఇంద్రుఁడుం గూడ - ససంభ్రమ= తొందఱతోఁ గూడినది - నిరీక్షించి = చూచి - చెన్నలరుచున్న, చెందిరపు, బొట్టులు = ప్రకాశించు, సిందూరపు, తిలకములు - నెమ్మొగమ్ములు = విశాలములగుముఖములు - నృత్యత్, విద్యాధర, బింబాధరలతోడన్ = ఆడుచున్న, విద్యాధర, స్త్రీలతో వ్యు. బింబాధర = బింబము = దొండపండు వంటి + అధరము = పెదవులు గలవారు - జేజే ఱేఁడు = దేవ, ఇంద్రుఁడు - తఱియన్ = సమీపించునట్లు - అరదమ్ము= రథమును - సమీప, ప్రాపకము = చేరువను, పొందించునది - పథము = మార్గము - వ్యోమ, యానమునందున్ = ఆకసమున, పోవునట్టిదగు విమానముమీఁద - ఇయ్యెడన్ = ఈసమయమున - చయ్యనన్ = త్వరలో - అక్షీణ, బాహు, దర్పము = అధిక, భుజ, బలమును-వెలార్పంగలఁడు=విలువఁ బోఁగొట్టఁగలడు, అనఁగా, నశింపఁజేయఁగలఁడు - మహాత్, ఉత్సవ, పరంపర=గొప్ప, వేడుకలయొక్క, వరుస.

४౨. కృష్ణపక్ష, సహానంబు = 1. విష్ణు, సహాయులైన వేల్పులయొడ నోర్పు. 2. అసిత (బహుళ), పక్షమునందు, ఓర్పు - లేనివాఁడగు - ఈ దోషాకరుఁడు=1. ఈ పాపాశ్రయుఁడు 2. ఈ రాత్రికరుఁడు (చంద్రుఁడు)- నరకుఁడు - ఉద్భవిల్లఁగ = ఉదయింపగా. 2. పుట్టుటవలన - తదీయ వర్గములకుఁ = నరకాసుర సంబంధులైన రాక్షసుల సమూహములకు, ఉబ్బు = సంతోషము, అబ్బంగఁ = కలుగఁగా, ఎవ్వారికిఁ=ఏ వేల్పులకు - మోదమ్ము =సంతోషము - అణఁగెనో = నశించెనో - వారికిఁ = ఆదేవతలకు - ఇప్పుడు- ఈహరి, స్ఫూర్తిఁ = 1. పూర్వోక్తచంద్రుఁడగు నరకుని, ఉత్సాహ, అతిశయముచేత. 2. కృష్ణుని, ఉత్సాహ, అతిశయముచేతను సూర్య, కిరణ, ప్రసారముచేతను ఇటఁ = ఇక్కడ - శ్రీ = శోభారూపమయిన సంపద, వ్యత్యస్తయై = మార్పుకలదై - కల్వలకట్లు = కలువలకువలె - తమ్ములకుఁ= పద్మములకు - చెల్వొందెఁ = సొగసు మీఱెను.

తా. ।తమోగుణప్రధానులై నల్లని వారగు రాక్షసులు నల్ల కలువలవంటి వారనియు, సత్వగుణప్రధానులై తెల్లనివారగు దేవతలు తామరల వంటి వారనియు, కృష్ణపక్ష సహనము లేనివాఁడును దోషాకరుఁడు నగు నరకుఁడు చంద్రునివంటి వాఁడనియు, నరకతమోదూరుఁడై హరియగుట చేత శ్రీకృష్ణుఁడు సూర్యునివంటివాఁడనియు, నరకాసురుఁడును గృష్ణుఁడును దారకిల్లుటచేత నల్లకలువలవంటి రాక్షసులకును తామరలవంటి వేల్పులకును సంతోషము హెచ్చెననియు, ఇట్లు కల్వలును దామరలు నొక్కసారిగ వికసించుట వ్యత్యస్తమనియు, తాత్ప. అలం. కృష్ణపక్షసహనము లేనివాఁడు, దోషాకరుఁడునను రెండు విశేషణములను జెప్పుటచేత శ్లేషోత్థాపిత పరికరాలంకారము. హరిపదస్ఫూర్తి ననువిశేష్య ప్రయోగముచే శ్లేషోత్థాపిత పరికరాంకురాలంకారము. వారికి (దేవతలకు రాక్షసులకును)

ఇచటనొక్కటె చెల్వొందె ననుటచేత తుల్యయోగితాలంకారము. ఉపమా కావ్యలింగములు ప్రసిద్ధములుగాఁ దెలిసికొనఁ దగినవే కావున వివరింపలేదు. లక్షణము. ప్రకృతములకుఁ దుల్యభావము గల యట్లువర్ణించినఁ దుల్యయోగిత యనఁబడును.

అసుర, అనీకినిక్ = రాక్షస, సైన్యమును - మహావాహిని = గొప్ప సేన నానా. గొప్పనది - సర్వ, ఉత్కృష్టంబు = అన్నిటిలో, శ్రేష్ఠమైనది- నిఖిల, ఇభంబులు = ఎల్ల, ఏనుఁగులు - కుల, భూభృత్, సన్నిభంబులు = కుల, పర్వతములతో, సమానములు - సర్వ, అర్వంబులు = ఎల్ల, తులువ గుఱ్ఱములును - ఆజానేయంబులు = ఉత్తమజాతిగుఱ్ఱములు - వినేయంబులు= వినయముగలవి - స్యందనంబులు = రథములు - సన్నద్ధ, దైత్య, నందనం బులు = యుద్ధమునకు సిద్ధపడియున్న, రాక్షస, పుత్రులుగలవి - ప్రస్ఫుట, లపనంబులు = మిక్కిలి వికసించుచున్న, ముఖభాగములుగలవి - పవన, జవ నంబులు = గాలితోసమానమగు, వేగముగలవి (ఇంతవఱకును స్యందనములకు విశేషణములే) - తొంటి, తెఱగంటి, జోదులు=పూర్వ, దేవతలగు రాక్షసుల, వీరభటులు - సిద్ధ, బల, అధికులు = సంప్రాప్తమైన, బలముచేత, గొప్పవారు - పారశ్వధికులు = రూ. పారశ్వధులు = గండ్రగొడ్డలిని ధరించినవారు - యుద్ధ, విహార, రసికులు = యుద్ధమున, ప్రవర్తించుటయందు, పండితులు - ప్రాసికులు = ఈటెలుతాల్చినవారు - సాశికులు = చబుకులు (త్రాళ్లు) గలవారు - దేశికులు = గురువులు - నైస్త్రింశికులు = కత్తులు ధరించినవారు- డాలు, తాలవ్వలు = కేడెములను, ధరించినవారు - జోడు = కవచము.

౮3. వ్యాలోల, అసులు=సంచలించుచుండు, ఖడ్గములు - మొన ఘలు - పోలక్ = చక్కఁగా - ద్విరదములు = ఏనుఁగులు - ద్వీపములు = లంకలు - తేర్లు = రథములు - ఘన, శ్రీలు = మేఘములయొక్క, అంద

ములుగలవి - ఎల్లులు = గొడుగులు - ఏ. వ. ఎల్లి, - నురుఁగులు - అలలు = తరంగములు - గుత్తాలం - కన్ = అగుటవలన - నరకు, దండు (సేన) - కడలిన్ = సముద్రమును - ఊఱడుగా = లక్ష్యపెట్టునుగదా ?

సస్మితుండగుచు = చిఱునవ్వుతో - అనిరూఢ = అప్రసిద్ధ (క్రిందఁ జెప్పఁబోవు ప్రకారము కృష్ణుని వర్ణింపమిచేత నప్రసిద్ధకవి యగుచున్నాఁడు.)

౪౪. తత్, జీవన, ఇంధన, ఉద్దీప్త, హేతి, ధూమ, సంఘ, దురాసదున్ = వాని, ప్రాణమనియెడి, కట్టెలచేత, రాఁజివేయఁబడుటచేతఁగల్గిన, కత్తులనెడి, పొగయొక్క, సమూహముచేత, చూడ నలవి గాకున్న - తోయ + జాత, నేత్రున్ = నీటి+పుట్టువులగు పద్మముల వంటి, కన్నులుఁ గలట్టియుం - భగవంతున్ = పరమాత్ముఁడైనట్టియుం - భవిష్ణున్ = వృద్ధినొందు స్వభావముగలట్టియుం - విష్ణున్ = విష్ణునంశమైనట్టియుం - భక్త, ఆపత్, అసహిష్ణున్ = దాసుల, కష్టములను, చూడలేనియట్టియుం - జిష్ణున్ = జయశీలుఁడైనట్టియుం - కృష్ణున్, బాడబాగ్నిన్ = బడబానలమును - తెలియం = తెలిసికొమ్ము.

జరీజృంభమాణంబు = అధికముగా వృద్ధిపొందుచున్నది - నానా స్యందన, సందోహంబునన్ = ఎల్ల, తేరుల, గుంపులో - ఇయ్యెడన్ = ఇచ్చోట.

ప్రేలన్ = వేలితో - పోలన్ = చక్కఁగా నిర్దేశించుచు = ఏర్పఱుచుచు.

౪౫. సత్యా, కాంత = సత్య, భామ-తనువున్ = దేహమును తాల్చిన, కంతు, శక్తి = ధరించిన, మన్మథుని, ప్రభావము - అనన్ = అనిపించునట్లు- ఎంతేనియున్ = మిక్కిలి యెక్కువగ - తనరన్ = ఒప్పఁగా - ఘన, దివ్య, అస్త్ర, చయంబున్ = తుఖ్యల్, అనేక, రాక్షసబలున్ = క్షోభ

పెట్టుచున్న, పెక్కు, రక్కసులకు - కరంబు, ఉద్ధతిన్ = మిక్కిలి, ఘో
రనృత్యముతో - భీకరముగాన్ = భయంకరముగా - క్రాలన్ = ప్రకాశించు
చుండఁగా - ఇతఁడు = ఈ - వనజాక్షుండు = పద్మనేత్రుఁడగు కృష్ణుఁడు -
పద, కదన్ = పదమటి, వైపున - వామ, అస్త్ర, సంపన్నుఁడై = సుందర
మైన, ఆయుధములతో, కూడి - కనన్ = మాడఁగా - శృంగార రసంబు -
వీరరసమున్ - కౌఁగింటనున్ - కూర్చుచున్ = చేర్చుచు ఒప్పెడును.

౪౬. నిజ, పక్ష, ఆక్షేప, నిర్యత్, నిరుపమ, పవన, ఉన్మేష, కల్మాషిత, అశేష, జల, అబ్ధి, వ్రాతుఁడు = తన, ఱెక్కలను, ఎక్కుడుగ వీచుట చేత, కలిగిన, సాటిలేని, గాలియొక్క, వ్యాపనముచేత, బురద బురదగాఁ జేయఁబడిన, ఎల్ల, నీరును గల, సంద్రముల, సమూహములు గలవాఁడును - ఈషత్, స్వ, భుజ + బల, సమాసాదిత, అదిత్య, యోష, వ్రజ, పీయూషుండు = కొద్దిపాటిభాగమున, తన, చేతి + బలిమివలన (స్వభుజబలముతో నీషద్భాగమువలన), పొందఁబడిన, దేవతలలోని, వీరభటుల, సమూహముయొక్క, అమృతము గలవాఁడు - దేవతలనందఱను కడు చులుకనగ జయించి వారి యమృతమును దీసికొనిపోయినవాఁడు(పూర్వగాథ: తల్లియగు వినతయొక్కయుం తనయొక్కయుం దాస్యములను విడిపించుకొనుటకు సవతి తల్లియగు కద్రువయొక్క కోర్కి ప్రకారము అమృతకలశమును దేవతల యొద్దనుండి యెత్తుకొనివచ్చెను.) మావ్యత్, ఫణి, దశన, నఖ, భ్రాజమానుండు = ప్రకాశించెడి, పాములుగల, పల్లు (ముక్కు) తోడను, గోళ్లతోడను, ఒప్పువాఁడును - దుర్, మ్లేచ్ఛ, జన, గ్రాసుండు = దుష్టులగు, మ్లేచ్ఛజాతి, మనుష్యులను, భక్షించినవాఁడును - [కద్రువకోర్కెదీర్పనమృతము తేఁబోవునపు డాఁకలిమాన్పుకొనుటకేమైన నాహారమిమ్మని కోరి తండ్రియగు కశ్యపునియాజ్ఞ ప్రకారము మ్లేచ్ఛజాతివాండ్ర నందఱిని భక్షించెను.] పక్షీశ్వరుఁడు = పక్షిఱేఁడగు గరుడుఁడు - తత్పతాకన్ = ఆయన టెక్కెము

నందు - శ్రుతి, తనుస్ఫారుఁడు = వేదమేశరీరము. దానిచేఁ బ్రకాశించు వాఁడు - వేదమూర్తిఁబో౯ = అగుచున్నాఁడు. (వర్తమానధర్మమును దెల్పెడి తద్ధితము).

౪౭. బొందళంబు = రూ. బొందడము = (బొంత + దళము) = కవచము - బొమిడికము = ప్ర. మకుటము = కిరీటము - పొదిని = అమ్ముల పొదిని = తూణీరమును - వింటిన్ = ధనుస్సును - మేల్, కుందనంపు, తేరన్ = మేలిమి, అపరంజితోఁ జేయఁబడిన, రథమువిూఁద - వీఁడె = ఇఁడుగో - కొాలువాఁడు = ప్రకాశించుచున్నాఁడు-నెయ్యుఁడు = ప్ర. స్నేహితుఁడు - మందలించు = సంభాషించు.

౪౮. ఆజిన్ = యుద్ధమందు - వీర, ఉద్భటులు = యోధ, శ్రేష్ఠులగు - పలువురు, దొరలు = పెక్కురు, ప్రభువులు - ధృత, అంజలిపుటులు = ధరింపఁబడిన, దోసిలి లనెడి, దొన్నెలుగలవారు - అగుచు - నాసీరమున్ = ముందరి సేనను - కంచుచున్ = ఆజ్ఞాపించుచు - అతులితమున౯ = సాటిలేక - అంతక, ఆశా, ముఖంబునన్ = యముని, దిక్కగు దక్షిణపువైపుయొక్క, మొగదలను - అలరెన్ = ఒప్పెడిని.

గఱులతోడి = ఱెక్కలుకల-గిరితెఱఁగునన్ = కొండవలె - సుత్రాముఁడు = సుఖమైన త్రాణనముగలవాఁడు = సుఖముగల్గునట్లు రక్షించువాఁడు = ఇంద్రుఁడు - గోల = కలకలము - వ్రేఁగు = అధికము.

౪౯. ఓహరీ = ఓయి యింద్రా - ధనుః, టంకృతులు = (కృష్ణుని) వింటియొక్క, టంగుటంగుమనుధ్వనులు ఇంకనింకన్ = అంతకంతకునెక్కువగ - అరి, కర్ణ, పుట, మహత్, ఆతంక, ఆవహములు = శత్రువుల, చెవి, రంధ్రములకు, గొప్ప, బాధను, కలుగఁజేయునవి - కాన్ = అగుట వలన - కులమహీధరములు = కులపర్వతములు - మాఱుసెలంగన్ =

ప్రతిధ్వని యిచ్చునట్లును - దిగ్గజములు - బధిరములు = చెవిటివి-కాఁగన్ = అగునట్లును - బ్రహ్మాండ భాండంబు - పగులునట్లును - దుందుభిధ్వనులు - అమందముగన్ = అధికముగ - భువన, క్షయ, అంబుధి, రవ, శంకన్ = లోకములయొక్క, ప్రళయకాలమందలి, సముద్రపు, ధ్వనిగాఁబోలునను, సందియమును - కలిగింపన్ = కలిగించునవి యగుటచేతను - కరి, ఘటా, కోటి, ఘీంకరణంబులన్ = ఏనుఁగుల, సమూహముయొక్క, ఘీంఘీమ్మ నెడు ధ్వనులును - వాహ, హేషా, రవంబులు = గుఱ్ఱములయొక్క, సకి లింపులయొక్క, ధ్వనులును - విశేషముగ - త్వంగత్, శతాంగ, రథాంగ, నేమి, ధ్వానములు = పరిగెత్తుచున్న, రథముల, చక్రముల, పట్టాలయొక్క, ధ్వనులును - భట, ఉద్భట, హుంకృతులు = సైనికుల, అధికములగు, హుంహుమ్మనెడి కేకలును - ఘనముగన్ — అధికముగ - వెలయన్ = ఒప్పు చుండుటచేతను - అద్భుతంబు = ఆశ్చర్యకరమైన - కోలాహలంబు = కలకల ధ్వని - నెగడుచున్నది = వృద్ధిపొందుచున్నది.

ఆహవము = యుద్ధము - ఆవహిల్లెనా = కలిగెనా (ఆరంభింపఁ బడెనా) - నాసీర = సేనాముఖమునందు - గదాధరుఁడు = కృష్ణుఁడు - సవిధ = సమీప - మహారథ, పరివృతుఁడు = పదునొకొండువేల విలు కాండ్రతో నొంటరిగఁ బోరఁగల మేటియోధులచేత, చుట్టుకొనఁబడిన వాఁడు - వీరునికిన్ = శూరుఁడగు నరకునికి - అడ్డముగన్ = నడుమను = ముందుగా - అడ్డంకులు = నిరోధకములు = ఆటంక కరములు - ఒడ్డి = వ్యూహములు పన్ని - పెక్కు, పెను, పెనఁకువ, జోదులన్ = అనేకము లైన, గొప్ప, యుద్ధములు చేసియున్న, వీరభటులను - చక్కాడు = చంపు.

౫౦. శుండాల, అద్రి, గళత్, మద+అంబు, ఝరములన్=ఏనుఁగులని యెడి, కొండలనుండి, కాఱుచున్న, మదపు + నీటియొక్క, ప్రవాహము లనియెడి, సెలయేఱులును - శుంభత్, రథాంగంబులున్ = ఒప్పుచున్న,

రథచక్రము లనియెడి చక్రవాక పక్షులను - ఉద్దండ, క్రవ్య+ భుక్, ఉద్ధ, సింహములు = భయంకరులగు, మాంస + భక్షకులగు రాక్షస, శ్రేష్ఠు లనియెడి, సింహములు - ప్రోద్యత్, ఖడ్గముల్ = మిగుల ప్రకాశమానములగు, కత్తులనియెడి ఖడ్గమృగములు -క ల్గ = ఉండుటచేత - ఉచ్చండంబు = మిగుల భయంకరము - అరి, సైన్య, కాననములన్ = శత్రుసేనయనెడి, అడవులను - శార్ఙ్గ, చ్యుత, అస్త్ర, అర్చిః, ఉగ్రుండు = శార్ఙ్గమనెడి ధనుస్సునుండి, విడువఁబడిన, బాణముల, కాంతులనెడి మంటచేత, భయంకరమైన - వాఁడగు కృష్ణుఁడు - మహాగ్ని, కైవడిన్ = దావానలము, వలె- ఇప్వడిన్ = ఈ సమయమున - ఘోరంబుగాన్ = భయంకరముగాఁ కాల్చెను. అలం. రూపకశ్లేషోపమాసంకరము.

౫౧. ద్విరద, స్కంధ, గతుల్ = ఏనుఁగుల, మూపురములయందు, ఉన్నవారు-మహాత్, అసుర, భటుల్ = గొప్పవారగు, రక్కస, బంట్లు - విష్ణ, అంబక, ఛిన్నలు = కృష్ణుని, బాణములచేత, నఱుకఁబడినవారు - ఖర + రుక్, మండలి, ఖండనంబున్ = తీక్ష్ణమైన+కిరణములుగల సూర్యుని యొక్క, బింబమును, బ్రద్దలుచేయుటను - కావించుచున్ = చేయుచు - సుర, విద్వేషుల, మోములు = దేవతలకు, పగతురగు రాక్షసులయొక్క, ముఖములు - తత్, హతిన్ = ఆకృష్ణుని బాణముల, దెబ్బలచేతను - పొరిన్ = క్రమముగా = ఒకటి వెనుక నొకటిగ - కాల, రుచిన్ = నల్లని, కాంతిని - భజించి = పొంది - అఘముల్ = పాపములు - పోలెన్ = అనిపించునట్లు - గత, ఉన్మేషంబులు = పోయిన, వేఁడిమిగలవి - వడిన్ = వేగముగ - క్షోణిన్ = భూమిమీఁద - పడును.

౫౨. శునాసీరా = ఇంద్రుఁడా [వ్యు. శునాః = సమృద్ధములుగాఁ జేయఁబడిన + సీరా = నాగేళులు గలవాఁడు - వర్షించి భూమిని దున్నుటకుఁ దగినదానిగఁ జేయువాఁడని, యర్థము. శ్రేష్ఠమైన సేనాగ్రభాగము

గలవాఁడనితా. రూ. సునాసీర = శోభనమైన నాసీరమునుగలవాఁడు, అనఁగా శ్రేష్ఠమైన సేనాగ్రభాగముగలవాఁడనియర్థము.

౫౩. చక్రి = చక్రాయుధమును ధరించు వాఁడగు కృష్ణుఁడు - శేఁగన్ = విజృంభించుటచేత - సింధురములు=ఏనుఁగులు - ఇషు, విచ్ఛిన్న, కంధరములు = బాణములచేత, నఱుకఁబడిన, కంఠములుగలవి సప్తులు = గుఱ్ఱములు - కృత, దీర్ఘ + సుప్తులు = కలుగఁజేయఁబడిన, పెద్ద + నిద్దుర (=చావు), కలవి - నాయకులు = సేనాపతులు - కాయ, సంలగ్న, సాయకులు = దేహమున, నాఁటుకొనియున్న, బాణములు గలవారును (అగుచున్నారు).

౫౩. (ఉరగారి...శుండలన్) ఉరగ + అరి+కేతన = ఉరముతో గమనము చేయునవియగు పాములకు+శత్రువగు గరుడుఁడు+టెక్కెమందుఁ గల కృష్ణునియొక్క, శర = బాణములయొక్క, ఓఘ = సమూహముచేత, ఖండిత = నఱికివేయఁబడిన, అసుర = రాక్షసులయొక్క, దంతి = ఏనుఁగుల యొక్క, దంత = పల్లులతోడను, కట = చెక్కిళ్లతోడను, శుండలన్ = తొండములతోడను - స్ఫురత్, ఊర్మి పూరములు = ప్రకాశమానములగు, తరంగములతోడి, ప్రవాహములుగల-అసృక్ , నదుల్=నెత్తుటి, ఏఱులు - తద్దయున్ = మిక్కిలి - వడితో - ధరను పాఱుచున్నయవి - చుమ్ము. ఛం. మంజుభాషిణి - సజసజగ - 9-వ యక్షరముయతి.

(నాసీర...నిరీక్ష్యుండు) ముందరి సైన్యమును, సంహరించుటచేత, సముదిత = కలుగఁజేయఁబడిన, సమతిశయ = మిక్కిలి యెక్కువైన, రుట్ = రోషమనియెడి, ఆశ్రయాశ = అగ్నిచేత, శోణీకృత = ఎఱ్ఱగాఁ జేయఁబడిన, వీక్షణ = కన్నులయొక్క, యుగళ = ద్వయమువలన - దుర్నిరీక్ష్యుండు = చూడనలవి గానివాఁడు - ప్రేరితుండు = ప్రోత్సాహపెట్టఁబడిన

వాఁడు - స్వ = తన - జన్య, ఉన్ముఖుండు = యుద్ధమునకు సిద్ధపడినవాఁడు - అభిముఖుండు = ఎదురుగాఁ బోవువాఁడు - సరగునన్ త్వరగా.

౫౪. వేగన్నుల వేల్పు = సహస్రాక్షుఁడు - విలోకించి = చూచి - దండు, గండు = సేనయొక్క, శౌర్యము-మెండు = అధికము.

(దాడి......కఠోరతన్) దాడి - ప్ర. ధాటి = దండయాత్రయందలి, నెఱ = మగఁటిమిగల, గోడిగల = ప్ర. ఘోటికల = ఆఁడుగుఱ్ఱముల యొక్క, తండముల = సమూహముయొక్క, రింఖా = గిట్టలయొక్క, తాడన = దెబ్బలయొక్క, కఠోరతన్ = చుఱుకుఁదనముచేత - మృధ, క్షితిన్ = యుద్ధ, భూమియందు - ధూళీ, పాళియె = దుమ్ము, సమూహమే-సరోజహిత, వాజిపర, రాజిన్ = సూర్యుని, అశ్వశ్రేష్ఠమును-సమూహమును చూడఁగనునీయదు = చూడనీయదు - ఇది = ఈదుమ్మును, చూవె=సుమీ. ఛం. వనమయూరము: భజసనగగ - 9-వ యక్షరముయతి.

దేవరా = ప్రభువా ! తిలకింపుము = చూడుము-కనలి = కోపించి - మావటీల, మేల్, వాఁడి, అంకుశంబులచేత = మావంతుల (ఏనుఁగులను తోలువారి) యొక్క, ఎక్కువ, పదనుగల, అంకుశము (ఏనుఁగులను తోలెడియినుపసాధనము) లచేత - విదారితములు = చీల్పఁబడినవి. (పరిభ్రమణ......రావములను) పరిభ్రమణ = అత్యధికముగఁ దిరుగునట్టి, పారిప్లవ = సంచారములచేత, కపోల = చెక్కిళ్లయొక్క, మూల = మొదటను, సంభ్రమ = తొందరతో, బంభ్రమ్యమాణ = తిరుగుచున్న, బంభర = తుమ్మెదలయొక్క, ఝుంకార = ఝుంఝుమ్మను, ఆరావములన్ = ధ్వనులచేతను - ఘీంకారముల = ఏనుఁగుకూఁతల - సమతిశయ, రయ, సంచరణ, సంచలిత, సకల, భూ, భాగంబులన్=మిక్కిలి యెక్కువైన, వేగముతోఁ గూడిన, సంచారములచేత, కదలింపఁబడిన, ఎల్ల, భూమియొక్క, ప్రదేశములును గలవి - నాగంబులు = ఏనుఁగులు - కుపితులు = కోపపెట్ట

బడినవారు - రౌతుల, కరటులచేతన్ = రాహుత్తుల (గుఱ్ఱముల నెక్కిన యోధుల) యొక్క, కొఱడాదెబ్బలచేత - పరిభవమున్ = అవమానమును - గోఱిసెచిప్పలు = గిన్నెలవంటి డెక్కలు - ధరా, పరాగ, సమూదయంబులు = భూమియందలి, దుమ్ముయొక్క సమూహములు - సరయంబులు = వేగముతోఁ గూడినవి - హయంబుల = గుఱ్ఱముల - ప్రళయ, ప్రభంజన, అహత, వలాహక, సత్వరంబులు = కల్పాంతమందలి, వాయువుచేత, విసిరి కొట్టఁబడిన, మేఘముల యొక్క, వేగమువంటి వేగముగలవి - శతాంగ, నికరంబు = రథ, సమూహము - పదునిడఁబడిన = సానఁబెట్టఁబడిన = ఈటెల కోటుల = అంచుల - నెఱ, ఒరయిరన్ = అధికమైన, రాపిడుల చేత - మిడుఁగురులు, పిండు చేన్ = నిప్పురవల, సమూహముచేత - కవ్వాదారి = కృష్ణవర్త్మ = అగ్ని - కాలరుల = కాలిబంట్లు - వెన్నునరదము = ప్ర. విష్ణురథము - కాదువఁబడియెన్ = ముట్టడివేయఁబడెను = సంకటము = కష్టము.

౫౫. జ్వాల, ఉద్వేలము = ప్రకాశ మనియెడి మంటలచేత, మేరమీఱి యున్నదియగు - కరాలము = కొట్టు - సంత్రాసభూతంబు = భయమును బుట్టించునదియగు - పరిఘము = ఇనుపకట్లగుదియ - వ్యాలోలత్, కుంతము = మిక్కిలి చలించెడి, ఈటె - దురంతముల్ = పొంద నలవిగానివియగు - బల్గొడ్డండ్లన్ = గండ్రగొడ్డళులచేతను - వాల్, తూఁపులన్ = వాఁడిగల, బాణములచేతను - చాలన్ = అనేకములగు - వాలులన్ = కత్తులచేతను - ఇటన్ = ఈప్రక్కను - చక్రాయుధుండు = కృష్ణుఁడు - ద్విషత్, జాల, ఉన్మగ్నుఁడు = శత్రు, సమూహమున, మునిఁగినవాఁడు - భగ్నుఁడు = బాధచెందినవాఁడు - కటా = అయ్యయో - వివిగ్నుండు = విశేషకోపముగలవాఁడు.

సుత్రామపుత్రా = ఇంద్రుని కొడుకవగునోయి జయంతా - డెందము చెందమునన్ = మనసువలె - బెగడువడునదిగాన్ = భయముం జెందు నదియని.

౧౬. అచ్యుత, ఆతత, బాణాసన, చ్యుతములు = కృష్ణుని, పెద్దదియగు, వింటినుండి విడువఁబడినవి - జిత్వరములు = జయశీలములు - మరుత్, రయ, జిత్, త్వరములు = గాలియొక్క, వేగమును, జయించు, వేగముగలవియైనగు - సాయకంబులు = బాణములు - మహిత, భా, నాయకములు = పూజ్యమగు, కాంతివలన, శ్రేష్ఠములైనవి - సకలశత్రువులను - శకలములుగన్ = ముక్కలు ముక్కలుగ - కూల్చెను.

౧౭. శౌరి, ధనుః, విముక్త, శర, జాత, విదారిత, దేహులు = కృష్ణుని, వింటినుండి, విడువఁబడిన, బాణ, సమూహాముచేత, ముక్కలు చేయఁబడిన, ఒడలుగలవారగు - దేవ, అరులచేతన్ = వేల్పుల, పగతురగు రక్కసుల చేత - భిన్నుఁడు = చీల్పఁబడినవాఁడు - వారక = ఎడలేక - అయ్యినున్ = ఆసూర్యుని - వారణ, రాజముల్ = గజ, శ్రేష్ఠములు - సవిధ, నాక, మహా+అంగణమందున్ = (మిక్కిలి యెత్తుగలవగుటచేతఁ దమకు) చేరువనున్న, ఆకస మనియెడి, పెద్ద, ముంగిటియందు - సారెకున్ = మాటిమాటికి - తుండముల్ = తొండములను - చాఁచుచు - వడిలో - పమధు, జాలముచేన్ = తొండములతుంపురుల, సమూహాముచేత - సేద = ప్ర. స్వేద = బడలికను - తీర్చెడిన్ = పోఁగొట్టుచున్నవి.

నింగి, ముంగిటన్ = ఆకసమను, ముంగిటియందు - తమ్ములు = ప్ర. పద్మము - ఇమ్ము = అధికము - మానుసులు = ప్ర. మనుష్యులు - క్రమ్మరు = తిరుగు - మిన్ను+వాఁకన్ = ఆకాశ, గంగయందు - తామేళులు = రూ. తాఁబేళులు - లోమశంబులు = రోమశములు - వ్యు. రోమములు గలవి - ముద్దరాలా = ఓసి ముగ్ధాంగనా.

౧౮. హరి, శర, దారిత, అరి, వదన, ఓఘము = కృష్ణుని, బాణముల చేత, నఱుకఁబడిన, శత్రువుల, ముఖ, సమూహము-పైకిన్ ఎగయంగన్ - నింగిని = ఆకసమునందు, - పయోజ, రాజి = పద్మ, సమూహము - పరఁగును- నరులు - వారణ, లూన, రద, అంస, భాగులై = ఏనుఁగులయొక్క, నఱికి వేయఁబడిన, దంతములను, మూపుర, ప్రదేశములందుగలవారై - ఒనరంగన్ = చక్కఁగా - శృంగులు = కొమ్ములుగలమనుష్యులు - కనంబడువారు - కంక ముక్తముల్ = బాణములచేత, నరుకఁబడిన - శిరములు - లోల, వాల ములు = సంచలించెడి, తోఁకలును - లోమశ, కూర్చముల్ = రోమము లున్న, తాఁబేళ్లు.

అస్మత్, ఉపకృతికొఱకున్ = మా, మేలుకై - కలనికిన్ = యుద్ధ మునకు - పోఁకు, మూఁకల, గొంగచేతన్ = రాక్షస, సమూహముయొక్క, వినాశకుఁడగు కృష్ణునిచేత - సకల, భూత, సంతతి = ఎల్ల, పిశాచ, సమూ హమును - సంతర్పితము = తృప్తిపఱుపఁబడినది.

౧౯. డాకినులు = పిశాచస్త్రీలు - అస్ర, పూరముల్ = రక్త, ప్రవాహములచేతను - వేదండ, ఉగ్ర, తుండంబులన్ = ఏనుఁగుల, భయం కరములగు, తొండములచేతను - యోగినులున్ = కాళికయొక్క సేవకు రాండ్రగు సెనమండ్రు యోగినులును-పిశాచులును - పాలలన్ = మాంసముల చేత - మహాభోగంబులన్ = గొప్పగొప్ప సౌఖ్యములను - పొందఁగాన్ - లలిన్ = ఉత్సాహముతో - కాలఖండ, గిళన, ఉల్లాసుల్ = కడుపు లోని నీటితిత్తి క్రిందమాంసపు, ముక్కలను, తిన, ఉత్సహించు - కూశ్మాం డులు = రూ. కూష్మాండులు = ఈపేరిటి పిశాచులు - విలాసుల్ = సంత సించుచున్నారు - మహత్, ఉజ్జ్వల, బేతాళులు = మిగుల, ప్రకాశమాను లగు పిశాచావేశముగల మృతశరీరములు - రక్షః, పాళిక, ఆంత్ర, ఆళులన్ = రాక్షసుల, సమూహముయొక్క, ప్రేఁగుల, సమూహమువలన - హస్త

తాళులు = చేతులతో, తాళములు వైచువారును - కన్ = అగుటచేత. (ఇదిబీభత్సరసము. ఆరభటీవృత్తి.)

ప్రేరిత = ప్రోత్సాహ పెట్టఁబడిన - వేగంటీ = ఇంద్రా - పోటు = యుద్ధము - నర్తనంబొనర్చు = ఆడు - నగ, శత్రువు = పర్వత, విరోధియగు నింద్రుఁడు - నగి = నవ్వి - నర్తనము = ఆఁట - ఆలమందు = యుద్ధమున - ఎక్కైవడి = ఎట్లు - చెఱలాడఁగ్ = తిరుగ - ఉపకంఠమునఁ = సమీపమున - త్రుమ్మరు = తిరుగు - వైకుంఠ = కృష్ణుని - మంటమారి = మహాకోపి - మనవైరి మనశత్రువగు నరకుఁడు - అతనిఁ = ఆకృష్ణుని - పొదువఁ = ముట్టడించుటకు - దర, కరుఁడు = భయమును, పుట్టించువాఁడు - దర, కర, రిపుచేఁ = శంఖము, చేతియందుఁగల కృష్ణుని, శత్రునిచేత - చక్రి = కృష్ణుని - పెద్ద నిదురఁబొందెఁ = చచ్చెను - పోరు, ఓరెపు, తిండిపోతు = కలహమును, అన్నమును, ఎక్కువగాఁదిను నారదుఁడు - నయన, సహస్రంబుఁ = కన్నులు, వేయింటిని, అబ్బురంబు = ఆశ్చర్యము - తివిచికొను = ఆకర్షించుకొను, శతమన్యువు = ఇంద్రుఁడు - సర్వ, ఆశ్చర్య, గృహంబు = ఎల్ల, అచ్చెరువులకు, చోటు - విగ్రహంబునఁ = యుద్ధమునందు - ప్రధన, కథ = యుద్ధపు చరిత్రము - వాఁడుగా = అడుగో - వాలు, మగండు = మేటి, శూరుఁడు - బలాహకంబు భంగిఁ = మేఘమువలె - ప్రబల, రోష, భాషణ, మారుత, ప్రేరితుఁడు = మిగుల, కోపము తోడి, మాటలనియెడి, గాలిచేత, ప్రోత్సాహ పఱుపఁబడినవాఁడు - అవిరత, శర, వర్ష, పరంపరఁ = ఎడతెగని, బాణములనెడి నీటియొక్క, వానల, సమూహమును - గిరియందువలెఁ = (మేఘుఁడు) కొండమీఁద కురియునట్టులు - హరియందుఁ = కృష్ణునియెడఁ.

౬౦. సకలములను - శకలంబులఁగాఁ - చేసి - పొరిఁ = అధికముగా - క్రోలు = త్రాగునట్టి - పాంథులు = బాటసారులు - ఆసెఁ = త్రాగెను.

౬౧. శర, భిన్నుఁడు = బాణములచే, భేదింపఁబడిన - అడిచెన్ = కొట్టెను - బోన్ = తగును - హరి, భుజ, హలిచేన్ = కృష్ణుని, చేలి, బెబ్బ చేత - పదరు = నుసి.

౬౨. భిండివాలములన్ = రూ. భిందిపాలము, భిండిపాలము=విడిచి వాటు గుదియలను - భీకర, కరవాలములన్ = బెట్టిదపు, కత్తులను - శూల ములన్ = కొఱ్ఱులను - మొగిన్ = క్రమముగా - పఱపెన్ = ప్రయో గించెను - అమ్మచెల్ల=బోరా, అడలకు=వెఱవకుము-వాలు, తూఁపు, గములన్= పదునుగల, బాణముల, సమూహము చేత - రూపుమాపెను. వ్యా. వాలు+ తూఁపు=వాలుఁదూఁపు - కర్మధారయసమాససంధి.

౬౩. హరిచేత = కృష్ణుచేత - పఱపఁ బడినది = ప్రయోగింపఁబడి నది-హరికరణి=సూర్యునివంటి - సుదర్శనము = చక్రము, సురరిపు = (ముర) రక్కసుని - శిఖరి, శిఖరములన్ = కొండ, కొమ్ములను - యుగాంత, గంధ వహువలెన్ = ప్రళయ కాలమందలి, వాయుదేవునివలె - తునిమెన్ = ఛేదించెను.

సోత్కంఠముగా = (స+ఉత్కంఠము+గాన్) = సంతోషముతోడి తొందరతో = తహతహతో - ఉత్సవము = వేడుక = పండుగు - అతి లంఘింపఁబడియెన్ = దాఁటఁబడెను = విడిచి పెట్టఁబడెను - గత, జల, సేతు, బంధనము = ఎండిన, నీటికి, వంతెన, కట్టుట - చాలునీ...విచారము చేతన్ = గడచిన కార్యమునుగూర్చి విచారపడిన లాభము లేదు.

౬౪. అమరారి = నరకుఁడు-సమరమునకున్=యుద్ధము నిమిత్తము - గరుడవాహున్ = కృష్ణుని - పెనుమొనతోడన్ = పెద్దసేనతో - కూడ ముట్టి = వెంబడించి - సొరిదిన్ = క్రమముగా - చిత్తంబుతోడన్ = మన స్సుతో - ఈశున్ = శివుని - ఘనులతోడన్ = మబ్బులతో - గాలిని - పోలెన్ = (ముట్టడించిన) యట్లు - చుట్టుకొనియెను. అలం. ఉపమ.

ఎట్లు = ఏల - మానవ, అద = పొలసు (మాంసము), తిండియగు రక్కసుని.

౭౫. అరిబలములు - బలశౌర్యములను - పొందినవయ్యును - జిత, పవన, రయములన్ = గెలువఁబడిన, గాలియొక్క, వేగములు గల = వాయువేగముకంటె నెక్కువ వేగముగఁబోవు (ఇది వెనుకటి సమాసము లోని శరయను పదమునకు విశేషణము) - మురశాసన, శార్ఙ్గ+ధనుః, పరి ముక్త, శర, అర్చులన్ = మురునిఁజంపినవాఁడగు కృష్ణుని, కొమ్ము + వింటి నుండి, విడువఁబడిన, బాణముల, కాంతులనెడి మంటలచేత - పరగునన్ - వెంటనే - పొరిపొరిన్ = క్రమక్రమముగ - అణఁన్ = నశించెను.

హస్త, లాఘవంబు = చేతి, వడి - వాక్, మనః, గతులకున్ = మాటలయొక్కయు, మనస్సు (ఊహ) యొక్కయు, నడకను - అతిక్ర మించు = దాఁటు = మీఱు.

౭౬. ములుకులు = బాణములు - కోదండమునన్ = వింటను - కూర్పఁబడవు ఒక్క = సంధింపఁబడవు కాఁబోలును - దొననుండియే = ప్ర. తూణీరము నుండియే = పొదినుండియే - సారెకున్ = వేర్వేరుగ = అనేక పర్యాయములుగ - ఘోరంబుగాన్ = భయంకరముగా - ఒప్పారున్ = బాగుమీఱును - దాననే = ఆబాణమువలననే - ఒక్కుమ్మడిన్ = ఒకటే విధమున - బిట్టురువడిన్ = మిగులవేగముగా - సంఘటన, స్ఫార, చంచత్, స్ఫులింగ, ఛటలచేతన్ = (ఒకటి నొకటి) తాఁకుటవలన, అధికముగ, మెఱయు, మిడుఁగురుల యొక్క, కాంతులచేత - పత్ర, ఆళి = బాణ, సమూహము - బలిసి = అతిశయించి - సంఘటన... మునుపె = అదివఱకుఁ బ్రయోగింపఁబడిన బాణము శత్రుబాణము నొండొంటి నొఱసికొని యందు వలనఁ గలిగిన నిప్పుచేత నవి తగలఁబడుచున్నవి - అవియట్లుండఁగానే - ఢాకన్ = తీవ్రముగా - వీఁకన్ = విజృంభణముతో - ద్వాదశ+ఆత్మ =

పద్రెండు, రూపములుగల సూర్యునియొక్క - రక్షః, తిమిరము = రాక్షసులనెడు, చీఁకటిని.

బవరంబు = యుద్ధము = ప్ర. ప్రహారము - డెప్పరంబు = రూ. డెప్పరము = ప్ర. దుర్భరము = సహింపఁ గూడనిది-పీడన్ = విడుచుటకు.

౬౭. ఆధోరణులు = ఏనుఁగులనెక్కు యోధులు - త్యక్త, విగ్రహులు = విడువఁబడిన, దేహములు గలవారు - త్యక్త, విగ్రహులునై = చచ్చియు - స్వః, తరుణీ, హస్తినులు = దేవతాస్త్రీలగు రంభాదులనెడి, ఆఁడయేనుఁగులు - అబ్బన్=(తమకు) దక్కఁగా - ఉబ్బునన్ = సంతోషముతో - వక్షోజ, కుంభస్థలిన్ = స్తనములనియెడి కుంభస్థలములను - వర, ముక్త, ఆవళి, యుక్త, హస్తములన్ = శ్రేష్ఠములగు, ముత్యముల, హారములతో, కూడిన, చేతులతో - ఆస్ఫాలించుచున్ = చఱచుచు - వెరవు = ఉపాయము - గీఱుచున్ = చీరుచు - తత్, పుత్రుతోన్ = ఆకృష్ణుని, తనయుండగు మన్మథునితో - అనిన్ = యుద్ధమునందు - వేగింత్రు = తెల్లవార్తును కాలముపుచ్చుచుందురు = తెల్లవార్తురు.

చూడ్కి = చూపు - నిగుడ్పన్ = నిగిడించుట.

వేగింత్రు - రూ. వేగింతురు - తకారముమీఁది ఉకారమునకు లోపమైనది.

౬౮. కరులు = ఏనుఁగులు - వీఁక = ఏపుతో-కర్ణతాళములతోన్ = చెవులాడించుకొనుటతో - ఘీంకరణంబులు = ఘీంకారములు - తగన్ - ఒప్పుటచేతను - కంసారి, శస్త్ర, క్షతిన్ = కృష్ణుని, బాణపు, దెబ్బలచేతను-పొరిన్ = వరుసను - దాన, అంబు, కణంబులన్ = మద, జలపు, బొట్టులచేతను - గళిత, సత్, ముక్త, ఆసులన్ = తొల్పఁబడిన, మంచి, ముత్యపు, సమూహములచేతను - డాలులన్ = కాంతులచేతను - సరవంబులు = ధ్వని (ఉఱుము) లతోఁ గూడినవియును - తటిత్, అన్వితంబులు = మెఱుపులతో,

కూడినవియు - పృషత్, జాలంబులున్ = నీటిబిందువుల, సమూహము గలవియు - వృష్టి, ప్రస్తర, పాతంబులు=వానజాల్లగువడగండ్లు, పడునవియు - ఐనమబ్బుల, రుచిని = ఐనట్టి, మేఘముల, పోలికను - తాల్చున్ = ధరించుచున్నవి.

విశే. ఘీంకారము లుఱుములతోను ఏనుఁగులమీఁదఁ బడుచున్న కృష్ణుని బాణములు మెఱుపులతోడను కుంభస్థలముల నుండి పడుచుండు మదజలబిందువులు వర్షబిందువులతోడను కుంభస్థలములనుండి రాలు ముత్యములు వడగండ్లతోడను ఏనుఁగుల కాంతి మబ్బులతోను బోల్పఁబడినవి. అలం. ఉపమాయథాసంఖ్యల సంశ్లేషము.

ఉ॥ ఒక్కరుఁడు = ఒకానొక - కాలరి = కాలిబంటు - హరి, కాండ, గృహీతుఁడు = కృష్ణుని, బాణముచేత, కొనిపోఁబడినవాఁడు - ఔచు నింగిన్ = ఆకసమున స్వః, స్త్రీ, లలిత, అవతంస, సుమ, రేచిత, మధు, అభిషిక్తుఁడు = దేవతా, స్త్రీలయొక్క, మృదువులగు, కర్ణాభరణములైన, పుష్పములనుండి, కాఱిన, పూదేనెతోడ, నీరార్పఁబడిన వాఁడు - అయ్యు - శుండాల, గళ, ఉపరి, స్థ, చరణంబు + కన్ = ఏనుఁగు, మెడ, మీఁద, మోఁపబడిన, కాళులు గలవాఁడు + అనునట్లు - వ్రాలి = పడి - భీత, తత్, వ్యాళ, సముజ్ఝితుఁడు = బెదరిన, ఆయేనుఁగు చేత, ఎగురవేయఁబడినవాఁడు - తత్, కుచ, మండలంబునన్ = ఆగంధర్వస్త్రీయొక్క, స్తన, ప్రదేశమునందు - వెండియున్ = మఱల - వ్రాలెడున్ = పడుచున్నాఁడు.

ఆక్రందనము = రోదనధ్వని = క్రందు - మురహర, శర, దుర్దిన, అర్దితులది = కృష్ణుని, బాణములనెడి జలములయొక్క, నిరంతర వర్షముచేత, బాధపెట్టఁబడు వారిది-సంభ్రమంబునన్ = సంతోషముతోఁ గూడిన తొందరతో-మడిసెనా=చచ్చెనా.

20. తేర్చి = ఓదార్చి = ప్రతిమాలి - కేరి = పరిహసించి - రోష మునన్ = రోషముతో - చూచి - ఆజికిన్ = యుద్ధమునకు - పురికొల్పి = ప్రోత్సాహపెట్టి - రుచి = ఆసక్తి - తీవి = ఉత్సాహము - ఎలర్పఁగన్ = అతిశయింపఁగా - అభిముఖ్యముగన్ = ఎదురుగ.

21. ఇద్ధ, క్రుధా, రక్త, దృక్, భీమంబుగన్ = ప్రసిద్ధమగు, కోపము చేత, ఎఱ్ఱఁబాఱిన, కనులవలన, భయంకరమైనది - అపరాఙ్ముఖంబు = వెనుక దీయనిదియౌనగు - విపక్షువదనమును - ఏమి - ఈక్షింతును? ఇఁకను - తత్, క్ష్వేళ = వాని, సింహనాదమును - గుణ, ధ్వానమును = నారి, మ్రోఁతను= ధనుష్టంకారమును - ఏ వేమనుచు న్వినువాఁడ - హృత్, క్షతులన్ = రొమ్మునందలి, గాయములను గూర్చి - నేనేమంచు - ఆడంగలన్ = చెప్పఁ గలను - చాన్ = చచ్చుట - మూడన్ = సిద్ధించుటను - కనినాఁడ - ఈ, సంగ్రామ, దారిద్ర్యమున్ = ఇట్టి, యుద్ధమునందలి, దుర్దశను - ఏమందును.
వ్యా. భీమంబున్న పరాఙ్ముఖంబు = భీమంబున్ + ను + అపరాఙ్ముఖంబు - అచ్చుపరమగునపుడు ద్రుతమునకు ద్విత్వరూప సంశ్లేషము.

22. మహాత్, ఉద్ధతులన్ = మేటి, శూరులను - ముఖ్యులు = మొదలగువారు - స్వ, దోర్బలమునన్ = తన, భుజశక్తిచేత - సమరం బునన్ = యుద్ధమునందు - క్రక్కునన్ = వేగముగా - ఉక్కడంచితిన్ = రూపుమాపితిని - అంచు - వారిచేన్ = వారిని చంపిన కారణముచేత - అఖర్వమున్ = మితిమీఱిన - గర్వమును - కాంచకు = పొందకుము-ఏమి= చుమీ - ఇద్ధ, బలున్ = ప్రసిద్ధ, శూరుని - మహామహున్ = మహా శౌర్యుని.

23. ఓరీ = ఓనరకా - కంక, ఆములు = రాపులుగు, మొదలగు - పులుగుల్ = పక్షులు - నీమాంసంబుభుజింపఁగోరి - నీడాలు (టెక్కెము) పైనాడుచు - నీమృత్యు, ఉదయము (కలుగుట) యొక్క, సూచకంబులు - అగుచున్-నిండారున్ = మూఁగుచున్నవి - నీవు - ఇష్ట - భీమ, ఆజిన్ = బెట్టిదపు, పోరున - మత్, కాండ, విఖండితుండవు = నా, బాణముల చేత,

నఖుకఁబడిన వాఁడవు - అగుచు - గ్రీవా, లుఠత్, ప్రాణివి = గొంతునందు, పొరలాడుచున్న, ఊపిరిగలవాఁడవు - త్వత్, అసృక్, విద్యోత, మాంస, అస్థులక్ = నీ, నెత్తుటితోడ, ప్రకాశించెడి, పొలసును, శల్యములను - కఱచు.

దత్తంబు = ఇయ్యఁబడిన - చెన్నారు = ఒప్పు - నిరుపసర్గ, సంగ్రామ, సింహాంబు = మహా, యుద్ధములయందు, సింహమువంటివాఁడు - దొర = ప్రభువు - నిరుప సర్గ, సంగ్రామ సింహామే = ఉపసర్గ ('సం' అనునక్షరము) లేని, సంగ్రామసింహామే = ఉపసర్గలేని సంగ్రామ సింహామే = గ్రామ సింహామే = కుక్కయే - మఘువుఁడు = వృ. యజ్ఞములు పెక్కులు, చేసిన వాఁడు = ఇంద్రుఁడు - సశ్లాఘముగన్ = మెచ్చుకొనుచు - ప్రతిభా, అతి రేకము = బుద్ధి, విశేషము - మాంద్య = బుద్ధిహీనతయొక్క - వివక్షితము = చెప్పవలయు నని యెంచఁబడినది.

శ్లో. జీమూతునియర్థము—త్యక్త, ప్రభంజన+అధమమ్ = విడిచిపెట్టఁబడిన, వాయుదేవుఁడును+అధముఁడు గలట్టియు - అధముఁడగు ప్రభంజనుని తనకుఁజాలినవాఁడు కాకపోవుటచే లెక్కచేయక విడిచివేసినవాఁడును - ఆక్రాంత, పురందర, ఆలయమ్ = ఆక్రమించుకొనఁబడిన, ఇంద్రుని, పుర మగునమరావతి గలవాఁడును = పురందరాలయము నాక్రమించుకొన్న వాఁడును - మృధేషు = యుద్ధములయందు - చర్విత, బర్హిర్ముఖం - నమిలివేయఁ (నిస్సారులనుగాఁ జేయఁ) బడిన, దేవతలుగలవాఁడును - వీరమ్ = పరాక్రమశాలియగు - ఏనమ్ = ఈనరకుని - కింపురుషాః = కింపురుషులు - శ్లాఘంతే = కొనియాడుచున్నారు.

ప్రభంజన - కింపురుషాది శబ్దములను వానిశ్లేష స్వారస్యముల తోడఁ నాంధ్రీకరించుట దుర్లభము. కావనే తక్కిన రసవృత్త్యలంకారా మల నెల్లమూలగ్రంథము ననుసరించియుఁ గొన్ని పట్టుల మూలమునకన్న మిన్నయగునందములు కలుగునట్లనుగూడ తెలిఁగించిన యీగ్రంథకర్త దీనిని శ్లోకరూపముననే యాంధ్రగ్రంథమున నుంచినట్లు తోఁచెడిని.

దారుకుని శ్లేషార్థము - త్యక్త, ప్రభం = విడువఁబడిన, కాంతిగల వాఁడును = కాంతిహీనుఁడును - జన, అధమమ్ = నరులలో, అధముఁడైన వాఁడును - ఆక్రాంత, పురం = ఆక్రమించుకొనఁబడిన, ఇల్లుగలవాఁడును = ఇల్లువిడువనివాఁడును = పిఱికిపందయగు - దర, ఆలయమ్ = భయమునకు, స్థానమును - మృధేషు = యుద్ధములయందు - చర్విత, బర్హిః, ముఖం = భుజింపఁబడిన, దర్భగడ్డి, నోటియందుఁ గలవాఁడును = గడ్డి నోటఁగఱచు కొన్న వాఁడు = గడ్డితిన్న వాఁడు (పశుప్రాయుఁడు) నగు - ఏనమ్ = ఈ - వీరమ్ = త్రాగుబోతును అధికప్రసంగిని - పురుషాః = మగఁటిమిగలవారు - శ్లాఘంతే కిమ్ = మెచ్చుకొనెదరా యేమి? అనఁగా నిశ్చయముగా మెచ్చు కొనరని తాత్పర్యము.

వాచస్పతి=బృహస్పతి - చమత్కరించు = చాతుర్యము నగుపఱచు - వచన, వ్యక్తి = మాటయొక్క, ప్రభావము - కానివారును = శత్రువులు సైతము - కోరుదురు = పొందుదురు.

౭౪. ఓజక్ = విధమున - కపట = వి. కవుదు=కుటిలమైన - నిస్త్ర పునకుఁ = సిగ్గు లేనివానికి - నిర్వాణము = మోక్షము = చావు - (మర్మ స్పృ... యోజనలను) మర్మ = ఆయువుపట్టులను, స్పృక్ = తాఁకునట్టి - అంబక = బాణములయొక్క, ఓఘ = సమూహముయొక్క, విరాజత్ = ప్రకాశమానమగు, అభినవ = క్రొత్త, చాతుర్యము = నేర్పుతోడి, యోజన లను = కూర్చుట వలన - అబ్బును.

సవైదగ్ధ్యంబుగన్ = నేర్పుతో, జ్యా, ఆత్మజుఁగూర్చి = భూపుత్రుఁ డగునరకునితో - మూర్ఛా = వి. మోరకా - చాతుర్యముల చేతనే = చమత్కారములు కలవు గనుకనే - నిర్వృతి, కాంతా, కాంతునిన్ మోక్షమునిచ్చెదు, స్త్రీకి, మగని - నిర్వృతి ... చున్నాను = చంపు చున్నాను - సోత్సాహంబుగన్ = సంతోషముతో - కూర్చి = విషయమైన నుఱించి.

౭౫. భూసుత = ఓరినరకా - (క్షుభ్యత్ ... ఘోరము) క్షుభ్యత్ = కలవరపఱచెడు, అళిక + ఈక్షణ = నొసల + కన్నుగలవాఁడగు శివుఁడును శక్ర = ఇంద్రుఁడు, ముఖ = మొదలగు, అఖిల = ఎల్ల, అమర = వేల్పుల యొక్కయు, ఉద్భట = శ్రేష్ఠమును, పటు = సమర్థమునగు, దోర్బల = భుజబలమును, ప్రధన = యుద్ధమునందు, దారుణ = భయంకరముగ, వారణ = అణఁచివేయుటయందు, ఘోరఘోరము = మిగుల బెట్టిద మైనదియు - భువన, క్షయ, కాల, కాల, విస్ఫుట, రసనా, అతి భీషణమున్ = లోకములను, నశింపఁజేయు, సమయమగు ప్రళయకాల మందలి, యముని యొక్క, మిగుల మెఱయుచుండు, నాలికవలె, మిక్కిలి వెఱపు గొలుపునదియు - ఉగ్రమున్ = భయంకరమునగు - నీయది = నీయొక్క, ఖడ్గము - ఈ, కుటిలతర, ఉక్తికత్రపునకున్ = ఇపుడు కృష్ణుఁడనిన - మిగుల క్రూరమగు, మాటయనెడి, ఉక్కు (శూలము) నకు - ఎటుల సహించును.

ఈవడిన్ = ఈసమయమున - సారథి, భాషణ, ఉద్భూత నిర్భర, అభిమానుండు = సూతుని, మాటలవలన, కలిగిన, అణఁపఁదరముగాని, రోషము గలవాఁడు - సమర, ఉన్ముఖుండు = యుద్ధమును, ఎదుర్కొను వాఁడు - రాకాసి, గొంగ = రాక్షస, వినాశకుండగు కృష్ణుఁడు - సింగాణిన్ = ప్ర. శృంగిణమును = వింటిని.

౭౬. విచలత్, భ్రూ, కుటి, భీమ, (2. ఫాల+ఫలకుల్) = మిగుల చలించెడి, బొమ, ముడిచేత, భయంకరమగు, (పలకవంటి + నొసలు గలట్టియు) - విభ్రాంతిమత్, చక్షువులు=విశేషాశ్చర్యమును గలుగఁ జేయు, కన్నులు గలవారును - రచిత, ఆశా, ఆక్రమణలు = కూర్పఁబడిన, దిక్కుల యొక్క, వశపఱచుకొనుటలు గలవారునగు - వీరు = ఈ - తాత, సుతుల్ = తండ్రి, కొడుకులగు - మురారి=నరకులు-వీక్షింపన్=చూచుటకు - చిత్రంబు-కన్ = అగునట్లు - ఇచటన్ = ఇక్కడను - చక్రిత, ధనుః, జ్యా, నిర్గత, అస్త్రంబులన్ = గుండ్రముగా వంచఁబడిన, విండ్లయొక్క, నారినుండి,

బయలు వెడలు, బాణములచేత - ప్రచుర, ఆయోధన, కేళి, కౌశలమున్ = ప్రకటమైన, యుద్ధ, క్రీడయందలి, నేర్పును-పాటించుచున్నారు = తాల్చుచున్నారు.

౭౮. శ్రుతి, స్ఫీత, ఉల్లసత్, జ్యా, లతా, జనిత, ఉద్వేగములు = చెవివఱకును, అధికముగా లాగఁబడిన, ప్రకాశమానమగు, వింటినారి యనెడి, తీఁగెవలన, కలుగఁజేయఁబడిన, ఎక్కువ వడిగలవియు - ఒండొంటిన్ = ఒకటి నొకటి - తాఁకుటచేత - మిణుంగుఱులు = నిప్పురవలు - పర్వన్ = కలుగఁగా - మహావాయుచేన్ = గొప్పగాలిచేత - మైగప్పన్ = శరీరము లాక్రమించుకొనునట్లు - పెనుపఁ బడ్డవి = వృద్ధిచేయఁబడినవియు నగు - అంబకంబులు = బాణములు - కనులయందు - మండెను, కోప, వహ్ని (అగ్ని) యొక్క, తునుకలు - కానోపున్ = అయియుండును - నాన్ = అనునట్లు - తోఁచును - (మఱియు) - అగ్ని, బాణ, కలనా, జన్యంబున్ = ఆగ్నేయ, అస్త్రములను, పొందునట్టి, యుద్ధమును - సూచించెడును.

౭౯. విద్ధ, అంగులు=గాయములైన దేహములుఁగల కృష్ణనరకులు-ఇరువురును - ఓగిన్ = క్రమముగా - అన్యోన్యమున్ - ఒకరినొకరు - మార్కొంచున్ = ఎదిరించుచు - పేర్కొంచున్=పేరువెట్టి పిలుచుకొనుచు - ఘన, నిర్ఘాత, రవ, అతిఘోషణములన్ = మేఘములయందలి, మిగుల భయంకరమగు, ధ్వనియగు నుఱుము (లేదా, గొప్ప, ఉప్పెనయందలి, ధ్వనుల) వంటి, అధిక ధ్వనులచేతను - వినత, ఉగ్రోగ్ర, శరాస, నిర్గతములన్ = విశేషముగా వంచఁబడిన, మిగుల భయంకరమగు, విల్లులనుండి, బయలు వెడలునట్టి - కాండ, ప్రకాండంబులన్ = బాణ, శ్రేష్ఠములచేతను-కనన్= చూచుటకు - (సంవర్త...నదీనంబులన్) సంవర్త = ప్రళయకాలమందలి, వలత్ = వర్ధిల్లుచుండెడి, తరంగ = కెరటములయొక్క, ఉద్గాఢ = మిక్కిలి యధికమైన, ధ్వనత్ = మ్రోయుచుండు, ఘూర్ణ = తిరుగుచుండెడు, నదీనంబులన్ = సముద్రములను - పోలిరి.

విశే. ఇందు, కృష్ణ నరకులు ప్రళయకాలమందలి సముద్రముల తోడను, పెద్దవియగువారి విండ్లనుండి వెడలుబాణములు ఆ సముద్రతరంగములతోడను, ధనుష్టంకారధ్వనులు ఆతరంగములయొక్క గొప్ప ధ్వనుల తోడను పోల్పఁబడెను.

కలనన్ = యుద్ధమున - ప్రయుక్తంబు=విడువఁబడినది-వైశ్వానర= ఆగ్నేయ - దిగఁబడిన = జాఱిపోయిన - ప్రావడియెన్ = పడిపోయెను - కావరమ్మునన్ = పొగరుచేత - మువ్మొనవాలు = త్రిశూలము.

౭౯. ఇయ్యెడన్ = ఈ సమయమున - [భ్రమిత...దుర్వీక్ష్యము] భ్రమిత=త్రిప్పఁబడుచుండు, క్ష్మాధర + నాథ=పర్వత+శ్రేష్ఠమగు మందరము యొక్క, కర్షణ = రాపిడియొక్క, భర = అతిశయముచేత, శ్రాంత = బడలిన, అహి + రాట్ = పాము + ఱేఁడగు వాసుకియొక్క, శ్వాస = ఊర్పులనియెడి, భీమ = భయంకరమగు, మరుత్ = గాలిచేతను, ఉద్దీప్త= ప్రజ్వరిల్లఁ జేయఁబడి, విష = విషమనెడు, ఆశుశుక్షణి = అగ్నియొక్క, శిఖాయమాన = మంటలవలెఁ గాన్పించుచున్న, ఉగ్ర = భయంకరమైనదియు, దుర్వీక్ష్యము = చూడనలవిగానిదియైనదగు - ఆ యమరారాతిది = ఆనరకుని సంబంధమగు - శూలము = మువ్మొనవాలు - అచ్యుత, శర, ఓఘ, అవార్యము = కృష్ణుని, బాణ, సమూహముచేత, అణఁపనలవిగానిది - ఔచున్ - తదీయ, మహాత్, ఉరః, క్షతజ, ఆపగా, ఆప్తిన్ = ఆకృష్ణుని, విశాలమగు, ఱొమ్మునందలి, నెత్తుటి, ఏటిని, పొందుటచేత - ఉపశామ్యంబు = చల్లాఱినది - అయ్యెఁగా.

౮౦. (శూల...హతిన్) శూల = మువ్మొనవాలువలని, ఆఘాత = గాయమువలన, కృత = కల్గిన, క్రుత్ = క్రోధముగల, అచ్యుత = కృష్ణుని యొక్క, శర = బాణములయొక్క, స్తోమ = సమూహముయొక్క, ఆ హతిన్ = దెబ్బలచేతను - ఇలా, సుతునకున్ = భూ, పుత్రుఁడగు నరకునికి- కాయమునందున్ = దేహము మీఁదను-గాయములు - (ఆభీల...రమున్) ఆభీల = భయంకరమైన, ఉజ్జృంభణ = ఏపుతో, జంభ = జంభుఁడను

రాక్షసుని, భంజన = సంహారమందలి, సముద్వీర్య = అతిప్రతాపముతో డను, అతిశౌర్య = పరాక్రమముతోడను, ఉగ్ర = భయంకరమైన, రుట్ = రోషాగ్నియొక్క, జ్వాల = మంటలచేత, ఆరక్తిత = ఎఱ్ఱనైన, తావక = నీయొక్క, ఈక్షణ = కన్నులయొక్క, సహస్ర = వేయింటియొక్క త్విట్ = కాంతులయొక్క, రమక్ = అందమును - పూనుచు-జానయ్యెక్ = ఒప్పుమీఱెను.

మొగిలు = రూ. మొయిలు = ప్ర. మేఘము - నిద్దంపు = ప్ర. స్నిగ్ధము = గంభీరమైన - శబ్దము=వి. సద్దు - వితర్కించక్ = ఆలోచింప.

౨౧. హరులు = గుఱ్ఱములు-బరువడి=మఱల - కేతనము=టెక్కెము-బల్ = పెద్ద - ప్రక్కలు = ముక్కలు - చెండెదుక్ = నఱికివేయుదును - అభీప్సితంబు = ఇష్టము - దర్పము = శౌర్యము - ఏర్పడక్ = స్పష్టపడునట్లు.

ప్రచోదితుఁడు = ప్రేరేపింపఁ బడినవాఁడు - సమేధిత, క్రోధుఁడు= మిక్కిలివృద్ధి పొందింపఁబడిన, కోపము గలవాఁడు.

౨౨. కలఁగెక్ = కలంగెను - ధాత్రి = భూమి - ప్రస్సెక్ = బ్రద్దలయ్యెను - క్ష్మా భృత్తులుక్ = కులగిరులు సైతము - పాప, ఱేఁడు = సర్ప, రాజగుశేషుఁడు - స్తంభతక్=నిశ్చలత్వమును - ఒలసెక్=పొందెను - దిక్, ఇభ, వ్యూహంబు = దిక్, గజ, సమూహము - సంభ్రమించెక్ = గిఱ్ఱు గిఱ్ఱునఁదిరిగెను-సూర్య, ఇందువుల్=సూర్యుఁడు, చంద్రుఁడును-పొలయక్ = సంచరించుటకు - చాలక = శక్తిలేక - భముల్ = నక్షత్రములు - వారిజ జాండము = బ్రహ్మాండము - క్రన్ననక్ = త్వరలో - సకలతక్ = తును కలగుటను - చెందును - అనక్ = అనిపించునట్లు వ్యా. చెందున్ననక్ = చెందును + ను + అనక్-అవసానమున ద్రుతస్వరమునకు లోపము ద్రుతము మీఁద నకారము. ఇదే ద్విత్వరూపమగు సంశ్లేషము.

౨౩. సురరిపు, విముక్తము = నరకుని చేత, విడువఁబడినది - పొర సిన = పొందిన - హరి = సూర్యుఁడు - తొలుసంజక్ = ఉదయ కాల

మున - వైశ్వానరుచేక్ = అగ్నివలన - స్వరుచిక్ = తనకాంతితో - నలు వొందు = ఒప్పుమీఱు - అట్లు - పొరిక్ = మిక్కిలి - పొలిచెక్ = ఒప్పెను. సూర్యుఁడ స్తమింపఁబోవునపుడు తన తేజస్సు నగ్నికిచ్చిపోయి మఱల నుదయ మున రాఁగానే పుచ్చుకొనుచుండు నని పూర్వగ్రంథములు చెప్పుచున్నవి.

ఆసురీ, శాంబరి = రాక్షస, మాయయనెడు నొకయస్త్ర విశేషము - ప్రకటీకరింపక్ = ప్రచురముసేయ = ప్రయోగింప - శతానంద = బ్రహ్మ యొక్క - మాయా, ఆవిష్కరణ, అవకాశము = శాంబరీ విద్యను, వెల్లడి సేయుం, ఎడము (వ్యవధానము.)

౨౪. సౌదర్శనంబు = సుదర్శనమను చక్రసంబంధమైన - వహ్ని యుం క్ (సౌదర్శనంబుక్ అనుచోటనున్న సముచ్చయమిచట నుంట వచన శైలి) = అగ్నియుం - (ప్రళయా...సూలికంబై) ప్రళయ = యుగాంత మందలి, ఉగ్ర = భయంకరమైన, క్రోధ కోపముతోఁ, గూడిన, కాళీ + బలి = కాళికాశక్తికి + మగఁడగు శివునియొక్క, నిటలతట = ఫాలప్రదేశ మున, ప్రస్ఫురత్ = మిగులవెలిఁగెడె, చక్షుః = కన్నులనుండి, ఉద్యత్ = బయలు వెడలఁగట్టియుం, జ్వలత్ = మండుచుండునట్టియుం, అగ్ని = నిప్పు యొక్క, ప్రస్ఫులింగ = కణములయొక్క, ఛట = సమూహముయొక్క, ఫట = ఫటఫటయను, రవ = ధ్వనులతోడ, యుక్ = కూడిన, జ్వాలికా = మంటలయొక్క, మాలికంబు = వరుసలం కలది - అయి - బలి + విధ్వంసి, ఇద్ధ, వాత, ప్రహిత, ఖరతర, వ్యాప్తి, దీప్తంబును = బలిచక్ర వర్తిని + అణఁచివేసినవాఁడగు కృష్ణుఁడనియెడి, ప్రసిద్ధమగు, గాలిచేత, కూర్పఁబడిన, మిగుల చుఱుకుఁదనమును, పొందుటచేత, వెలుఁగు నదియుం - ఔచు - బలవంతుక్ - ధాత్రి, ఉద్భవునిక్ = భూ, పుత్రుని - తృణముఁగాక్ = గడ్డిపోఁచ, యగునట్లు = గడ్డిపఱకను కాల్చినట్లు - కాల్చెను.

వెండియున్ = తిరిగి - విమర్శించి = పరిశీలించిచూచి - మడిసినను = చచ్చినప్పటికి—మను = బ్రతుకు - దుఃఖింపించు = వ్యసనపడుచు - "మర ణాంతాని వైరాణి" = పగలు చావుతోఁ దీఱునవి - అసుర = రాక్షసుఁడు- సుకృతము = పుణ్యము.

౧౫. పొరలు, మృత, రిపు, మొండెంబు, దరమునుండి = కొట్టు కొనుచుండు, చచ్చిన, శత్రుని, కబంధముయొక్క, కంఠమునుండి - వెడలి = బయలుదేరి - నిష్ఠురము = ఉగ్రమైన - ఒక వెల్గు ( = కాంతి) - బలిమిన్ = బలవంతముగా - సురీ, కర, ఉజ్ఝిత, మందార, రేణువు + అటులన్ = దేవతాస్త్రీలయొక్క, చేతులతో, చల్లబడిన, కల్పవృక్ష పుష్పములయొక్క, పరాగము + వలె - వెన్నునందుఁ జొచ్చుచున్నది.

తూర్య = వాద్యములయొక్క - శరణ, ఆగత = రక్షణముకొఱకు, వచ్చినది - ధాత్రి = తల్లి - ధాత్రియొక్క = భూమియొక్క భగ దత్తుఁడు = నరకాసురుని కొడుకు పేరు - భద్రాసనమునన్ = సింహాసన మందు - ఉపవేశితుఁడు = ఉంచఁబడినవాఁడు - నిక్కువమే = నిశ్చయమే - ఉలివు = ధ్వని - ద్వారకా, గమన = ద్వారవతీపురికి, వెళ్లునట్టి - నిర్వర్తిత = నెఱవేర్పఁబడిన - ఆఖండలుండు = ఇంద్రుఁడు - అనుస రింపన్ = వెంబడింపఁగా = ఆశ్రయింపఁగా - పగలు ముగిసెనన్ = అస్తమాన మగుచున్నది.

౧౬. తోయజమిత్రుఁడు = సూర్యుఁడు - (మన్నిహతా......పూర మున్) మత్ = నాచేతను, నిహత = చంపఁబడిన, అరి = శత్రువులవలన, నిర్దళిత = చీల్పఁబడిన, మండల = బింబమునుండి, నిర్గత = బయలువెడలు - కించిత్ = కొంచెము - ఉష్ణ = వేఁడిమితో, సంపన్న = కూడిన, మహత్ = అధికమగు, అస్ర = నెత్తుటి, పూరము = ప్రవాహము - అహ, భ్రాంతిన్ = అనియెడు, భ్రమను - ఒనర్చు, జరత్, ప్రకాశమున్ = కలుగఁజేయు,

వృద్ధ, కాంతిని - ఆకసమున - పన్నుగక్ = చక్కఁగా - నించుచు-చరమ, అచల, మస్తకంబునందుక్ = పడమటి, కొండ. మీఁదను - అవశుండు వారెక్ = చేష్టలు తక్కినవానివలె = అస్వాధీనునివలె - పడును.

౮౨. దివస, అవసాన, వాగురిక, విచేష్టక్ = దిన, అంత (అస్తమన సమయ) మనెడి, బోయవానియొక్క, వ్యాపారమువలన - మృదుల, రశ్మి, కలితుఁడు = కోమలములైన, కిరణములనెడి త్రాళ్లతో, కూడినవాఁడగు - ఖగుఁడు = సూర్యుఁడు (పక్షి) - అస్తాద్రిక్ = క్రుంకుడు మెట్టయగు పడమటి కొండయందు - విచేష్టుఁడు = స్పృహ తప్పినవాఁడు - వెఱక్=భయముతో - సరవాలు = కూయుచున్న - ఖగముల్ = పక్షులు - త్వరక్ - గూళ్లకు పఱచును.

తా. అస్తమయ సమయమును బోయవాఁడు పన్నిన మృదుకిరణములనెడి యురులలోఁబడి సూర్యుఁడను పక్షిస్పృహతప్పి యుండుటనుజూచి పక్షులు (తామును ఖగములే కావునఁ, దమను నాయాపదయే పొసఁగునని) భయముతో నేడ్చుచుఁ దమగూళ్లకుఁ జేరుచున్నవి. 83, 84, 85, 86, 87, పద్యము లస్తమయవర్ణనమును చెప్పెడును.

౮౮. ఇపుడు - భూభృత్తులు = కొండలు - ఎల్ల - పరిణత, హరి, శోభక్ = వృద్ధ, సూర్యుని, కాంతిచేత - చరితార్థములు = కృతకృత్యములు = ధన్యములు - అయి - శోభిలుక్ = ప్రకాశించును - ప్రాభవమునక్ = సంపత్తుచేత - అలభ్యక్ = పొందవలనిగాని - కాంచన+భూభృత్, లక్ష్మిక్ = బంగరు+కొండయగు మేరుపర్వతముయొక్క, కాంతిని - పొంది - వెలుంగును.

శారద, నీరద, సదృశ, శరీరుఁడు = శరత్కాలమందలి, మబ్బులతో, సమానముగు, దేహముగలవాఁడు - సముద్ర, సైన్యుఁడు = అధిక, సేనలు గలవాఁడు - పాక, శాసనుండు = పాకుఁడను రాక్ష

షుని, సంహరించిన వాఁడగు నింద్రుఁడు - పరిసరమున = చేరువను - మథనుఁడు = చంపినవాఁడు - హల, ధరుచేన్ = నాగలిని, (ఆయుధముగ) ధరించినవాఁడగు బలరామునిచేత - ప్రత్యుద్గమింపన్ = ఎదుర్కొన- అనుజ్ఞాతులము సెలవు పొందినవారము - నంద, నందన, స్యందన, సవిధమునన్ = నందుని, కొడుకగుకృష్ణుని, రథ, సమీపమున - సంక్రందనుఁడు = ఇంద్రుఁడు - సమవతరించు = దిగు - మఘవుఁడు = ఇంద్రుఁడు - అభివందనము = నమస్కారము - అప్రతి పక్షుఁడవు = శత్రువులు లేనివాఁడవు - అవుము = కమ్ము - లేఖ, ఋషభుఁడు = దేవ, ఇంద్రుఁడు-ద్వంద్వము = జత = జోడు - సమర్పింపుము = ఇమ్ము - కైకొను = పుచ్చుకొను - మహాప్రసాదంబు = చిత్తము.

౮౯. దుర్వార, ఆహవమందున్ = నివారింపశక్యముగాని యుద్ధమున - ముర, యుక్, దోషాచర, అనీకినిన్ = మురునితో, కూడిన, రాక్షససైన్యమును - గర్వ, అంధున్, గర్వముచేత, కన్నుగానని - క్ష్మా = భూమియొక్క - రక్షః = రాక్షసులయొక్క - (ఈవిసర్గము ఉపధ్మానీయము) - గీర్వాణ. అంబకున్ = వేల్పులకు, తల్లియైన = యదితికి - దుఃఖ, వహ్ని = వ్యసనమనియెడి. నిప్పు - నిర్వాణమున్ = నాశనమును - పొందెను- మత్, సర్వ, అభీప్సితముల్ = నా, ఎల్ల, కోర్కులును - నీ, సత్, కృపన్ = నీ, చక్కని దయవలన, కృతార్థములు = ధన్యములు = నెఱవేఱినవి - ఐ - జానొందెన్ = నెఱవేఱెను = ఒప్పెను.

౯౦. భా, మతి, ఉల్లసితుల్ = (భామతిగ్రంథముచే బ్రకాశించువారు) కాంతితోడి. బుద్ధితో ప్రకాశించువారును - వివరణ, ప్రజ్ఞన్ = వ్యాఖ్యాన కార్యమందు బోధపఱచునట్టి, విశేషజ్ఞానమున - రతుల్ = ఆసక్తిగలవారును - సు,తంత్రజ్ఞులున్ = చక్కఁగా, శాస్త్రముల నెఱిఁగినవారును - శ్రీమత్, సత్, గణన, అగ్రగణ్యులు = ప్రకాశించునట్టి సత్పురుషుల, యెన్నికలో, ముఖ్యులు - సాంఖ్య, ధీ, రాముల్ = శాస్త్రమందలి, బుద్ధితో, ఒప్పువారు-న్యాయవిచార, దక్షులు = తర్కశాస్త్రమును, (న్యాయా

న్యాయములను అని యం,) ఆలోచించుటయందు సమర్థులు - మహా, ప్రాభాకర, శ్రీకులుర్ = ఉత్తరమీమాంసాభిజ్ఞులు (పూజ్యు)లగు, సూర్యాగ్నుల వంటి, తేజస్సుగలవారునగు - భూమీశుల్ = రాజులును - ద్విజులుర్ = బ్రాహ్మణులును - పొల్పు+ఒంది = మేలు + చెంది - చెలంగుదురు = ఒప్పుదురుగాక.

౯౧. శ్రీర్ = 1. లక్ష్మిని, 2. విషమును-ఎదనేర్ = రొమ్మునగాని - గళమున నేర్ = కంఠమునగాని - అబ్జ = 1. పద్మముయొక్క 2. చంద్రుని యొక్క - అభిశోభ = ప్రకాశమును - సుదర్శనము = 1. విష్ణునిచక్రము 2. అగ్ని - హరిహరస్వరూపుఁడగు దేవుఁడు కాపాడుంగాక.

స మా ప్త ము.

---

సీ. శ్రీకృష్ణకృతధరి - త్రీసుతవిజయమున్
రూపించువ్యాయోగ - రూపకమును
ధర్మసూర్యాఖ్యన - త్కవిశేఖరుఁడుమును
గీర్వాణమునవిలి - ఖించె ; దాని
నాంధ్రగీర్వాణభా - షాభిజ్ఞనుతవిప
శ్చిచ్ఛిరోరత్నత్ర - సిద్ధిఁగనియుం
నస్మత్సుహృద్రత్న - మైనకోకొండవేం
కటరత్నకవితెల్గు - గానొనర్చె
నద్దముననీడవోలెను - దద్దహృద్య
ముగనలంకారరసభావ - ములుదలిర్పఁ
దదనుమతిఁ బొందినేనిందు - దానిఁజేర్చి
కొంటినావ్యాఖ్యలోఁగూడ-

కొం. సు. శాస్త్రి.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1950.

# OPINIONS

## అభిప్రాయములు

"శ్రీమద్ధర్మసూరివిరచిత మూలగ్రంథముతోడ దీని (ఆంధ్రీకృత నరకాసుర విజయవ్యాయోగమును) గొంతవఱకుఁ జదివిచూడఁ దఱచుగ మూలాభిప్రాయము చెడకుండనున్నది. ఒక్కొకచోట సెక్కుడుగనున్నది. ఒక భాషలోని యభిప్రాయములు యథాపస్థితములుగ భాషాంతరమునఁ గూర్చుట యెంతయుందుష్కరము. మీరు కీర్తి దక్క వేఱొండు ప్రయోజన మేమియునులేకున్నను, మిగుల నోపికతో నిట్టికార్యము నిర్వహించుట కెంతయుం సంతసించితిని. ఇదివఱకు సంస్కృతానుసారిగఁ దెలుఁగున నాటక గ్రంథ మెద్దియులేదు. దానికి మీరు ప్రాథమికులయితిరి."—*M. R. Ry., Srîrékam Ramanuja Súry garu, Head Telugu Pandit, Presidency College, Madras.*

"తెనుఁగున ఇట్టి గ్రంథము లింతవఱకు లేమింజేసి తెనుఁగువారికి నాటక మిట్టిదనుటయుఁ దద్భేదములును దత్సంప్రదాయములును సాధారణముగాఁ దెలియక యుండెను. ఇప్పు డిది (తెనిఁగింపఁబడిన నరకాసుర విజయ వ్యాయోగము) కలుగంబట్టి వారికిఁ గ్రమక్రమముగ వాని నన్నిటిని సులభముగఁ దెలిసికొందు రనుటకు సందేహము లేదు. దీనిం జూచినవా రెవ్వరేనియు నితఃపర మిట్టిగ్రంథములను విరచింపఁ బూనుకొనినం బూనుకొందురు గాక! మొట్టమొదటి యీపూన్కి తమదిగా నేర్పడినది మిక్కిలి గౌరవావహమని తలంచుచున్నారము."—*Sri B. Sîtârâmácháryula varu, Head Telugu Pandit, Presidency College, Madras; and M. R. Ry., Ch. Sîtáráma Sástrula váru, Head Telugu Pandit, Presidency College, Madras.*

"తాము పసదనంబుగం బంపిన నరకాసుర విజయవ్యాయోగము నంది యచ్ఛోదంబుఁ గనుఁగొన్న చంద్రాపీడుఁడు వోలెఁ బ్రహృష్టస్వాంతుఁడ నైతి. మఱియు నద్దానిఁ జదివి "అవిదితగుణాపి సత్కవిఫణితిః కర్ణేషు వమతి మధుధారాం," అనెడు సుబంధుకవివరవిరచితార్యనుఁ దార్కాణగ నుంచికొంటిని."—*M. R. Ry., T. B. Perumalla Srînivasacharyula varu, Telugu Pandit, Zillah School, Cuddapah.*

“సీ. శ్రీకృష్ణదేవుని క్షితిపుత్రవిజయంబు-వ్యాయోగలక్షణవాక్య...తి. సమ్మతంబుగ ధర్మసూరి యొనరించె-నవ్వాటకముఁ దెల్గునందు నిపుడు, ... ము కొక్కొండ వేంకటరత్నకవిపతి - గద్యపద్యంబుల హృద్యముగను. ఒక... నీకృతి యనుపలక్షణ - సమ్మతంబగునని చెప్పితోడ, నార్యులెల్లరు గైకొందు రనుచుందదక, మళ్ల వేంకటకృష్ణాఖ్య మహిని వెలయు, పండితుఁడు మెచ్చెఁ జాతుర్య పటిమలందు. నెందు విఖ్యాతిఁ జెన్నొందు నీచరిత్ర.”—*M. R. Ry., Tadakamalla Vênkatakrishna Row garu, A Great Hindu Astronomer and Pandit, Triplicane, Madras.*

“భాషాంతరీకరణము సంస్కృతగ్రంథమున నుండు నలంకారాదు...ము లేవియును మాఱకుండఁగఁ జేయబడినది......అందుండు వస్తువు శ్రీకృష్ణ విషయముగాన, దాని నందఱును దెప్పించుకొని చదివి యానందించెదరని నమ్ముచున్నారము.”—*Sakalavidyäbhivardhani.*

“రసికజన శిరశ్చాలనోత్పాదకంబై, యా పదవిన్యాసంబుల, నా రసోల్లసితమృదుచాతురీధురీణంబులగు సంభాషణంబుల, మధ్యా నాయికకైవడి సానురాగవిమోహకారిణియై యీకృతి వెలింగెడు.”

—*Purushärthapradäyini.*

“ But the most remarkable literary effort of our poet is his faithful metrical translation of Sanscrit Dramatic Poem by *Sri Dharmasûri Kavi*, known under the title of ‘*Narakäsura Vijaya Vyäyògam.* This gives beginning to a new epoch in the era of Telugu literature in as much as our author's ‘*Narakasura Vijaya Vyayógamu*’ is the *first* noteworthy dramatic poem in the Telugu......Our poet has been deservedly styled by not a few of the leading *literati* of the present day, the ‘*Founder of the Telugu Drama*’. Apart from this unique fact, the intrinsic worth, the elegant structure, the picturesque and buoyant style, nay, the classical finish of that poem, makes it accessable both to the learned and to the ignorant.”—*Notes to Vigraha Tantramu.*